కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 13, నవంబర్ 2026 16 పేజీలు




2లో

నీటి కొరత దృష్ట్యా యాసంగి సాగులో మార్పులు అవసరం

వరి సాగుతో రైతులకు నష్టం జరిగే ప్రమాదం ఉందన్న కలెక్టర్





గ్రామీణ ప్రాంతాల పాఠశాలలకు

మహర్దశ..!

2లో

చొప్పదండి,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యా విధానంపై తీసుకున్న నిర్ణయం గ్రామీణ ప్రాంతాల పాఠశాలలకు ఊపిరి పోయడమే కాకుండా, పట్టణ ప్రాంతాలకు వెళ్లి లక్షల్లో ఫీజులు చెల్లించి కార్పొరేట్ విద్యను అందుకునేందుకు ఎందరో నిరుపేద విద్యార్థులు దూరం అవుతున్న నేపథ్యంలో ఇంటర్మీడియట్ విధానాన్ని రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పదవ తరగతి వరకు ప్రైవేటు పాఠశాలలో చదివిన విద్యార్థులు అరకొర ఫీజులతో కొనసాగినప్పటికీ పదవ తరగతి ఉత్తీర్ణత అనంతరం ఉన్నత విద్యను అభ్యసించాలనే ఆత్రుతతో పట్టణాలకు పరిగెత్తుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు లక్షల్లో ఫీజులు కట్టి కార్పొరేట్ కళాశాలలో చేరే విధానానికి స్వస్తి పలికి ఉన్నచోటనే ఇంటర్మీడియట్ కూడా చదువుకోవడానికి నూతన ప్రభుత్వ విద్యా విధానం ఆద్యం పోసినట్లు అయింది.

కార్పొరేటు వ్యవస్థకు చెక్ పెట్టిన ప్రభుత్వం

- ఇంటర్ విద్య రద్దుతో... ప్రశ్నార్థకంగా మారిన కళాశాలలు
- ఇకనుండి నర్సరీ నుంచి 12 వరకు పాఠశాలల్లోనే
- ప్రభుత్వ పాఠశాలల బలవపేతంకే ఈ నిర్ణయమా?
- సామాన్య వర్గానికి మేలు జరగనున్న విధానం
- విద్యార్థులపై ఒత్తిడి తగ్గించనున్న నూతన విద్యా విధానం
- సిబిఎస్ఇ విధానంలో కొనసాగనున్న పాఠశాల విద్య

శిశు మందిర్ పట్ల రాష్ట్ర ప్రభుత్వ

నిర్లక్ష్యం...

- కార్పొరేట్‌కు ధీటుగా విద్యా సేవలందిస్తున్న శిశు మందిర్
- ఎంతో మంది పేదలకు విద్యను అందిస్తున్న శిశు మందిర్‌లు.. చదువుతోపాటు సంస్కారం, క్రమ-శిక్షణ, దేశభక్తి, నైతిక విలువల బోధన శిశు మందిర్ సొంతం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



2లో

కరీంనగర్,ప్రభాతవార్త ప్రతినిధి : కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా విద్యను అందిస్తున్న సరస్వతి శిశు మందిర్ విద్యాలయాలపట్ల రాష్ట్ర ప్రభు త్వం నిర్లక్ష్య ధోరణిని అవలంబి స్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. దేశంలో ఎంతో మంది పేదలకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి ఉన్నతికి తోడ్పాటు అందిస్తున్న సరస్వతి శిశు మందిర్ ల పట్ల పాలకులు రాజకీయ ధోరణితో వ్యవహరించడం దుర్మా ర్గమన్నారు. కరినగర్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో విభాగ్ స్థాయి సమావేశాలు ఘనంగా నిర్వహించారు.

రైతు కన్నీరు తుడిచే చేయి...!!

మాట ఇచ్చిన మనిషిగా పాలన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణా రావు



5లో

జూలపల్లి, ప్రభాతవార్త: పొలంలో చెమట చుక్కలుగా మారిన ధాన్యం. ఇంట్లో ఆడపిల్ల పెళ్లి కోసం దాచుకున్న కలలు. ఈ రెండింటికీ ఒకే వేదిక మీద భరోసా దొరికిన రోజు ఇది. జూలపల్లి మండలం, కుమ్మరి కుంట, కోనరావుపేట గ్రామాల్లో, మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభమ య్యాయి. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు స్వయంగా వచ్చి కేంద్రాలను ప్రారంభించారు. కేవలం రిబ్బన్ కట్ చేసి వెళ్లిపోవడం కాదు...రైతులతో మాట్లాడారు, వారి బాధలు విన్నారు, భరోసా ఇచ్చారు.

నేరాల నివారణలో ముందస్తు చర్యలే కీలకం

పోలీస్ అధికారులకు సీపీ అంబర్ కిషోర్ ఝా దిశానిర్దేశం

రౌడీషీటర్లు, అక్రమ కార్యకలాపాలపై నిరంతర నిఘా



2లో

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: నేరాలకు ఆస్కారం లేకుండా పోలీస్ అధికారులు తమ పరిధిలోని పరిస్థితులపై నిరంతరం సమాచారం సేకరిస్తూ అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. గురువారం కమిషనరేట్ కార్యాలయంలో మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల పోలీస్ అధికారులతో నేరాల నియంత్రణ, శాంతిభద్రతలు, పెండింగ్ కేసులు,

గురుకుల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



5లో

గ్రామీణ ప్రాంతాల పాఠశాలలకు మహర్దశ

ఇంటర్ విద్య రద్దుతో... ప్రశ్నార్థకంగా మారిన ఇంటర్ కళాశాలలు

ఇకనుండి నర్సరీ నుంచి 12 వరకు పాఠశాలల్లోనే

ప్రభుత్వ పాఠశాలల బలవపేతంకే ఈ నిర్ణయమా?

సామాన్య వర్గానికి మేలు జరగనున్న విధానం

కార్పొరేటు వ్యవస్థకు చెక్ పెట్టిన ప్రభుత్వం

విద్యార్థులపై ఒత్తిడి తగ్గించనున్న నూతన విద్యా విధానం

సిబిఎస్ఇ విధానంలో కొనసాగనున్న పాఠశాల విద్య

చొప్పదండి,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యా విధానంపై తీసుకున్న నిర్ణయం గ్రామీణ ప్రాంతాల పాఠశాలలకు ఊపిరి పోయడమే కాకుండా, పట్టణ ప్రాంతాలకు వెళ్లి లక్షల్లో ఫీజులు చెల్లించి కార్పొరేట్ విద్యను అందుకునేందుకు ఎందరో నిరుపేద విద్యార్థులు దూరం అవుతున్న నేపథ్యంలో ఇంటర్మీడియట్ విధానాన్ని రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పదవ తరగతి వరకు ప్రైవేటు పాఠశాలలో చదివిన విద్యార్థులు అరకొర ఫీజులతో కొనసాగినప్పటికీ పదవ తరగతి ఉత్తీర్ణత అనంతరం ఉన్నత విద్యను అభ్యసించాలనే ఆత్రుతతో పట్టణాలకు పరిగెత్తుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు లక్షల్లో ఫీజులు కట్టి కార్పొరేట్ కళాశాలలో చేరే విధానానికి స్వస్తి పలికి ఉన్నచోటనే ఇంటర్మీడియట్ కూడా చదువుకోవడానికి నూతన ప్రభుత్వ విద్యా విధానం ఆద్యం పోసినట్లు అయింది. ముఖ్యంగా ఇంటర్మీడియట్ విద్యా విధానం మాజీ దివంగత ప్రధాని పీవీ నరసింహారావు 1969, సంవత్సరంలో కొఠారి కమిషన్ సిఫారసులతో ఇంటర్ విద్య ఏర్పడింది. ప్రస్తుతం 10 ప్లస్ 2 ప్లస్ 3 విద్యా విధానం అమలు అవుతుంది. ఈ నూతన విద్యా విధానంతో 7 ప్లస్ 4 ప్లస్ 4 విద్యా విధానం అమల్లోకి రానుంది. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే ఈ విద్యా విధానాన్ని అమలు పరచాలని సంకల్పించింది. కార్పొరేట్ ఒత్తిళ్ల కారణంగా ప్రభుత్వం వెనకకు పట్టినట్లు తెలుస్తుంది. ఎట్టకేలకు ఇంటర్మీడియట్ను రద్దు చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల పేద, మధ్యతరగతి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలలో డ్రాప్ అవుట్స్ ఎక్కువగా అవుతున్నాయని గ్రహించిన ప్రభుత్వం ఈ నూతన విద్యా విధానానికి శ్రీకారం చుట్టినట్లు తెలుస్తుంది.

గ్రామీణ పాఠశాలలకు మేలు జరిగే అవకాశం...

గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులు మధ్యలోనే పాఠశాలను వదిలి పట్టణాలకు వెళుతుండడంతో ఆయా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతుంది. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్ తో టెన్ ప్లస్ టు విధానాన్ని తీసుకురావడంతో ఎల్కేజీ నుంచి చదివే విద్యార్థి ఇంటర్మీడియట్ కూడా అదే పాఠశాలలో ఉండే అవకాశం ఉండడంతో ఎక్కువమంది పాఠశాలలను వదిలి వెళ్ళడానికి ఇష్టపడే అవకాశం ఇక లేనట్లే. మొదటి నుంచి చదివే విద్యార్థి అక్కడే ఆగే అవకాశం ఉండడంతో గ్రామీణ ప్రాంతాల పాఠశాలకు మేలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఏర్పడ్డాయి.

కార్పొరేట్ కళాశాలకు చెక్....

గ్రామీణ ప్రాంతాలను వదిలిన విద్యార్థులు మెరుగైన విద్య అందుతుందన్న ఆశతో పట్టణ ప్రాంతాలకు పయనం అవడం ఒక ఎత్తు అయితే మరో ప్రక్క లక్షల్లో ఫీజులు కట్టడం భారంగా మారి అనేకమంది విద్యార్థులు అవస్థలు పడడం ఆపై కొందరు చదువుని మానేయడం, అప్పుల పాలు అవడం తోపాటు కార్పొరేట్ కళాశాలలో పెట్టే విద్యా విధానాల వల్ల మానసికంగా చాలామంది విద్యార్థులు మధ్యలోనే చదువును మానేసే పరిస్థితులు ఏర్పడ్డాయి. లక్షల్లో దండుకుని లబ్ధి పొందే కార్పొరేట్ కళాశాలకు ఇంటర్మీడియట్ రద్దుతో భారీగా నష్టం వాటిల్లే అవకాశం ఏర్పడింది. పాఠశాలల్లో చదివే విద్యార్థులు అక్కడే ఆగిపోయే అవకాశం ఉండడంతో పట్టణాల్లోని కార్పొరేట్ విద్యపై మోజు తగ్గేందుకు అవకాశాలు ఎక్కువయ్యాయి. ఈ కళాశాలలో అడ్మిషన్లు తగ్గే అవకాశం ఉండడంతో వాటి పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది.

ఇంటర్ ఫస్టియర్ విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం....

ఇంటర్మీడియట్ విద్యా విధానం రద్దుతో ప్రస్తుతం ఇంటర్ ఫస్టియర్ లో ఉన్న విద్యార్థులు వచ్చే ఏడాది సెకండియర్ లోకి వస్తారు. 2027, 28 లో ఇంటర్ బోర్డును రద్దు చేస్తే వీరి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారనుంది. వీరికి సర్టిఫికెట్లు ఏ పద్ధతిలో ఇస్తారో సందిగ్ధత నెలకొంది.

కొత్త విద్యా విధానం...

కొత్త విధానంతో రాష్ట్రంలో విద్యావ్యవస్థ మారుతుంది. ఏడేళ్ల ప్రాథమిక, నాలుగేళ్ల సెకండరీ, నాలుగేళ్ల సీనియర్ సెకండరీ విధానం అమల్లోకి వస్తుంది. నర్సరీ నుంచి నాలుగో తరగతి వరకు ప్రాథమిక విద్యగా, ఐదవ తరగతి నుండి 8వ తరగతి వరకు సెకండరీ విద్యగా, 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు సీనియర్ సెకండరీ విధానంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

విద్యార్థులపై తగ్గనున్న ఒత్తిడి....

పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్య కోసం కార్పొరేట్ సంస్థల్లో చేరి, లక్షల్లో ఫీజులు చెల్లించి, వారు ఫలితాల కోసం విద్యార్థులపై పెట్టే ఒత్తిడి విద్యార్థులను మానసికంగా హింసించే పరిస్థితి ఏర్పడి ఇంటర్ విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి పెరిగి పలువురు ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటన లకు ఈ విధానం స్వస్తి పలకనుంది. ఎల్కేజీ నుంచి ఇంటర్ పూర్తయ్యే వరకు అదే పాఠశాలలో చదివే అవకాశం ఉండడంతో విద్యార్థులపై విద్యా ఒత్తిడి తగ్గి మానసికంగా విద్యార్థులు బలపడే అవకాశం ఏర్పడింది.

వచ్చే విద్యా సంవత్సరం ఇంటర్ విద్య పై ప్రశ్నార్థకం..

ప్రస్తుత విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల చదువు పూర్తి అవుతుంది. కానీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న విద్యార్థుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. 2026, 27లో మొదటి సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులు ద్వితీయ సంవత్సరం 2027, 28 చదవాల్సి ఉంటుంది. కానీ 2027, 28 విద్యా సంవత్సరంలోనే నూతన విద్యా విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెడుతుండడంతో మొదటి సంవత్సరం చదివే విద్యార్థుల చదువును ఏ విధంగా కొనసాగించాల్సి ఉంటుందో, దీనిపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో అన్న సందిగ్ధంలో అటు ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు, ఇటు కళాశాలల యజమాన్యాలు సందిగ్ధావస్థలో పడ్డాయి.

ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం...



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇంటర్మీడియట్ నిర్ణ యాన్ని స్వాగతిస్తున్నామని చొప్పదండి పట్టణం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ విధానం వల్ల మా పాఠశాలలో విద్యార్థుల డ్రాప్స్ తగ్గి, ఇంటర్మీడియట్ వరకు మా పాఠశాలలోని చదువుకోవడం వల్ల మేలు జరగనుంది.

కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి

పేద మధ్యతరగతి విద్యార్థులకు మేలు



రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్య ను రద్దు చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాలలోని పేద, తరగతి విద్యార్థులకు ఎంతో మేలు జరగనుంది. గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలలు బలోపేతం అవడానికి ఈ విధానం దోహదపడుతుంది. లక్షల్లో కార్పొరేట్ కళాశాలలో చెల్లించే విద్యార్థుల కు భారం తగ్గడమే కాకుండా ఒత్తిడిలో విద్యను అభ్యసించే అవకాశం లేకుండా పోతుంది. మా వద్దే ఇంటర్మీడియట్ కూడా ప్రశాంతంగా చదువుకోడానికి అవకాశం కలిగి విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుంది.

లిటిల్ ఐలాండ్ కరస్పాండెంట్ కడారి రవికుమార్

నీటి కొరత దృష్ట్యా యాసంగి సాగులో మార్పులు అవసరం

వరి సాగుతో రైతులకు నష్టం జరిగే ప్రమాదం ఉందన్న కలెక్టర్‌మొక్కజొన్న, ఆరుతడి పంటలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ఎస్సారెస్పీలో నీటి నిల్వలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో ఈ యాసంగి సీజన్‌లో సాగునీరు అందించే పరిస్థితి లేదని కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. రైతులు వరి సాగు చేయకుండా నీటి వినియోగం తక్కువగా ఉండే ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని సూచించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. గత వర్షాకాలంలో వర్షపాతం లోటు కారణంగా భూగర్భ జలాల మట్టం తగ్గుతోందని తెలిపారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు వరద ప్రవాహాలు సరిగా రాకపోవడంతో ప్రస్తుతం నిల్వ ఉన్న నీటిని తాగునీటి అవసరాలకే వినియోగించాల్సి ఉందన్నారు. సాగునీటి విడుదలకు అవకాశం లేదని స్పష్టం చేశారు. మరోవైపు రాష్ట్రంలో జలవిద్యుత్ ఉత్పత్తి లేకపోవడంతో భవిష్యత్తులో విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో వరి పంటను సాగు చేస్తే చివరి దశలో నీరు, కరెంటు అందక పంట దెబ్బతినే ప్రమాదం ఉందని, రైతులు ఆర్థికంగా నష్టపోవచ్చని వివరించారు. గ్రామాల స్థాయిలో రైతులను కలుస్తూ భూగర్భ జలాల పరిస్థితి, అందుబాటులో ఉన్న నీటి వివరాలు తెలియజేసి సరైన పంటల ఎంపికలో మార్గనిర్దేశం చేయాలని చెప్పారు. నీటి వనరులకు అనుగుణంగా జిల్లాలో యాసంగి సాగు ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రసాద్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.





నేరాల నివారణలో ముందస్తు చర్యలే కీలకం

పోలీస్ అధికారులకు సీపీ అంబర్ కిషోర్ ఝా దిశానిర్దేశం

రౌడీషీటర్లు, అక్రమ కార్యకలాపాలపై నిరంతర నిఘా

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: నేరాలకు ఆస్కారం లేకుండా పోలీస్ అధికారులు తమ పరిధిలోని పరిస్థితులపై నిరంతరం సమాచారం సేకరిస్తూ అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. గురువారం కమిషనరేట్ కార్యాలయంలో మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల పోలీస్ అధికారులతో నేరాల నియంత్రణ, శాంతిభద్రతలు, పెండింగ్ కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు, దర్యాప్తు అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లా, పోలీస్ స్టేషన్ వారీగా కేసుల నమోదు, దర్యాప్తు స్థితి, నిందితుల అరెస్టులు, చార్జిషీట్‌ల దాఖలు, సాక్ష్యాధారాల సేకరణ, కోర్టు కేసుల పురోగతి, ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసుల వివరాలను ఎస్‌హెచ్‌ఓలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి స్టేషన్ అధికారి ప్రజలకు అందుబాటులో ఉంటూ నిజాయితీగా విధులు నిర్వహించాలని సీపీ చెప్పారు. తమ పరిధిలో జరిగే ముఖ్యమైన ఘటనలపై పూర్తి సమాచారం కలిగి ఉండటంతో పాటు ఉన్నతాధికారుల నుంచి అందే సమాచారానికి వెంటనే స్పందించాలన్నారు. సమస్య తీవ్రరూపం దాల్చిన తర్వాత చర్యలు తీసుకునే పరిస్థితి రాకుండా ముందుగానే అంచనా వేసి సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. సమాచారం అందిన వెంటనే సంబంధిత అధికారులు స్వయంగా పర్యవేక్షణ చేపట్టాలని, ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ స్పందించకపోవడం విధి నిర్వహణలో లోపంగా పరిగణించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రతి ఎస్‌హెచ్‌ఓ, సీఐ తమ పరిధిలోని సున్నిత ప్రాంతాలు, శాంతిభద్రతల పరిస్థితులు, రౌడీషీటర్లు, అసాంఘిక శక్తులు, సమస్యాత్మక వ్యక్తుల వివరాలపై అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. రాజకీయ, ఇతర అనుబంధాలతో సంబంధం లేకుండా రౌడీషీటర్ల కదలికలను నిష్పక్షపాతంగా గమనించాలని, ఆస్తులకు సంబంధించిన నేరాలు, దాడులు, బెదిరింపులు, అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. అవసరమైన చోట ఆకస్మిక తనిఖీలు, కౌన్సెలింగ్ నిర్వహించాలని సూచించారు.

పెండింగ్ కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి

పర్యవేక్షణ అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా పగలు, రాత్రి క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితులను స్వయంగా పరిశీలించాలని సీపీ ఆదేశించారు. పోలీస్ స్టేషన్ల రోజువారీ పనితీరు, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసులు, నేరాల స్థితిగతులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఎస్‌హెచ్‌ఓలకు మార్గనిర్దేశం చేయాలని తెలిపారు. దర్యాప్తులో జాప్యం లేకుండా నిందితుల అరెస్టు, భౌతిక, సాంకేతిక సాక్ష్యాల సేకరణ, చార్జిషీట్‌ల దాఖలు వేగంగా పూర్తి చేయాలని, కోర్టులో నేర నిరూపణకు అవసరమైన ఆధారాలను పటిష్టంగా సేకరించాలని సూచించారు. ఈపెట్టీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసుల నమోదుతో పాటు వాటి పరిష్కారంపై దృష్టి పెట్టాలని, చిన్న ఉల్లంఘనలపైనా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీల్లో అలసత్వం చూపకుండా రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఎన్‌డీపీఎస్ కేసుల్లో తక్కువ పరిమాణంలో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలు పట్టుబడినా కేసు నమోదు చేసి, వాటి వెనుక ఉన్న సరఫరాదారులు, మధ్యవర్తులు, వినియోగదారుల నెట్‌వర్క్‌ను గుర్తించేలా దర్యాప్తు చేయాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాలతో సంబంధాలున్న నిందితుల విషయంలో అక్కడి పోలీసులతో సమన్వయం చేసుకుని ప్రత్యేక బృందాల ద్వారా చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అక్రమ రవాణా, మాదకద్రవ్యాలు, పేకాట, రేషన్ బియ్యం, పశువులు, ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యటించడంతో పాటు సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించే బాధ్యత ప్రతి అధికారిపై ఉందని సీపీ స్పష్టం చేశారు. సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డి, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాశ్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ సి.హెచ్.శ్రీనివాస్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్‌రావు, సైబర్ క్రైమ్ డీఎస్పీ రంగారెడ్డి, ఏఆర్ ఏసీపీ రమేష్‌తో పాటు ఇతర సీఐలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.



నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు.. ప్రతి వాహనంలో రైట్ గేర్ ఉండాల్సిందే

అత్యవసర సేవలకు పోలీస్ వాహనాలు సిద్ధంగా ఉండాలి

పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వాహనాలను తనిఖీ చేసిన సీపీ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: పోలీస్ వాహనాలు ఎలాంటి పరిస్థితుల్లోనైనా విధులకు ఆటంకం లేకుండా ఉపయోగపడేలా నిరంతరం పర్యవేక్షించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. గురువారం పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు చెందిన పోలీస్ వాహనాలను ఆయన స్వయంగా పరిశీలించి, వాటి పనితీరు, ప్రస్తుత స్థితి, నిర్వహణ వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ విధుల్లో వాహనాల ప్రాధాన్యత దృష్ట్యా అత్యవసర సమయాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వాటిని మంచి స్థితిలో ఉంచాలని స్పష్టం చేశారు. నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం చూపకూడదని సూచించారు. వాహనాల్లోని వైర్‌లెస్ కమ్యూనికేషన్ వ్యవస్థతో పాటు సమాచార ప్రసార పరికరాలను తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బంది మధ్య అత్యవసర సమాచార మార్పిడి వేగంగా జరిగేందుకు అవి ఎల్లప్పుడూ పనిచేసే స్థితిలో ఉండాలని తెలిపారు. ప్రతి వాహనంలో ప్రథమ చికిత్స పెట్టె, మైక్ సిస్టమ్, అత్యవసర లైట్లు, తాళ్లు, ట్రాఫిక్ కోన్లు, నేరస్థల రక్షణ రిబ్బన్లు, హెల్మెట్లు, లాఠీలు, శరీర రక్షణ కవచాలు, ప్రతిఫలించే భద్రతా జాకెట్లు వంటి అవసరమైన సామగ్రి అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వీటితో పాటు రైట్ గేర్ కూడా ప్రతి వాహనంలో తప్పనిసరిగా ఉండాలని



స్పష్టం చేశారు. వాహనాల మరమ్మతులపై ఎప్పటికప్పుడు దృష్టిఇంజిన్ ఆయిల్ మార్పు, టైర్ల స్థితి, బ్రేకులు, లైట్లు, బ్యాటరీ, ఇతర యాంత్రిక పరికరాల పనితీరును నిర్ణీత వ్యవధిలో తనిఖీ చేయాలని సీపీ సూచించారు. వాహనాల్లో కనిపించే లోపాలను వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని, చిన్న సమస్యలు పెద్ద ఇబ్బందులకు దారితీయకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. వాహనాలను జాగ్రత్తగా చూసుకుంటూ మంచి స్థితిలో ఉంచే డ్రైవర్ల పనితీరును గుర్తించాలని చెప్పారు. డ్రైవింగ్‌లో క్రమశిక్షణ, బాధ్యత, అప్రమత్తత, వాహన సంరక్షణ వంటి అంశాల ఆధారంగా ఉత్తమంగా పనిచేస్తున్న ఐదుగురు డ్రైవర్లను ఎంపిక చేసి పురస్కారాలతో ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. పోలీస్ వాహనాలు ఎల్లప్పుడూ అత్యవసర సేవలకు అందుబాటులో ఉండేలా అధికారులు, డ్రైవర్లు సమన్వయంతో వ్యవహరించాలని సీపీ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.

పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపునకు ప్రత్యేక ప్రణాళికలు

ఉన్నత ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలతో కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష

100 రోజుల పఠన, లేఖన కార్యక్రమం విజయవంతానికి సూచనలు



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ఉన్నత ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగు పరిచేందుకు ప్రత్యేక వ్యూహాలతో కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు సూచించారు. గురువారం పెద్దపల్లిలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉన్నత ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమీక్షలో విద్యా ప్రమాణాల అభివృద్ధిపై చర్చించారు. ప్రస్తుతం అమలవుతున్న రెమిడియేషన్ ప్రోగ్రామ్ పురోగతిని పరిశీలించారు. త్వరలో జిల్లా వ్యాప్తంగా చేపట్టనున్న 100 రోజుల పఠన, లేఖన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని తెలిపారు. విద్యార్థుల్లో ప్రాథమికంగా చదవడం, రాయడం వంటి నైపుణ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. పరఖ్2027కు సంబంధించి జాతీయ, రాష్ట్ర స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని, ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపీ మిడ్‌లైన్ అసెస్‌మెంట్‌లకు పకడ్బందీగా సిద్ధం చేయాలని ఆదేశిం చారు. పాఠశాలల్లో విద్యార్థుల రోజువారీ హాజరును ప్రధానోపా ధ్యాయులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. విద్యాబోధనలో సాంకేతికతను వినియోగించే దిశగా ఏఎక్స్ఎల్ఏఐ, ఖాన్ అకాడమీ వంటి ఆధునిక విద్యా కార్యక్రమాలను విద్యార్థులకు చేరువ చేయాలని పేర్కొన్నారు. టెక్నాలజీ ఆధారిత అభ్యసనం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, విశ్లేషణా నైపుణ్యాలు పెరుగుతాయని తెలిపారు. అభ్యసనంలో పాక్షికంగా, పూర్తిస్థాయిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ చూపాలని, తరగతి గది బోధనను హెచ్ఎంలు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, అకడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పి.ఎం. షేక్, జిల్లా రిసోర్స్ పర్సన్స్, ఉన్నత ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

శిశు మందిర్ పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం

కార్పొరేట్‌కు ధీటుగా విద్యా సేవలందిస్తున్న శిశు మందిర్.

ఎంతో మంది పేదలకు విద్యను అందిస్తున్న శిశు మందిర్‌లు.

చదువుతోపాటు సంస్కారం, క్రమశిక్షణ, దేశభక్తి, నైతిక విలువల బోధన శిశు మందిర్ సొంతం.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్.

కరీంనగర్,ప్రభాతవార్త ప్రతినిధి : కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా విద్యను అందిస్తున్న సరస్వతి శిశు మందిర్ విద్యాలయాలపట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం ధోరణిని అవలంబిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. దేశంలో ఎంతో మంది పేదలకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి ఉన్నతికి తోడ్పాటు అందిస్తున్న సరస్వతి శిశు మందిర్ ల పట్ల పాలకులు రాజకీయ ధోరణితో వ్యవహరించడం దుర్మార్గమన్నారు. కరీనగర్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో విభాగ్ స్థాయి సమావేశాలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశాలకు దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన మంత్రి లింగం సుధాకర్ రెడ్డి పాల్గొని, సమావేశంలో విద్యా సంబంధిత అంశాలు, విద్యార్థుల సమగ్ర వికాసం, ఆచార్యుల బాధ్యతలు, పాఠశాలల అభివృద్ధి తదితర విషయాలపై విలువైన మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సమావేశంలో పాల్గొన్న విద్యావేత్తలతో చర్చించి విలువైన సూచనలు చేశారు. విద్యార్థుల్లో విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ, దేశభక్తి వంటి సద్గుణాలను పెంపొందించడంలో శిశు మందిర్ విద్యావిధానం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణ, సంస్కారం అలవడేలా చర్యలు తీసుకుంటోందన్నారు. శిశు మందిర్ లో విద్యను అభ్యసించిన ఎంతో మంది విద్యార్థులు నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు. సరస్వతి శిశు మందిర్



విద్యాలయాలు దేశభక్తి, క్రమశిక్షణ, నైతిక విలువలకు పట్టుగొమ్మలని కొనియాడారు. విద్యా విలువలను పెంపొందిస్తూ సమాజానికి గొప్ప నైతిక విలువలను అందిస్తూ అంకిత భావంతో పనిచేస్తున్న సరస్వతి శిశు మందిర్ విద్యాలయాల పట్ల రాష్ట్ర పాలకులు చిన్న చూపు చూడం సహించిరానిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముక్కాల సీతారాములు, పాక సత్యనారాయణ, నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, తేళ్ల రాజమోళి, ప్రధానోపాధ్యాయులు మోర రణదీర్, ఎలగందుల సత్యనారాయణ, బండారి కరుణాకర్, సాంబ శివరావు, కాటం రవీందర్ మరియు వివిధ పాఠశాలల ప్రతినిధులు, ఆచార్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నేరాలు-దారుణాలు



భూ సర్వేలో పారదర్శకత, కచ్చితత్వం పాటించాలి

నర్సాపూర్‌లో రీసర్వే పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్

ప్రజలకు రెవెన్యూ సేవలు, అంగన్‌వాడీ నిర్వహణపై సమీక్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త: భూ రీసర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పనులు చేపట్టాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. శ్రీరాములు సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం ఎలిగేడు మండలంలో పర్యటించిన ఆయన తొలుత తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రెవెన్యూ రికార్డులు, ప్రజలకు అందుతున్న సేవలపై పరిశీలన చేశారు. వివిధ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి పిల్లల హాజరు, పూర్వ ప్రాథమిక విద్య, పౌష్టికాహార పంపిణీ వివరాలను పరిశీలించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందించే పోషకాహారం సక్రమంగా చేరేలా పర్యవేక్షించాలని అంగన్‌వాడీ సిబ్బందికి ఆదేశించారు. నర్సాపూర్ గ్రామంలో కొనసాగుతున్న భూ రీసర్వే పనుల వద్దకు వెళ్లి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన సర్వే వివరాలను తెలుసుకుని, భూములకు సంబంధించిన వివరాలను నమోదు చేసే సమయంలో కచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సర్వే పనుల్లో తలెత్తే సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకుని, నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో సంబంధిత రెవెన్యూ, సర్వే, అంగన్‌వాడీ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమాజంలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి

మహేందర్‌ను కలిసిన మాజీ ఎంపీటీసీల ఫోరం నేత బొల్లి స్వామి

పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రజల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడంతో పాటు సామాజిక చైతన్యాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందని ఉస్మానియా విశ్వవిద్యాలయ ఖగోళ శాస్త్ర ప్రొఫెసర్ డాక్టర్ ఆరూరి మహేందర్, మాజీ ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బొల్లి స్వామి అభిప్రాయపడ్డారు. వీరిద్దరి మధ్య జరిగిన సమావేశంలో ఖగోళ పరిశోధనలు, సూర్యుడు, గ్రహాలు, విశ్వంలోని శక్తులు మానవ జీవితంపై చూపే ప్రభావం వంటి అంశాలు చర్చకు వచ్చాయి. వేద భావనలు, సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు, సామాజిక సమస్యలను శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించాల్సిన అవసరంపై మాట్లాడుకున్నారు. మహనీయుల ఆశయాలు, వారి జీవితాల్లోని శాస్త్రీయ ఆలోచనలను నేటి తరానికి పరిచయం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ జానపద కళలకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్న డాక్టర్ అందె డప్పు భాస్కర్ ఉస్తాద్, పెరిణి ఉస్తాద్ ధరావత్ రాజ్ కుమార్ నాయక్ పాల్గొనడం ప్రత్యేకతగా నిలిచింది. డప్పు, పెరిణి నృత్యాలతో పాటు కళలు, సంస్కృతి, సంప్రదాయాల సామాజిక పాత్రపై చర్చించారు. సంప్రదాయాలు సమానత్వం, ఆత్మగౌరవం, ప్రజా చైతన్యానికి తోడ్పడాలని, ప్రజలను మూఢనమ్మకాల వైపు నడిపించకూడదని అభిప్రాయపడ్డారు. సైన్స్ సమాజ అభివృద్ధికి దోహదపడాలని, కళలు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, సంస్కృతి మానవ విముక్తికి మార్గం చూపాలని సమావేశంలో సందేశం ఇచ్చారు.

వార్త CLASSIFIEDS

CHANGE OF NAME

★ పోతు అంజనేయులు (Potu Anjaneyulu) S/o నారాయణ (Narayana) అను నేను నా పేరును పోతు అంజనేయులు (Pothu Anjaneyulu) గా మార్చుకున్నాను. అఫిడవిట్ ది.24-10-2026 నోటరీస్. అన్న రావు (S. Anna Rao), హైదరాబాద్.

(Ro.No.32966)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

వంద పడకల ఆసుపత్రికి పూర్తిస్థాయిలో సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలిబీజేపీ మహాధర్నా

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిని పూర్తిస్థాయిలో 100 పడకల ఆసుపత్రిగా పునరుద్ధరించాలని, 100 పడకలకు అవసరమైన వైద్యులు, సిబ్బంది, అన్ని వైద్య సదుపాయాలు వెంటనే కల్పించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వై. అనూప్ రావు ఆధ్వర్యంలో కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి నుండి బస్టాండ్ దగ్గర గల అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్రగా తరలివచ్చి ధర్నా చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు, ఐఎంఏ రాష్ట్ర మహిళా విభాగం చైర్మన్ డాక్టర్ స్వాతి అనూప్ రావు మాట్లాడుతూ కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి. వంద పడకలకు అనుగుణంగా స్పెషలిస్ట్ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర సిబ్బందిని తక్షణమే నియమించాలన్నారు.



అత్యాధునిక వైద్య పరికరాలు, మందులు, అత్యవసర చికిత్స సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కోట్ల పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీ నారాయణ, రాష్ట్ర నాయకులు రుద్ర శ్రీనివాస్, గుంటుక సదాశివ్, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు గుగ్గిళ్ల తుకారాం గౌడ్, జిల్లా కార్యదర్శి సుదవేని మహేష్, ఎండోమెంట్ జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ మాడవేణి నరేష్ ఇందూరి తిరుమల వాసు, వివిధ మోర్చల జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ మండల అధ్యక్షులు, సర్పంచులు, కౌన్సిలర్లు, రాష్ట్ర జిల్లా నాయకులు, బిజెపి, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

మాటల నాయకుడు కాదు.. చేతల నాయకుడు

రైతుల కష్టాలకు అండగా నిలిచిన డాక్టర్ సంజయ్ కుమార్

రోళ్లవాగు ప్రాజెక్టు గేట్లు ఎత్తించి చివరి ఆయకట్టుకు సాగునీరు విడుద

బీర్‌పూర్, ప్రభాతవార్త:

రైతుల సమస్యలు వినడమే కాదు.. వాటి పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో అడుగులు వేస్తూ రైతుల పక్షాన నిలిచే నాయకుడిగా డాక్టర్ సంజయ్ కుమార్ తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. రాజకీయాలు, విమర్శలకు అతీతంగా ప్రజల అవసరాలు, రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆయన, మాటలతో కాకుండా చేతలతో తన నాయకత్వాన్ని నిరూపించుకుంటున్నారు. రైతన్నకు కష్టం వచ్చినప్పుడు అండగా నిలవడమే నిజమైన నాయకత్వమని మరోసారి చాటిచెప్పారు.జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని రోళ్లవాగు ప్రాజెక్టు పరిధిలో చివరి ఆయకట్టు రైతులు వరి పంటకు కీలకమైన చివరి తడి అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకున్న డాక్టర్ సంజయ్ కుమార్ వెంటనే స్పందించారు. రైతుల విజ్ఞప్తికి ప్రాధాన్యతనిస్తూ ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి ప్రాజెక్టు గేట్లు ఎత్తించి దిగువ ప్రాంతాల్లోని చివరి ఆయకట్టు భూముల వరకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టారు.పంట చేతికొచ్చే కీలక సమయంలో నీటి కొరతతో రైతులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఆయన మామూలుగా తీసుకున్న చొరవ పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా, వాటి పరిష్కారం జరిగే వరకు చొరవ చూపడం ఆయన ప్రజా నాయకత్వానికి నిదర్శనంగా నిలుస్తోంది. అభివృద్ధి, ప్రజా సంక్షేమం విషయంలో నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, రైతుల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే నాయకుడిగా సంజయ్ కుమార్ గుర్తింపు పొందుతున్నారు.రైతుల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి సాగునీరు అందించేందుకు కృషి చేసిన డాక్టర్ సంజయ్ కుమార్‌కు బీర్‌పూర్ మండల రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సేవా స్ఫూర్తిని చాటిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

ఏడు రోజుల పాటు గ్రామంలో సామాజిక చైతన్య కార్యక్రమాలు

ముగింపు వేడుకల్లో విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికెట్ల ప్రదానం

కొడిమ్యాల, ప్రభాతవార్త:

పుస్తక పాఠాలతో పాటు సమాజంపై బాధ్యత, సేవాభావం అలవర్చుకోవడమే విద్యార్థి జీవితానికి నిజమైన సార్థకత అని నిరూపించారు ప్రభుత్వ జూనియర్ కళాశాల కొడిమ్యాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు. కొడిమ్యాల మండలం రామకిష్టాపూర్ గ్రామంలో ఏడు రోజులపాటు నిర్వహించిన శీతకాల ప్రత్యేక శిబిరంలో వివిధ సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ శిబిరం గురువారం ముగియడంతో ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి వాలంటీర్లకు మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ పి. గోపాల్ అధ్యక్షతన జరిగిన ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు, కొడిమ్యాల సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి హాజరై విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నేరెళ్ల మహేష్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వారం రోజులపాటు గ్రామంలో ఉంటూ ప్రజలకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలు నిర్వహించారని, గ్రామానికి విశేష సేవలందించారని అభినందించారు. ప్రిన్సిపాల్ పి. గోపాల్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి. భాస్కర్ ఆధ్వర్యంలో వాలంటీర్లు క్రమపద్ధతిలో ఏడు రోజులపాటు సేవా కార్యక్రమాలు నిర్వహించారని వివరించారు. మొదటి రోజు సామాజిక అవగాహన ర్యాలీతో ప్రారంభమైన శిబిరం.. రెండో రోజు



ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రచారం, మూడో రోజు యోగా, ధ్యానంపై శిక్షణతో కొనసాగిందన్నారు. నాలుగో రోజు ఎల్‌నినో ప్రభావాలపై రైతులకు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించి వ్యవసాయ సూచనలు అందించారని, ఐదో రోజు మూఢనమ్మకాల నిర్మూలనపై బహిరంగ సభతో పాటు సామాజిక ఆర్థిక సర్వే నిర్వహించారని తెలిపారు. ఆరో రోజు గంజాయి, మద్యపాన వ్యసనాల వల్ల కలిగే అనర్థాలపై ర్యాలీ నిర్వహించగా, చివరి రోజు గ్రామంలో పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఏడు రోజుల శిబిరంలో విద్యార్థులు కేవలం కార్యక్రమాల్లో పాల్గొనడమే కాకుండా ప్రజలతో మమేకమై సామాజిక సమస్యలపై చైతన్యం కల్పించడం అభినందనీయమని తెలిపారు. ఇలాంటి శిబిరాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సేవా దృక్పథం, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అనంతరం శిబిరంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లందరికీ అతిథుల చేతుల మీదుగా మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బండ్ల భాస్కర్, అధ్యాపకులు చిట్టె నర్సయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంపై ముందస్తు అప్రమత్త

. తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం

కొడిమ్యాలలో సర్పంచులు, కార్యదర్శులతో సమీ

కొడిమ్యాల, ప్రభాతవార్త

: రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం కొడిమ్యాల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో స్వరూప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాలని, పాడైన మోటార్లను తక్షణమే మరమ్మతులు చేయించి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. నీటి బావుల్లో క్లోరినేషన్ ప్రక్రియను నిర్ణీత సమయంలో పూర్తి చేయడంతో పాటు, దెబ్బతిన్న పైపులైన్లకు వెంటనే మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాకు ఆటంకం కలగకుండా చూడాలని చర్చించారు. నీటి సమస్యలు ఎదురయ్యే గ్రామాలను ముందుగానే గుర్తించి, అక్కడ ప్రత్యామ్నాయ నీటి సరఫరా ఏర్పాట్లను పరిశీలించాలని నిర్ణయించారు. తాగునీటి సమస్యల పరిష్కారానికి గ్రామాల వారీగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక (యాక్షన్ ప్లాన్) రూపొందించాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయగా, ఈ బృందంలో ఎంపీఓ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, ఎంబీ గ్రిడ్ ఏఈ, గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సభ్యులుగా ఉంటారు. వీరంతా సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల్లో తాగునీటి సరఫరా పరిస్థితిని పర్యవేక్షి ంచి, సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు ఎదురుకాకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన చర్యలు చేపట్టాలని సమావేశంలో తెలియజేశారు.

కోరుట్ల వార్త



ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను పరామర్శించిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్

కోరుట్ల, ప్రభాతవార్త



ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ బుధవారం కథలాపూర్ పర్యటన లో భాగంగా కాలుకు గాయం కాగా గురువారం కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ వేములవాడ లో గల ఆది శ్రీనివాస్ స్వగృహానికి వెళ్లి పరామర్శించిన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ పరామర్శలో నాయకులు రిజ్వాన్ పాషా, తెడ్డు విజయ్, పోలెపు రాజేష్, ఎడ్ల గణేష్, దర్శనం రాజు, ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంతో పాటు కోరుట్ల మండలానికి చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల మండలం, పట్టణానికి చెందిన లబ్ధిదారులకు రూ.12 లక్షల 42 వేల విలువైన 54 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆశీర్వాదం పేరుతో ఇళ్లలో చోరీలు.

. అప్రమత్తంగా ఉండాలని రూరల్ పోలీసుల సూచన

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



ఫకీర్ వేషధారణలో జగిత్యాల రూరల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో తిరుగుతూ దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అనుమానిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల రూరల్ పోలీసులు ఒక ప్రకటనలో కోరారు.ఆశీర్వదిస్తామని చెబుతూ ఇంటింటికీ తిరిగి డబ్బులు అడిగే నెపంతో వీరు ఇళ్లను రెక్కీ నిర్వహిస్తున్నారని,ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని గమనించి చోరీలకు పాల్పడుతున్నట్లు గుర్తించామని తెలిపారు. గురువారం ఉదయం సమయంలో మండలంలోని ధర్మారం గ్రామంలో కూడా వీరు దొంగతనానికి ప్రయత్నించినట్లు వెల్లడైందన్నారు.ఈ నేపథ్యంలో మండల పరిధిలోని గ్రామాల ప్రజలు అపరిచిత వ్యక్తులను ఎట్టిపరిస్థితుల్లోనూ ఇంట్లోకి అనుమతించవద్దని, ఇళ్లకు తాళం వేసి బయటకు వెళ్లేటప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న ఈ ఇద్దరు వ్యక్తులు ఎవరికైనా కనిపించినా లేదా వారి ఆచూకీ తెలిసినా వెంటనే 8712656822, 8712657800 జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ నంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపునకు ప్రత్యేక చర్యలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

అకడమిక్ ప్యానెల్ తనిఖీల బృందాలతో విద్యా ప్రగతిపై సమీక్ష



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అకడమిక్ ప్యానెల్ తనిఖీ బృందాలతో ఉన్నత పాఠశాలల విద్యా ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో మౌఖిక పఠన నైపుణ్యాన్ని పెంచేందుకు పాఠశాలల్లో చేపట్టిన రెమెడియేషన్ కార్యక్రమం ద్వారా మెరుగైన ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. చదవడం, రాయడంతో పాటు ప్రాథమిక గణిత నైపుణ్యాల్లోనూ విద్యార్థులు పురోగతి సాధించేలా బోధన సాగించాలని సూచించారు. ఉపాధ్యాయులు బోధనా అభ్యసన సామగ్రి, డిజిటల్ బోర్డులు, ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగిస్తున్న తీరును సమీక్షించారు. తరగతి గదుల్లో పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రదర్శనలు, ఆకర్షణీయమైన అభ్యాస కేంద్రాలను ఏర్పాటు చేసి విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంచాలని ఆదేశించారు. అకడమిక్ ప్యానెల్ తనిఖీలతో పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, క్రమశిక్షణ మెరుగుపడ్డాయని పేర్కొన్నారు. విద్యార్థి కేంద్రిత బోధనను అమలు చేస్తూ నిర్దేశిత అభ్యాస ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. చదువులో వెనుకబడిన, నెమ్మదిగా నేర్చుకునే విద్యార్థులను గుర్తించి అదనపు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, రెమెడియేషన్ కార్యక్రమం పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు తరగతులను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ ఉపాధ్యాయులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని తెలిపారు. ఉత్తమ పనితీరు కనబరుస్తున్న పాఠశాలల ప్రగతిని ప్రత్యేకంగా సమీక్షించి అభినందించారు. సమావేశంలో జిల్లా విద్యాధికారి జి. శారద, ఏఎంఓ డా. పి.ఎం. షేక్, అకడమిక్ ప్యానెల్ తనిఖీ బృందాల నాయకులు సి.హెచ్. ఆగయ్య, ఆర్. సుదర్శనం, సబ్జెక్టు నిపుణులు, ప్యానెల్ సభ్యులు ఏ. జ్యోతి, కె. మంజుల, జి. జగదీశ్వర్, పి. హరిప్రసాద్, జె. శ్రీనివాస్, ఎస్. క్రిష్ణ మోహన్, ఎం. రమేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ లక్ష్య సాధన దిశగా సాగాలి

విద్యార్థులకు డీసీపీ భూక్య రామ్ రెడ్డి సూచన .. చందనాపూర్ పాఠశాలలో మత్తు పదార్థాలు, రోడ్డు భద్రతపై అవగాహన



పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: విద్యార్థి దశను సద్వినియోగం చేసుకుంటూ చదువు, క్రీడలు, నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్ రెడ్డి సూచించారు. గురువారం రామగిరి మండలం చందనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ దుష్ప్రభావాలు, రోడ్డు భద్రత, చెడు అలవాట్ల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ పర్యవేక్షణలో, గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డీసీపీతో పాటు ప్రవచనకర్త ఎస్వీ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం ఆరోగ్యంతో పాటు విద్యాభ్యాసం, వ్యక్తిత్వం, కుటుంబ పరిస్థితులు, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతుందని వివరించారు. చిన్న వయస్సులోనే చెడు అలవాట్లకు లోనుకాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చూపే మార్గంలో నడవాలన్నారు. జీవితంలోని తొలి 20 సంవత్సరాలను చదువు, జ్ఞానం, నైపుణ్యాల పెంపునకు కేటాయించి క్రమశిక్షణతో శ్రమిస్తే భవిష్యత్తులో ప్రశాంతమైన జీవితం గడపవచ్చని తెలిపారు. ఏషియన్ గేమ్స్, ఒలింపిక్స్ వంటి అంతర్జాతీయ పోటీల్లో రాణించాలన్నా విద్యార్థి దశ నుంచే సాధన అవసరమని పేర్కొన్నారు. మత్తు పదార్థాలను ఎవరైనా వినియోగిస్తున్నా, విక్రయిస్తున్నా లేదా అక్రమంగా సరఫరా చేస్తున్నా పోలీసులకు తెలియజేయాలని కోరారు. అలాంటి వ్యక్తులతో విద్యార్థులు నేరుగా ఘర్షణ పడకుండా స్థానిక పోలీసులకు లేదా 112 అత్యవసర నంబర్‌కు సమాచారం ఇవ్వాలని, వివరాలు గోప్యంగా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. రోడ్డు భద్రతపై మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు ఇతర నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించేలా కుటుంబ సభ్యులకు విద్యార్థులు అవగాహన కల్పించాలని సూచించారు. అతి వేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగించకపోవడం ప్రమాదాలకు కారణమవుతున్నాయని తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం, రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థులు కూడా బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. మంచి నడవడిక, క్రమశిక్షణతో పాటు చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ చదువు, భవిష్యత్తు లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు పౌరులని, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని డీసీపీ పేర్కొన్నారు.

రైతు కన్నీరు తుడిచే చేయి...!!

ఆడపిల్ల పెళ్లికి అండగా నిలిచే భరోసా

జూలపల్లిలో ఒక్కరోజు... రెండు భరోసాలు

దళారీ వద్దు...కాంగ్రెస్ ప్రభుత్వమే ముద్దు మాట కాదు...

మాట ఇచ్చిన మనిషిగా పాల నప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణా రావు



జూలపల్లి,ప్రభాతవార్త: పొలంలో చెమట చుక్కలుగా మారిన ధాన్యం. ఇంట్లో ఆడపిల్ల పెళ్లి కోసం దాచుకున్న కలలు.ఈ రెండింటికీ ఒకే వేదిక మీద భరోసా దొరికిన రోజు ఇది.జూలపల్లి మండలం,కుమ్మరికుంట, కోనరావుపేట గ్రామాల్లో, మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి.ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు స్వయంగా వచ్చి కేంద్రాలను ప్రారంభించారు.కేవలం రిబ్బన్ కట్ చేసి వెళ్లిపోవడం కాదు...రైతులతో మాట్లాడారు,వారి బాధలు విన్నారు, భరోసా ఇచ్చారు.

దళారి దగ్గరకు వెళ్లకండి...కాంగ్రెస్ ప్రభుత్వమే మీకు అండ!

రైతు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర రావాలి.అదే ఈ ప్రభుత్వ లక్ష్యం.దళారులను నమ్మి మోసపోవద్దు.మీ ధాన్యాన్ని ప్రభుత్వ కేంద్రాల్లోనే అమ్మండి అంటూ ఆయన తెలిపారు.ఇది మాటలకే పరిమితం కాదు.ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతు ఖాతాలో డబ్బు పడేలా ఏర్పాట్లు చేస్తున్నామని హామీ ఇచ్చారు.సన్న వడ్లకు మద్దతు ధరకు తోడు క్వింటాలుకు రూ.500/ బోనస్... ఇది రైతు కుటుంబానికి పండగ లాంటి వార్తే.కేంద్రాల్లో రైతులకు ఏ చిన్న ఇబ్బంది రాకూడదని అధికారులకు స్పష్టంగా ఆదేశించారు.రైతు అంటే అన్నదాత. ఆయన కష్టపడితేనే మన కంచంలో ముద్ద అన్న భావన ఆయన మాటల్లో కనిపించింది.

21 కుటుంబాల్లో చిరునవ్వు... కళ్యాణ లక్ష్మీ!

అదే వేదికపై మరో మానవీయ ఘట్టం ఆవిష్కృతమైంది.మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 21 మంది లబ్ధిదారులకు రూ. 21,02,436/ విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఆడపిల్ల పెళ్లి అంటే తల్లిదండ్రులకు ఎంత భారం... ఆ భారాన్ని ప్రభుత్వం పంచుకుంటుందనే భరోసా ఆ చెక్కుల్లో కనిపించింది.చెక్కు అందుకున్న ప్రతి తల్లి కళ్లల్లో కృతజ్ఞత,ప్రతి తండ్రి మొహంలో ధైర్యం కనిపించాయి.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ,తహశీల్దార్ దత్తు ప్రసాద్ రావు,సింగల్ విండో చైర్మన్ లోక జలపతి రెడ్డి,మార్కెట్ చైర్మన్ కొమ్మ పోశాలు,వివిధ గ్రామాల సర్పంచులు తొగరు శ్రీనివాస్,దండే వెంకటేశ్వర్లు, నాంపల్లి సంపత్ కుమార్,సూర ప్రభుదాసు,మెండ తిరుపతి,నరేంద్ర రెడ్డి,పాఠకుల అనూష,పెంట కావేరి,కుంటూరి అంజమ్మ,మచ్చ అరుణ, డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటల సాగుతో అదనపు ఆదాయం

జిల్లా ఉద్యానశాఖాధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్

హన్మంతునిపేటలో కూరగాయల పంటల పరిశీలన



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: వాతావరణ మార్పులు, నీటి లభ్యతలో తగ్గుదల వంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు తక్కువ నీటితో సాగయ్యే కూరగాయల పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఉద్యానశాఖాధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ సూచించారు. గురువారం పెద్దపల్లి మండలం హన్మంతునిపేట గ్రామంలో రైతు గౌరవెల్లి రవీందర్ రావుకు చెందిన 4.5 ఎకరాల ఆయిల్‌పామ్ తోటను సందర్శించి అంతర పంటల సాగును పరిశీలించారు. డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్ షీట్లను ఉపయోగిస్తూ టమాటా, మిరప పంటలను సాగు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. రాబోయే సీజన్‌లో వాతావరణ పరిస్థితులు క్లిష్టంగా ఉండే అవకాశం ఉందని, భూగర్భ జలమట్టాలు తగ్గడంతో బోర్లు, బావుల్లో నీటి లభ్యత కూడా తగ్గుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో అధిక నీరు అవసరమయ్యే వరి, పత్తి, చెరకు, మొక్కజొన్న పంటల సాగుకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రత్యామ్నాయంగా తక్కువ కాలంలో పంట చేతికొచ్చే బెండ, అలసంద, గోరుచిక్కుడు వంటి తక్కువ నీటి అవసరమున్న పంటలను ఎంచుకోవాలని తెలిపారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న టమాటా, పచ్చిమిర్చి, బీరకాయ, కాకరకాయలను కూడా డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్ షీట్ల సాయంతో సాగు చేసుకోవచ్చన్నారు. ఉద్యానశాఖ ద్వారా ఈ పద్ధతులకు ప్రభుత్వం రాయితీలు అందిస్తున్నందున రైతులు వాటిని వినియోగించుకోవాలని కోరారు. తక్కువ నీరు, పెట్టుబడితో స్థిరమైన దిగుబడులు సాధించి మెరుగైన ఆదాయం పొందేందుకు పంటల మార్పిడిపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి రాము, రైతులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మిక తనిఖీ

విద్యార్థినులతో కలిసి భోజనం చేసి సమస్యలపై ఆరా

పెద్దపల్లి, ప్రభాతవార్త: గురుకుల విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం పరిశుభ్రమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. గురువారం సాయంత్రం పెద్దపల్లి పట్టణ పరిధిలోని రంగంపల్లిలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాల ఆవరణతో పాటు తరగతి గదులు, వంటశాల, భోజనశాల, వసతి గృహ పరిసరాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. వారితో ముఖాముఖిగా మాట్లాడి చదువులు, వసతి సదుపాయాలు, భోజన నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు. ప్రతిరోజూ నిర్ణీత మెనూ ప్రకారం రుచికరమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. మౌలిక వసతులు లేదా ఇతర అవసరాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని విద్యార్థినులకు హామీ ఇచ్చారు. క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో పాఠశాల ప్రిన్సిపాల్ మణి దీప్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికుల జీతాలను తిరిగి ఖజానాకు జమ చేయాలి

. వ్యక్తిగత పనులకు కార్మికులను వినియోగించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి..

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ రైస్ డిమాండ్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మున్సిపల్ కార్మికులను ప్రజాప్రతినిధులు తమ వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించి, ప్రజాధనానికి జరిగిన నష్టాన్ని బాధ్యుల నుంచి తిరిగి వసూలు చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ రైస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మొహమ్మద్ రైస్ మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే మున్సిపల్ కార్మికులను తన ఇంటి అవసరాలకు, వినియోగించుకున్నారని ఆరోపించారు. అదేవిధంగా ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ గత మూడేళ్లుగా ఇద్దరు మున్సిపల్ సిబ్బందిని వ్యక్తిగత ఇంటి అవసరాలకు ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు.ప్రజల పన్నులతో జీతాలు పొందుతున్న మున్సిపల్ కార్మికులు ప్రజా సేవలకు వినియోగించబడాలే



తప్ప ప్రజాప్రతినిధుల వ్యక్తిగత పనులకు కాదన్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులతో సమగ్ర విచారణ జరిపించాలని, ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత కాలానికి చెల్లించిన జీతాల మొత్తాన్ని బాధ్యుల నుంచి వసూలు చేసి మున్సిపాలిటీ ఖజానాకు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో మున్సిపల్ సిబ్బందిపై చర్యలు తీసుకోకుండా, వారిని వ్యక్తిగత పనులకు వినియోగించుకున్న బాధ్యులపైనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజాధనానికి ప్రజాప్రతినిధులు జవాబుదారీగా ఉండాలని, మున్సిపాలిటీ ప్రజల ఆస్తి తప్ప ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదని పేర్కొన్నారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కమిషనర్‌ను కలిసి సమగ్ర విచారణ జరిపించి, ప్రజాధనానికి జరిగిన నష్టాన్ని తిరిగి రాబట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఒంకార్ నవీన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

గుండంపెల్లి సర్పంచ్ దప్పుల పద్మ నర్సయ్య

మల్లాపూర్, ప్రభాతవార్త

:మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి గ్రామంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా గురువారం ఫీవర్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వైద్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. జ్వరం, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు చేసి తగిన సూచనలు అందించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దప్పుల పద్మ నర్సయ్య మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యమే తమకు ముఖ్యమని, గ్రామ ప్రజలు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఎదురైనా నిరక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.



ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. ప్రజల ఆరోగ్యమే గ్రామ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల వైద్యాధికారిణి డాక్టర్ వాహిని, గ్రామ సర్పంచ్ దప్పుల పద్మ నర్సయ్య, సీహెచ్ఓ రామ్‌మోహన్, గ్రామ కార్యదర్శి కవిత, ఏఎన్ఎం హేమలత, ఆశా కార్యకర్తలు మనమ్మ, జెల తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో తక్కువ నీటితో పండే ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి-

రైతులకు ఏడీఏ రమేష్, ఆత్మ డీపీడీ సుధాకర్ సూచన

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

మండలంలోని అమ్మక్కపేట గ్రామంలో ఖేతీ బచావో అభియాన్‌లో భాగంగా రైతులకు వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల ఏడీఏ రమేష్, ఆత్మ డీపీడీ సుధాకర్ మాట్లాడుతూ ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో భూగర్భ జలాల లభ్యత పరిమితంగా ఉండే అవకాశం ఉందని, నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండించే ఆరుతడి పంటలను సాగు చేయాలని, పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. భూమి



ఆరోగ్యాన్ని కాపాడుతూ సహజ వనరులను సంరక్షించే స్థిరమైన వ్యవసాయ పద్ధతులను రైతులు అవలంబించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్, అమ్మక్కపేట సర్పంచ్ భాస్కర్ రెడ్డి, ఏఈఓ వినోద్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే దామకు బీజేపీ శ్రేణుల ఘన నివాళి

విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి మాజీ శాసనసభ్యుడు తుమ్మల వెంకట రమణారెడ్డి (దాము) 18వ వర్ధంతి సందర్భంగా గురువారం బీజేపీ శ్రేణులు, ఆయన అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు.ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు ధోనికెల నవీన్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా మెట్పల్లి ప్రాంత ప్రజలకు నిస్వార్థంగా సేవలందించిన గొప్ప నాయకుడు వెంకట రమణారెడ్డి అని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన ఆస్తులను సైతం అమ్ముకొని ప్రజల పక్షాన నిలబడి పోరాడిన మహనీయుడని పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఆయన ఆశయాలను, ప్రజాసేవా స్ఫూర్తిని ప్రతి



ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్, జిల్లా డాక్టర్ సెల్ కన్వీనర్ డాక్టర్ గంగసాగర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు జుంగుల అనిల్ గౌడ్, బత్తుల జగదీష్, కలికోట శ్రీకాంత్, పట్టణ ఉపాధ్యక్షులు లోలపు అనిల్, బొడ్ల ఆనంద్, గుంటుక హనుమాన్లు, బొడ్ల అనిల్, తిరుచల్లా అర్జున్, కొల్లిపు శ్రీనివాస్, పారుపల్లి గంగాధర్, సంకు ప్రసాద్, శంభోజి శ్రీధర్ ఆచారి, గుండు మోహన్, గుండు ప్రభాకర్, ముక్క నరేష్, ఇల్లందుల కృష్ణమాచారి, తోకల సత్యనారాయణ, సుంకే అశోక్, మొగిలిపాక హరికృష్ణ, మేమూరి వరలక్ష్మి, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు గోపనవేని రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గుండవైన శేఖర్‌తో పాటు బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల పంపిణి.

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మండలంలోని ఇందిరమ్మ లబ్ధిదారులకు 82మందికి ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గురువారం అందచేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..అర్హులైన వారికి



సంక్షేమ పథకాల మంజూరుకు పాటు పడతానని,ప్రజా సమస్యల పరిష్కారానికి శాయ శక్తులా పని చేస్తానని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఎంపిపో ప్రదీప్,సర్పంచ్ లు చేపూరి సుమలత జీవన్ రెడ్డి,పుల్ల జగన్ గౌడ్,మిట్టపెల్లి మహేందర్ రెడ్డి,కడారి రాజేష్,గంట రాజేశ్వర్,మారు గంగారెడ్డి, సుంకెట అరుణ గంగాధర్, నాయకులు ఎల్ల చంద్రయ్య,గడ్డం రాజారెడ్డి, పీసు తిరుపతి రెడ్డి,ఆరేళ్ళ రాజగౌడ్, ఏపూరి శ్రీనివాస్ గౌడ్,కాట శ్రీధర్,బాస ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ కు ఆర్థిక సహాయం

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :



మెట్ పల్లి పట్టణంలోని 23వ వార్డుకు చెందిన రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ మహమ్మద్ అఖానీ ఇటీవల పక్షవాతంతో బాధపడుతుండడంతో... మాజీ కౌన్సిలర్ ఎర్రోళ్ల హన్మండ్లు యాదవ్, వెల్లుల్ల గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ సుద్దాల రాజగంగారం అలియాస్ స్వామి గౌడ్ లు మానవతా దృక్పథంతో గురువారం తక్షణ సాయం కింద రూ. పదిహేను వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పట్టణ ప్రెసిడెంట్ అక్తర్ జానీ, అడ్వకేట్ వాల్గోట్ మహేష్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే దామన్నకు ఘన నివాళులు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తుమ్మల వెంకటరమణారెడ్డి దామన్న 18వ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం ఆయన విగ్రహం వద్ద నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల మన్ననలు పొందిన నాయకుడు దామన్న అని కొనియాడారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఆయన సేవలు, ఆశయాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొడ్ల రమేష్, అరిగెల రాకేష్, కొల్లెపు శ్రీనివాస్, శ్రీకర్ గౌడ్, సుంకేటి విజయ్, గంప శ్రీనివాస్, సుతారి భూమరెడ్డి, భీమనాతి విజయ్, అరిగెల అజయ్, నాగుల రంజిత్, మారంపెల్లి రంజిత్, పడిగెల శ్రీనివాస్, ముక్క మధు తదితరులు పాల్గొన్నారు.

యువత భవిష్యత్తును కాపాడేందుకు గంజాయి నిర్మూలనపై కఠిన చర్యలు తీసుకోవాలి

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖుతుబోదీన్ పాషా

మెట్ పల్లి అర్బన్, ప్రభాతవార్త

:యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న గంజాయిపై ఉక్కుపాదం మోపాలని కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖుతుబోదీన్ పాషా అన్నారు.గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విచ్చలవిడిగా సాగుతున్న గంజాయి మరియు ఇతర మత్తుపదార్థాల విక్రయాల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నేటి తరం యువత గంజాయి మత్తుకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు కళాశాలల్లో సైతం గంజాయి ముఠాలు వదలడంలేదని మండిపడ్డారు పోలీస్ మరియు ఎక్సైజ్ శాఖలు తక్షణమే స్పందించి గంజాయి సరఫరాదారులపై ఉక్కుపాదం మోపాలని కోరారు.గ్రామ స్థాయి నుండి పట్టణాల వరకు ప్రత్యేక నిఘా పెట్టి, మత్తుపదార్థాల మూలాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని చెడు వ్యసనాల బారిన పడకుండా వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు.గంజాయి రహిత జిల్లా కోసం పూర్తి స్థాయిలో పోరాడతామని, ఎక్కడైనా అక్రమ విక్రయాలు జరిగితే ప్రజలు ధైర్యంగా ముందుకు వచ్చి అధికారులకు లేదా పోలీస్ దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు.



కార్యాలయం ముందే నీటి కన్నీరు

గత కొద్ది నెలలుగా 24 గంటలూ ఏరులై పారుతున్న మిషన్ భగీరథ నీరు పట్టించుకోని మున్సిపల్ అధికారులు, పాలకవర్గం ఎండల తీవ్రతతో నీటి ఎద్దడి అంటూనే.. కళ్ల ముందే వృథా చేస్తున్న వైనం

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

ఒకవైపు ఎండల తీవ్రత పెరుగుతోందని, రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉందని సాక్షాత్తు అధికారులే ప్రజలకు నీటి పొదుపు పాఠాలు చెబుతున్నారు. మరోవైపు, ఆ అధికారుల కళ్ల ముందే, వారి కార్యాలయానికి కూతవేటు దూరంలోనే వేలాది లీటర్ల తాగునీరు రోడ్డుపాలవుతున్నా కన్నెత్తి చూసే నాథుడే కరువయ్యాడు. సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయం పక్కనే ఉన్న కాంప్లెక్స్ ముందు (నెహ్రూ పార్క్ సమీపంలో) మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలిపోయి గత కొద్ది నెలలుగా 24 గంటలూ నీరు ఏరులై పారుతున్నా, యంత్రాంగం కనీసం స్పందించకపోవడంపై పట్టణ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిరక్ష్యం నీడలో యంత్రాంగం..ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాల్సిన మున్సిపల్ ఆఫీసు పక్కనే నెలల తరబడి ఈ దుస్థితి నెలకొనడం అధికారుల నిరక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. నిత్యం అధికారులు, ప్రజాప్రతినిధులు ఇదే దారి గుండా రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, పగిలిన పైప్‌లైన్ నుంచి నిరంతరాయంగా ఉబికి వస్తున్న నీటి ప్రవాహాన్ని నిలువరించే ప్రయత్నం చేయకపోవడం గమనార్హం.



ఇంతకాలం గడుస్తున్నా కనీసం మరమ్మతు సిబ్బందిని కూడా పంపకపోవడంతో విలువైన శుద్ధజలం డ్రైనేజీల పాలవుతోంది.సామాన్యుడిపై జరిమానా.. అధికారుల మాటేమిటి?ప్రజలు తమ ఇళ్ల ముందు నీళ్లు వృథా చేసినా, నల్లా కనెక్షన్ల వద్ద నిరక్ష్యం వహించినా మున్సిపల్ నిబంధనల పేరుతో వెంటనే జరిమానాలు (ఫైన్లు) విధిస్తామన్న అధికారులు, ఇప్పుడు నెలల తరబడి జరుగుతున్న ఈ భారీ నీటి వృథాకు ఎవరికి ఫైన్ వేస్తారని పట్టణవాసులు నిలదీస్తున్నారు. ఖిఎల్ నినోఖి ప్రభావం వల్ల నీటికి ఇబ్బందులు ఉన్నాయని చెబుతున్న అధికారులే, ఇలా 24 గంటలూ నీటిని వృథా చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.

ఆర్డర్లు సర్కారువి.. పెత్తనం బడా సేట్లది

సిరిసిల్ల పవర్‌లూమ్ ఆసాములకు తప్పని తిప్పలు నామమాత్రపు చెల్లింపులతో తీవ్ర నష్టం మురిగిపోతున్న బకాయిలు.. అప్పుల ఊబిలో నేతన్నలు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు క్షేత్రస్థాయిలో బడా పెట్టుబడిదారులకే వరంగా మారుతున్నాయి. నేతన్నల చేతులకు నిరంతర పని కల్పించి, వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో తీసుకొచ్చిన ఖిఇందిరమ్మ మహిళా శక్తిఖి చీరల ఆర్డర్లు అసలైన ఆసాములకు, కార్మికులకు కన్నీళ్లే మిగులుస్తున్నాయి. ఆర్డర్లన్నీ పెద్ద వ్యాపారుల గుప్పిట్లోకి వెళ్లిపోవడంతో, రెక్కాడితే గానీ డొక్కాడని చిన్న ఆసాములు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్నారు.మధ్యవర్తుల గుప్పిట్లో పథకంసిరిసిల్లలో పవర్‌లూమ్ రంగం యజమాని, ఆసామి, కార్మికుడు అనే మూడు అంచెల్లో నడుస్తుంది. క్షేత్రస్థాయిలో మగ్గంపై ఉత్పత్తి చేసే ఆసాములకు చేకూరాల్సిన లబ్ధి మొత్తం బడా సేట్ల జేబుల్లోకి చేరుతోంది. ప్రారంభంలో మ్యాక్స్ సంఘాలకు 10 శాతం పెట్టుబడితో ఆర్డర్లు ఇస్తామని ప్రకటించినప్పటికీ, నూలు కొనుగోలు భారం, ఆర్థిక స్థోమత లేకపోవడంతో చిన్న సంఘాలు పోటీ పడలేకపోయాయి. దీన్ని ఆసరాగా చేసుకున్న బడా వ్యాపారులు గుత్తాధిపత్యం చలాయిస్తూ ఆర్డర్లను చేజిక్కించుకున్నారు. కొద్దిపాటి మ్యాక్స్ సంఘాలు మినహా మిగిలినవన్నీ వారి దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన దుస్థితి నెలకొంది.ఖర్చులు తడిసిమోపెడు.. మిగిలేది సున్నాప్రస్తుతం చీరల తయారీలో ఆసాములకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. ఒక్కో టాకాకు కేవలం రూ.600 నుంచి రూ.1,000 మాత్రమే చెల్లిస్తున్నారని ఆసాములు లబోదిబోమంటున్నారు. మరోవైపు ఒక్కో పవర్‌లూమ్‌కు జరీ బీమ్ నింపించడానికే సుమారు రూ.1,300 వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. దీనికితోడు జాఫర్, కండెలు చుట్టే కూలీలు, టాకాలు గడి పెట్టే ఖర్చులు, మిల్ స్టోర్ సామాగ్రి, ఆటో రవాణా ఛార్జీలు తడిసిమోపెడవుతున్నాయి. ఇవన్నీ పోను ఆసామి చేతికి చిల్లిగవ్వ కూడా మిగలడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.లెక్కలు తేల్చరు.. బకాయిలు ఇవ్వరు!చీరలు ఉత్పత్తి చేసి అప్పగిస్తున్నా యజమానులు సకాలంలో లెక్కలు తేల్చడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చేసిన పనికి రావాల్సిన బిల్లులు చెల్లించకుండా దీపావళి తర్వాత చూద్దామంటూ కాలయాపన చేస్తుండటంతో ఆసాములు అప్పులపాలవుతున్నారు. మరోవైపు ప్రభుత్వ గోదాముల నుంచి సరఫరా అవుతున్న జరీ అత్యంత నాసిరకంగా ఉండటంతో మగ్గాలపై పోగులు తెగిపడి ఉత్పత్తి కుంటుపడుతోంది. గతంలో బతుకమ్మ చీరల ఆర్డర్లతోనైనా ఎంతోకొంత ఉపాధి దక్కేదని, ప్రస్తుతం మహిళా శక్తి చీరల తయారీ వల్ల శ్రమ తప్ప ఫలితం దక్కడం లేదని నేతన్నలు వాపోతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మధ్యవర్తుల దోపిడీకి అడ్డుకట్ట వేసి, గిట్టుబాటు ధరతో కూడిన బిల్లులను నేరుగా ఆసాముల ఖాతాల్లో జమ చేయాలని పవర్‌లూమ్ వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి.

కళాకారుల ఆత్మగౌరవంపై దాడిని సహించం

సిరిసిల్ల అర్బన్ ప్రభాతవార్త:

గాయని మధుప్రియ, యాంకర్ శివజ్యోతిపై అమెరికాలో నివసిస్తున్న ఎన్నారై రాజు బోడ చేసినట్లు ప్రచారంలో ఉన్న అనుచిత వ్యాఖ్యలను తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ తీవ్రంగా ఖండించింది. ఎలాంటి ఆధారాలు లేకుండా అసభ్య పదజాలంతో కళాకారుల వ్యక్తిత్వాన్ని కించపరచడం తగదని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సత్తార్ మండిపడ్డారు.చిన్ననాటి నుంచే తన గళంతో సమాజాన్ని చైతన్యపరిచిన మధుప్రియ, ఎన్నో సవాళ్లను అధిగమించి ఎదిగిన శివజ్యోతిపై వ్యక్తిగత దూషణలకు దిగడం ఆమోదయోగ్యం కాదన్నారు. ఏ రాజకీయ పార్టీకి పాడాలన్నది కళాకారుల వ్యక్తిగత స్వేచ్ఛ అని, సిద్ధాంతాలు వేరైనంత మాత్రాన వారి గౌరవాన్ని దిగజార్చడం సరికాదని హితవు పలికారు. రాజు బోడ తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై పోలీసు శాఖ పూర్తి విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కళాకారుల హక్కులకు భంగం కలిగితే సంఘం తరఫున పోరాడుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ప్రచార కార్యదర్శి ఆకునూరి దేవయ్య, కళాకారులు శ్రీరామ్ రామచంద్రం, విశ్వరాజు మహేష్, సాంబారి నవీన్, కాయితోజు ప్రవీణ్, నక్క శ్రీకాంత్, వేముల సతీష్, శ్రీరామ్ మహేందర్, పులి శ్రీనివాస్, సాంబారి రాజు తదితరులు పాల్గొన్నారు.

తాగు నీటి సమస్యను అదిగమించాలి

ప్రత్యేక అధికారి రామకృష్ణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

గ్రామాల్లో తాగు నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రత్యేక అధికారి రామకృష్ణ కోరారు.మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండలంలోని సర్పంచులు,సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రస్తుతం ఉన్న తాగునీటి వనరులు,బోరుబావులు,చేతిపంపులు,నీటి సరఫరా వ్యవస్థల పరిస్థితిపై ఆరా తీశారు.వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి ఏర్పడే ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని సూచించారు.అవసరమైన



చోట బోరుబావుల మరమ్మతులు చేపట్టడంతో పాటు నీటి సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారుఈ సమావేశంలో ఎంపీడీవో శశికళ,ఆయా గ్రామాల సర్పంచులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

కొత్తచెరువు నాలాల కబ్జాలపై కన్నెర్ర.

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త



సిరిసిల్లలోని కొత్తచెరువు నాలాల ఆక్రమణలను తొలగించి, పాత మార్గాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట శాంతినగర్, శ్రీనగర్ కాలనీవాసులు ధర్నా నిర్వహించారు. నాలాల కబ్జాతో వర్షాకాలంలో కాలనీలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. 2020 వరదల సమయంలో శాంతినగర్‌లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పడవలతో సహాయక చర్యలు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పాత మ్యాపులు, సర్వే నంబర్ల ఆధారంగా సర్వే జరిపి ఆక్రమణలు తొలగించాలని డిమాండ్ చేశారు.

పేదింటి ఆడబిడ్డ వివాహానికి టేకు మంచాలు అందజేత



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని పొత్తూరు గ్రామానికి చెందిన పేద కుటుంబం కట్ట జగన్‌చారి మమత దంపతుల కుమార్తె వరలక్ష్మి వివాహం సందర్భంగా బీటీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం టేకు మంచాలను అందజేశారు.ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు తమ ఫౌండేషన్ తరఫున ఎల్లప్పుడూ కళ్యాణ కానుకలు,అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ అండగా నిలుస్తామని తెలిపారు.పేద కుటుంబాలకు తోడ్పాటు అందించడం సంతృప్తినిస్తుందని పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్రమంలో ఫౌండేషన్ సేవా ప్రతినిధులు రొండ్ల కరుణాకర్‌రెడ్డి,ఏనుగుల నవీన్,గొట్టిముక్కల శేఖర్,కట్ట సాయికిరణ్,తోట ఆగయ్య,పైడిపాల సతీష్,సిరిపురం లింగారెడ్డి,బత్తుల ఎల్లయ్య,రాగటి లక్ష్మణ్,దామెర ఆనంద్,దామెర రాజయ్య,సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఐఆర్‌సీఎస్ సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలి

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త: 8

జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్) సేవా కార్యక్రమాలను ఒక ప్రణాళిక ప్రకారం మరింత విస్తృతంగా చేపట్టాలని సొసైటీ అధ్యక్షురాలు, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో ఐఆర్‌సీఎస్ మేనేజింగ్ కమిటీ సభ్యులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నూతన బ్లడ్ బ్యాంక్, ఐఆర్‌సీఎస్ కార్యాలయ ఏర్పాటు పనులను త్వరగా పూర్తి చేయాలని, సభ్యత్వ నమోదును మరింత పెంచాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా చైర్మన్ గూడూరి రవీందర్, వైస్ చైర్మన్ ప్రయాగరావు వేణుకుమార్, కార్యదర్శి సీహెచ్. సంతోష్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పీవీ సంజీవరెడ్డి, సలహాదారు ఈవీ శ్రీనివాసరావు, కోశాధికారి చంద్రగిరి శ్రీధర్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

పల్లెల ప్రగతే లక్ష్యం గ్రామాల అభివృద్ధే ధ్యేయం

నూతన పంచాయతీల భవనాల నిర్మాణానికి భూమిపూజ.

.గ్రామాల మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రత్యేక చొర

బీర్‌పూర్, ప్రభాతవార్త



:పల్లెల ప్రగతితోనే నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి సాధ్యమనే లక్ష్యంతో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, విద్య, వైద్యం, యువతకు ఉపాధి అవకాశాల మెరుగుదలకు కృషి చేస్తూ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్నారు. ఇందులో భాగంగా బీర్‌పూర్ మండలంలోని చిన్న కొల్వాయి, కందేనకుంట గ్రామాల్లో రూ.20 లక్షల చొప్పున మొత్తం రూ.40 లక్షల నిధులతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవనాలకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తోందని తెలిపారు. బీర్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జగిత్యాల నియోజకవర్గానికి అధిక సంఖ్యలో పల్లె దవాఖానాలు మంజూరు చేయించామని తెలిపారు. జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నూతన కోర్సుల ప్రవేశంతో విద్యార్థినులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని, అడ్వాన్స్‌డ్ టెక్నికల్ సెంటర్ (ఏటీసీ) ద్వారా యువత సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకొని ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు.రోళ్లవాగు ప్రాజెక్టు పనులు దాదాపు 95 శాతం పూర్తయ్యాయని, అటవీ శాఖ అనుమతుల కారణంగా మిగిలిన పనుల్లో జాప్యం జరుగుతోందని ఎమ్మెల్యే వివరించారు. అటవీ శాఖకు ప్రత్యామ్నాయంగా రెవెన్యూ భూమిని బదలాయించే ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలోనే అనుమతులు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రాజెక్టును పూర్తి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అలాగే గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపడేందుకు సర్పంచులు, ప్రజాప్రతినిధులు మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తొడసం గంగవ్వ, ఇస్రు, నర్సయ్య, ఎంపీడీవో భీమేష్, ఎంపీఓ మధు, కేడీసీసీ జిల్లా డైరెక్టర్ ముప్పాల రామచంద్రరావు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు హర్షకోట రాజగోపాల్ రావు, పీఏసీఎస్ చైర్మన్ నవీన్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారపాక రమేష్, పలువురు సర్పంచులు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భక్తి భావంతోనే గ్రామాల అభివృద్ధి..

శ్రీ కోదండ రామాలయ నూతన చైర్మన్, కార్యవర్గ సభ్యులను

అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్!

బీర్ పూర్ ప్రభాత వార్త



.జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామంలోని శ్రీ కోదండ రామాలయం నూతన కార్యవర్గ సభ్యులు, గ్రామ గౌడ సంఘం ప్రతినిధులు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ని వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలయ చైర్మన్ గుండ సురేష్, వైస్ చైర్మన్ శ్రీరాముల మురళి, అర్చకులు, గౌడ సంఘం అధ్యక్షులు పెద్దగౌడ్, పొన్నం లక్ష్మణ్ తదితరులు ఎమ్మెల్యే కి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆలయ కార్యవర్గ సభ్యులకు, గౌడ సంఘం నాయకులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అభినందనలు తెలిపారు. ఆలయాభివృద్ధికి, గ్రామస్థులందరినీ సమన్వయం చేసుకుంటూ ఆధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. జగిత్యాల నియోజకవర్గంలో అన్ని వర్గాల సంక్షేమంతో పాటు, దేవాలయాల అభివృద్ధికి తగిన నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంగుల లక్ష్మణ్, పీఏసీఎస్ చైర్మన్ నవీన్ రావు, వార్డు సభ్యులు నరేష్, గంగన్న, శ్రీనివాస్ మరియు నాయకులు ముక్క వెంకటేష్ యాదవ్, శ్రీనివాసరావు, రామకిస్తూ, గంగాధర్, రామచంద్రం గౌడ్, మహేందర్ రావు, సతీష్, నర్సయ్య, మల్లయ్య, పూజారి లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భూముల రీసర్వే ప్రక్రియలో వేగం పెంచాలి

రీ సర్వే లో నాణ్యత, పారదర్శకత కు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ కచ్చితంగా నమోదు చేయాలి

రీ సర్వే లో ఎలాంటి పొరపాట్లు లేకుండా చేయాలి లేని యెడల కఠిన చర్యలు తప్పవు

రీ సర్వే ప్రతి దశలో నిశితంగా పరిశీలించి డిసెంబర్ మొదటి వారంలోగా పూర్తి చేయాలి

మండల సర్వే బృందాల్లోని అధికారులు సమన్వయం తో పని చేయాలి

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో చేపట్టిన భూముల రీసర్వే ప్రక్రియను మరింత వేగవంతము గా, పకడ్బందీగా పూర్తి పారదర్శకతతో,నిర్దేశిత గడువులోగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ఆర్డీవోలు, మండల తహశీల్దార్లు, భూ సర్వే శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ రీసర్వే పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రీసర్వే చేపట్టాల్సిన మొత్తం భూమి విస్తీర్ణం ఎన్ని ఎకరాలు ఉంది, ఇప్పటివరకు ఎన్ని ఎకరాల్లో రీసర్వే ప్రక్రియ పూర్తి చేశారు, ఇంకా ఎన్ని ఎకరాల్లో సర్వే నిర్వహించాల్సి ఉందనే వివరాలను మండలాల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండలంలో ఇప్పటివరకు సాధించిన పురోగతి, మిగిలి ఉన్న సర్వే పనులు, వాటిని పూర్తి చేసేందుకు తీసుకుంటున్న చర్యలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూముల రీసర్వే ప్రక్రియను ప్రాధాన్యతగా తీసుకొని క్షేత్రస్థాయిలో పనుల వేగం పెంచాలని సూచించారు. రీసర్వేకు సంబంధించి ప్రతి మండలానికి నిర్దేశించిన లక్ష్యాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. సర్వే పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా అవసరమైన సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు.జిల్లాలో నిర్వహించే భూరి సర్వే ప్రక్రియలో కచ్చితంగా కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పనులను త్వరితగతిన డిసెంబర్ మొదటి వారంలోగా ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పూర్తిచేయాలని ఆదేశించారు.రీసర్వే ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని, అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ఆర్డీవోలు, మండల తహశీల్దార్లు, భూ సర్వే శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. మండలాల వారీగా సర్వే పూర్తయిన విస్తీర్ణం, ఇంకా పెండింగ్‌లో ఉన్న భూముల వివరాలను ప్రతి రోజు ఎప్పటికప్పుడు సమీక్షించాలని, క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఎదురైతే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. నిర్దేశిత గడువులోగా జిల్లాలో రీసర్వే ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని, లేనియెడల కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. ప్రసూనాంబ, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, మెట్‌పల్లి ఆర్డీవో నరసింహారావు, భూ సర్వే శాఖ ఏడీ, మండల తహశీల్దార్లు (ఎంఆర్ఓలు), సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



ఎస్. కే. ఎన్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ.

జగిత్యాల టౌన,ప్రభాత వార్త..



జగిత్యాల ఎస్. కే. ఎన్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యార్థులకు గురువారం ఏక రూప దుస్తుల ప్రిన్సిపల్ దాసరి నాగభూషణం మరియు అధ్యాపకులు బి. శ్రీహరి, విజేందర్ రావు అందజేసారు.ఈ ఏకరూప దుస్తులు ధరించడం వలన విద్యార్థులలో ఎక్కువ, తక్కువ, ధనిక, పేద అనే భేదాభిప్రాయాలు రాకుండా, సమానతాభావంతో ఉండటానికి ఇది ఎంతగానో దోహదం చేస్తుంది అని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఆయిల్నేని తిరుపతిరావు తల్లి విజయలక్ష్మ అనారోగ్యంతో మరణించగా, జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.వారి వెంట పీఏసీఎస్ చైర్మన్ కొలుగోరి దామోదర్ రావు,మాజీ ఏఎంసీ చైర్మన్ నక్కల రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గంగారాం,నాయకులు సదానందం,ఆనంద్ రావు,భాస్కరరావు తదితరులు ఉన్నారు.

మండల టాపర్ అభినయ శ్రీకి రూ. 10 వేల ప్రోత్సాహక బహుమతి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



హుజురాబాద్ స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో గత ఏడాది పదో తరగతి ఫలితాల్లో మండల ప్రథమ స్థానం సాధించిన కళ్లెపు అభినయ శ్రీకి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ తరపున రూ. 10,000 చెక్కును అందజేశారు. మండల విద్యాధికారి (ఎంఈఓ) విడపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంస్థ డివిజనల్ మేనేజర్ సతీష్ కుమార్, హుజురాబాద్ బ్రాంచ్ మేనేజర్ రాజేష్ ఖన్నా ఈ చెక్కును విద్యార్థిని తల్లిదండ్రులైన క్రాంతి కుమార్, రజిని దంపతులకు అప్పగించారు.ఈ సందర్భంగా ఎంఈఓ విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ... అభినవ శ్రీని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహిస్తూ నగదు బహుమతులు అందిస్తున్న శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ యాజమాన్యాన్ని ఆయన కొనియాడారు. 202526 విద్యా సంవత్సరానికి గాను వివిధ స్థాయిల్లో ప్రభుత్వ బడుల విద్యార్థులకు క్యాష్ అవార్డులు అందించామని డివిజనల్ మేనేజర్ సతీష్ కుమార్ తెలిపారు. వచ్చే 202627 విద్యా సంవత్సరంలోనూ ఈ ప్రోత్సాహకాలు కొనసాగుతాయని, హుజురాబాద్ విద్యార్థులు జిల్లా స్థాయి బహుమతులు సాధించాలని బ్రాంచ్ మేనేజర్ రాజేష్ ఖన్నా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం గంకిడి సమ్మిరెడ్డి, పాఠశాల ఇంచార్జీ హెచ్ఎం భవాని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల ను ప్రారంభించిన మేయర్

21 లక్షల సీఎస్ఆర్ నిధులతో మూడు పాఠశాలల్లో మాడ్రన్ మరుగుదొడ్ల నిర్మాణం.

.. త్వరలోనే కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పదో తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ.

మేయర్ కొలగాని శ్రీనివాస్.

కరీంనగర్,ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించామని కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా గురువారం మేయర్ కొలగాని శ్రీనివాస్,విలీన గ్రామాల డివిజన్ల లో పర్యటించారు. కొత్తపల్లి, మల్కాపూర్, చింతకుంట ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. సీఎస్ఆర్ మలయప్ప పౌండేషన్ కు చెందిన మొత్తం 21 లక్షల నిధులతో మూడు పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థు సౌకర్యార్థం మరుగు దొడ్లను నిర్మాణం చేశారు. ఇందులో భాగంగా మొదటగా మల్కాపూర్ పాఠశాలలో 7 లక్షలతో నిర్మాణం చేసిన మాడ్రన్ మరుగుదొడ్లను మేయర్ కొలగాని శ్రీనివాస్, కార్పోరేటర్ కాంతాల జగన్ రెడ్డి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు తో కలిసి ప్రారంభం చేశారు.అనంతరం పాఠశాలలో విద్యార్థులకు ఇగ్లీష్ డిక్షనరీ లను మేయర్, డిప్యూటీ మేయర్లు తన చేతుల మీదుగా అందజేశారు. చింతకుంట శాంతి నగర్ పాఠశాలలో కార్పోరేటర్ విప్పల సాయి జ్యోతితో కలిసి మరుగు దొడ్లను ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో నగరంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నట్లు పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా సీఎస్ఆర్ మలయప్ప పౌండేషన్ నిధులను కేటాయించి చక్కటి మరుగు దొడ్లను నిర్మాణం చేసి ప్రారంభించడం దరిగిందని ఇప్పటికే నగరపాలక సంస్థ ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునీకరణ పనులు చేపట్టి విద్యార్థులకు వసతి సౌకర్యాలు కల్పించామని. స్మార్ట్ సిటీ నిధులతో నగరంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అధునిక విద్యాబోధన నేపథ్యంలో ఈ క్లాస్ రూంలు, కంప్యూటర్లు ఏర్పాటు చేశామన్నారు. పలు పాఠశాలలను అధునీకరించి.. ఫర్నిచర్, మరుగు దొడ్లను తదితర మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. గతంలో మాదిరిగానే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో పదో తరగతి విద్యార్థులకు త్వరలోనే సైకిళ్లను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు సౌకర్యాలను వసతులను సద్వినియోగం చేసుకుని చక్కటి విద్యాభోదనతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మేయర్ కోరారు. వచ్చే పదో తరగతి పరిక్షల్లో మంచి జీపిఏలు సాధించి కరీంనగర్ ను రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నిలపాలని మేయర్ ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ బండ రమణారెడ్డి,గాజా రమ శివరాం, బీజేపీ నాయకులు హరిష్, శివకుమార్, సత్యనారాయణ రెడ్డి, కొమురయ్య, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయం అభివృద్ధి ముసుగులో ప్రకృతి విధ్వంసం

.శాతవాహన యూనివర్సిటీలోచెట్లను నరికి మట్టిని కొల్లగొట్టి అడవిగా మార్చే ప్రయత్నం

.నెమళ్ల కిలకిలలు వినిపించాల్సిన చోట యంత్రాల మోతలా కుందేళ్లు, పక్షుల ప్రాణాలతో చెలగాటమాడే అధికారం ఎవరిచ్చారు

.మట్టి అక్రమ తవ్వకాలలోవందలాది చెట్ల నరికివేతకు వెనుక ఎవరున్నారు

.శాతవాహన యూనివర్సిటీలో అక్రమంగా మట్టి తరలింపు వందలాది చెట్లు నరికివేతపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్.

కొత్తపల్లి ,ప్రభాతవార్త



కరీంనగర్నగరంలోని శాతవాహన యూనివర్సిటీలో అభివృద్ధి పనుల పేరుతో జరుగుతున్న మట్టి అక్రమ తవ్వకాలు, వందలాది చెట్ల నరికివేత, వన్యప్రాణుల సహజ ఆవాసాల విధ్వంసంపై తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యను అందించాల్సిన విశ్వవిద్యాలయంలో ప్రకృతి విధ్వంసానికి వేదికగా మారడం అత్యంత దురదృష్టకరమని ఆయన మండిపడ్డారు.యూనివర్సిటీ ప్రాంగణంలో 10 అడుగులకు పైగా లోతుతో మట్టిని తవ్వుతూ దాదాపు 500.కు పైగా చెట్లను వేర్లతో సహా తొలగించి ప్రకృతి సంపదను ధ్వంసం చేయడానికి వారికి అనుమతులు ఎవరు ఇచ్చారు.చెట్లను నరికివేయడమే కాదు వాటిని అక్రమంగా విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు దీనిని తీవ్రంగా పరిగణించాలి నరికివేసిన కలప చెట్లతో వచ్చిన విలువ మరియు మట్టి తరలింపు ద్వార వచ్చిన డబ్బులు ఎవరి జేబులోకి పోయినాయో వాటిని సొమ్ము చేసుకోవడంలో ఎవరి పాత్ర ఉందో సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉంది.అభివృద్ధి అంటే భవనాలు నిర్మించడం మాత్రమే కాదు. ప్రకృతిని కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడం కూడా అభివృద్ధిలో భాగమేనని స్పష్టం చేశారు. యూనివర్సిటీ ప్రాంగణంలో నెమళ్లు, కుందేళ్లు, వివిధ రకాల పక్షులు, ఇతర వన్యప్రాణులకు ఆవాసంగా ఉన్న పచ్చదనాన్ని ధ్వంసం చేయడం వల్ల జీవవైవిధ్యానికి తీవ్ర ముప్పు ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.యూనివర్సిటీ అంటే విద్యార్థులకు జ్ఞానాన్ని అందించే దేవాలయమే కానీ ప్రకృతిని నాశనం చేసే వికృతి చేష్టలకు వేదిక కాదు. విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై పాఠాలు చెప్పే విశ్వవిద్యాలయంలోనే చెట్లను నరికివేయడం, వన్యప్రాణుల ఆవాసాలను ధ్వంసం చేయడం పాలకులకు అలవాటు మారిందని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణ, కేసుల దర్యాప్తు వేగవంతంపై పోలీస్ కమీ షనర్ దిశానిర్దేశం

పోలీసు కమిషనర్ గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త





:కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అక్టోబర్2026 నెలకు సంబంధించిన నేర సమీక్షా సమావేశం (క్రైమ్ రివ్యూ మీటింగ్) గురువారం జరిగింది. కమిషనరేట్ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో శాంతిభద్రతల పరిరక్షణ, పెండింగ్ కేసుల పురోగతి, రాబోయే పండుగల బందోబస్తుపై పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సమగ్రంగా సమీక్షి ంచారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, పోక్సో , ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న యూఐ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేశారు. నూతన నేర న్యాయ చట్టాల అమలు, ఆన్లైన్ ఎఫ్ఐఆర్లు, ఈసమ్మన్స్, ఈసాక్ష ్య అప్లికేషన్ల వినియోగం, సీసీటీఎన్ఎస్ (2.0) వ్యవస్థ పనితీరును సమీక్షి ంచారు.పెరుగుతున్న సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని, బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని సూచించారు. పోయిన మొబైల్ ఫోన్లను ఖిసీఈఐఆర్ పోర్టల్ఖి ద్వారా గుర్తించి రికవరీ చేసే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. గంజాయి, డ్రగ్స్, పీడీఎస్ బియ్యం, ఇసుక అక్రమ రవాణాతో పాటు జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. ప్రజావాణి, ఆన్లైన్ పిటిషన్ల సమస్యలను సకాలంలో పరిష్కరించి పారదర్శక పోలీసింగ్ అందించాలని, డయల్ 100/112 కాల్స్పై సిబ్బంది వెంటనే స్పందించాలని సూచించారు.అనంతరం ఆస్తి సంబంధిత నేరాలు, సంచలనాత్మక కేసులను ఛేదించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు పోలీస్ అధికారులు, సిబ్బందికి కమిషనర్ ప్రశంసా పత్రాలు, రివార్డులు అందజేసి అభినందించారు. ఈ సమావేశంలో ఏసీపీలు జి.శ్రీనివాస్, వెంకటస్వామి, యాదగిరి స్వామి, విజయకుమార్, స్వామి, శ్రీనివాస్, మాధవి, వాసాల సతీష్, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్హెచ్ఓలు, ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన కేంద్రమంత్రి



. కరీంనగర్,ప్రభాతవార్త :

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కామినేని మధుసూదన్ సతీమణి సరిత మృతి పట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంతాపం తెలిపారు.గురువారం వావిలాలపల్లిలోని ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయనతో పాటు కార్పోరేటర్లు ఒంటెల సత్యనారాయణ రెడ్డి, బండారి వేణు,హమ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ధనపురి సాగర్ తదితరులు ఉన్నారు.

న్యాయ విద్యార్థులు సమాజానికి సేవ చేయాలి

బార్ కౌన్సిల్ సభ్యులు అడ్వకేట్ జీ కిరణ్ కుమార్.



కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:

కిమ్స్ కాలేజ్ ఆఫ్ లా కరీంనగర్ లో నిర్వహించిన ఓరియంటేషన్ డే కార్యక్రమ విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు,కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. న్యాయ విద్యార్థులు విద్యా కాలాన్ని సద్వినియోగం చేసుకొని న్యాయ రంగంలో ఉన్న విస్తృత అవకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు.పుస్తక జ్ఞానంతో పాటు ప్రాక్టికల్ పరిజ్ఞానం, క్రమశిక్షణ,నైతిక విలువలను రూపొందించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కిమ్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.పెరియాల రవీంద్రరావు మాట్లాడుతూ.. విద్యార్థులకు న్యాయమైన విద్యతోపాటు ఉత్తమ అవకాశాలను అందించడమే కిమ్స్ విద్యాసంస్థల లక్ష ్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కిమ్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ సాకేత్ రామారావు, ప్రిన్సిపల్ నవీన్ కుమార్, అధ్యాపకులు వెంకటస్వామి,కొమురయ్య,కిషన్,వంశీకృష్ణ,కీర్తి మరియు చారి పాల్గొన్నారు.

రైతులకు ఖేతి బచావో అభియాన్ అవగాహన

చిగురుమామిడి, ప్రభాత వార్త

:చిగురుమామిడి మండల కేంద్రం లోని రైతువేదిక లో గురువారం ఖేతి బచావో అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కేవీకే శాస్త్రవేత్త (అగ్రానమీ) కెవిజయ్ కుమార్ రైతులకు నేల ఆరోగ్యం, సమతుల్య ఎరువుల వినియోగం, పంటల మార్పిడి, పర్యావరణహిత వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. నూనె గింజల పంటలైన వేరుశనగ పొద్దుతిరుగుడు యాజమాన్య పద్ధతులు సస్య రక్షణ చర్యల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ నూనె గింజల సాగు పెంచడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగా విత్తనాల పంపిణీ చేస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం రైతులకు పొద్దుతిరుగుడు విత్తనాలు పంపిణీ చేశారు. ఏ డీ ఏ, ఎన్ శ్రీధర్, మండల వ్యవసాయ అధికారి పున్నం చందర్ మాట్లాడుతూ సబ్సిడీ పైన జీవన ఎరువులు ట్రైకోడెర్మా వేపనూనె లు అందుబాటులో ఉన్నాయని తెలిపి ట్రైకోడెర్మా వినియోగం, తయారీ విధానం, విత్తన శుద్ధి, నేల ద్వారా వ్యాపించే శిలీంధ్ర తెగుళ్ల నివారణలో దాని ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు ఆకవరం భవాని, కాటం సంపత్ రెడ్డి, జంగా శిరీష, పాక్స్ డైరెక్టర్స్ బెజ్జంకి భాగ్య, శ్రీరామోజు రాజ్ కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారులు ఖలీల్, సతీష్, రాకేష్, సౌమ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

లోన్ చెల్లించడంలో అలసత్వం చేయనివ్వకండి.

. మెప్మా పీడీ స్వరూప రాణి

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:

సంఘాల సభ్యులు లోన్ తీసుకొని చెల్లించకుండా ఉంటున్నారని, అటువంటి సంఘాలలోని సభ్యులతో సమావేశం నిర్వహించి లోన్ చెల్లించే విధంగా చూడాలని మెప్మా పీడీ స్వరూప రాణి అన్నారు. గురువారం మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించే సంఘాల ఏర్పాటు, సంఘాలకు అందించే లోన్ లపై ఓబిలతో సమీక్ష సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా పిడి స్వరూప రాణి, కమిషనర్ మల్లికార్జున స్వామి, డిఎంసి శ్రీవాణి, ఇన్చార్జి టిఎంసి మల్లీశ్వరిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పిడి స్వరూప రాణి మాట్లాడుతూ సంఘాలలో ఉన్న సభ్యులందరికీ లోన్లు విధిగా అందిస్తూ తీసుకున్న లోన్ ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా చేయించాలన్నారు. వీధి వ్యాపారుల పథకానికి సంబంధించిన దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయలని స్వరూప రాణి ఆదేశించారు. పిల్లల యూనిఫాం పంపిణీకి



సంబంధించిన పనులను పూర్తి చేయాలని, ఓబిలు ఆర్పిల పనితీరును సమాఖ్య సమావేశంలో సమీక్షి ంచాలని స్వరూప రాణి ఓబిలను ఆదేశించారు. సంఘం వివరాలను పరిశీలించి పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలన్నారు. ఆర్పిలకు సరైన సూచనలు ఇచ్చి పనుల పురోగతిని సాధించాలన్నారు. వీధి వ్యాపారుల లోన్ చెల్లించని వివరాలను పరిశీలించి వాటిపై బ్యాంకర్లతో కలిసి చర్యలు తీసుకోవాలని అధికారులకు పిడి స్వరూపరాణి సూచించారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి మేనేజర్ రాజేందర్, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు కవిత, కార్యదర్శి జ్యోతి, సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజులతో పాటు ఓబీలు పలువురు పాల్గొన్నారు.

జమ్మికుంట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి.

.ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపాలి

మండల సమీక్ష సమావేశంలో అధికారులను కోరిన అంకుశపూర్ సర్పంచ్ కవిడే కుమారస్వామి

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు కల్పించాలని అంకుశపూర్ గ్రామ సర్పంచ్ కవిడే కుమారస్వామి అధికారులను కోరారు. జమ్మికుంట మండల స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కరువు పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అండగా నిలిచి ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 125 రోజుల ఉపాధి హామీ పనిదినాలను ప్రతి కుటుంబం పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, అదనంగా మే నెల వరకు మరో 100 రోజుల పని కల్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.గత సమావేశంలో అంకుశపూర్



నుంచి మడిపల్లి వరకు 30 అడుగుల రహదారి నిర్మాణం, రోడ్డుపై గుంతల పూడ్చివేత, ప్రమాదకరమైన మూలమలుపు వద్ద స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు, కల్వర్టు నిర్మాణం చేపట్టాలని కోరినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.గత సమావేశం నుంచి ప్రస్తుత సమావేశం వరకు 45 రోజులు గడిచినా ఎన్ని సమస్యలు పరిష్కరించారో అధికారులు స్పష్టంగా తెలియజేయాలని డిమాండ్ చేశారు. కేవలం సమావేశాలు నిర్వహించి తూతూ మంత్రంగా ముగించకుండా, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటికి సకాలంలో పరిష్కారం చూపాలని ఆయన అధికారులను కోరారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన కోరపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు..



.జమ్మికుంట టౌన్ ప్రభాత వార్త;

ఈనె 11న కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి కీబీనీ ఎస్ జి ఎఫ్ యు17 సంవత్సరాల బాల బాలికలు సెలెక్షన్ లు జరిగాయి. ఈ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు కోరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. పదవ తరగతి విద్యార్థి ఇంజం రీతిక,9వ తరగతి విద్యార్థి గుడ్ల వైష్ణవిఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేతిరి శ్రీనివాస్ రెడ్డి, వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు జిట్టబోయిన శ్రీను తెలిపారు. ఈ పోటీలు ఈనెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు మహబూబ్ నగర్ జిల్లా భగీరథ కాలని మహబూబ్ నగర్ లో జరుగనున్నాయనీ తెలిపారు. విద్యార్థుల ఎంపిక పట్ల జమ్మికుంట మండల ఎంఈఓ మంథని హేమలత ,ఉపాధ్యాయని ,ఉపాధ్యాయులు,అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ రజిత, గ్రామ సర్పంచ్ మధుసూదన్, ఉప సర్పంచ్ రాజు యాదవ్ ,గ్రామ యువకులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి

ఆర్డీఓ జల కుమారి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఎల్‌నినో ప్రభావం కారణంగా భవిష్యత్తులో తాగునీటి కొరతతో పాటు పలు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని, దీనిపై అధికారులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలని హుజురాబాద్ ఆర్డీఓ నాయక్ వాడి జల కుమారి అన్నారు. గురువారం హుజురాబాద్ ఐకేపీ సమావేశ మందిరంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాబోయే కాలంలో ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి సరఫరాకు, ఇతర పనులకు ఇబ్బంది లేకుండా చూడాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గ్రామాల్లో భూగర్భ జలాలు పెంచేందుకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, నీటిని పొదుపుగా వాడేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. మోలిక సదుపాయాలన్నీ పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలని, వాటి ప్రస్తుత స్థితిగతులను అంచనా వేసి అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో తూర్పాటి సునీత, తహశీల్దార్ జక్కని నరేందర్, మండలంలోని సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రైవేటు ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

డీఎంహెచ్ఓ రాజగోపాల్ రావు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త



:కొత్తగా ప్రైవేటు ఆసుపత్రులు ప్రారంభించాలనుకునే వారు ముందస్తుగానే తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రాజగోపాల రావు స్పష్టం చేశారు. గురువారం హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫ్యామిలీ వెల్ఫేర్, ఎన్‌సీడీ, ఆరోగ్యశ్రీ యూనిట్లతో పాటు వివిధ విభాగాల రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ... మధుమేహం, బీపీ రోగులకు టాబ్లెట్లు తప్పనిసరిగా సరఫరా చేయాలని, ఇన్సులిన్ నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. 14 ఏళ్ల నిండిన బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఇవ్వాలన్నారు. రిజిస్ట్రేషన్ లేకుండా ఏ ప్రైవేటు ఆసుపత్రి నడపరాదని, గడువు ముగిసిన వారు వెంటనే రెన్యువల్ చేయించుకోవాలని హెచ్చరించారు. స్కానింగ్ సెంటర్లలో అర్హత కలిగిన రేడియాలజిస్టులు, డయాగ్నస్టిక్ సెంటర్లలో పాథాలజిస్టులు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ ఎల్. కృష్ణ ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ ప్రసాద్, డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 16 లోపు అభ్యంతరాలు తెలపాలి.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని రెడ్డి పల్లి పంచాయతీ పరిధిలోని కొత్తపల్లి గ్రామ అంగన్వాడి టీచర్ పోస్టుకు సంబంధించి అర్హుల అనరుల జాబితాను ప్రకటించినట్లు హుజురాబాద్ సిడిపిఓ ప్రవళిక గురువారం తెలిపారు. అంతేకాకుండా ఈ జాబితాను సంబంధిత గ్రామపంచాయతీ కార్యాలయంలో నోటీసు బోర్డు పై అతికించడంతోపాటు దండోరా వేయించాలని ఆదేశించింది. అనరుల జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఈనెల 16 సాయంత్రం లోగా హుజురాబాద్ సిడిపిఓ కార్యాలయంలో సమర్పించుకోవాలని సూచించినట్లు గ్రామ సర్పంచ్ కర్ర విజయ భగవాన్ రెడ్డి, కార్యదర్శి ముద్దమల్ల ప్రదీప్ లు వివరించారు.

హుజూరాబాద్ వార్త

తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

...జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన గండి చంద్రమోహన్ గౌడ్ తాటి చెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు. రోజువారీ కుల వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి కల్లు గీసిన అనంతరం కిందకు దిగుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గాయపడిన చంద్రమోహన్ గౌడ్‌ను వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.విషయం తెలుసుకున్న సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు

బాల్య వివాహాలు చట్టరిత్య నేరం.

..జమ్మికుంట టౌన్ ప్రభాత వార్త



:బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని కరీంనగర్ కమ్యూనిటీ సోషల్ వర్కర్ గాజంగి వీరస్వామి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని జెడ్పిహెచ్ ఎస్ గర్ల్స్ హై స్కూల్ లో గురువారం సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ ఎస్ ఆర్ డి ఆధ్వర్యంలో వంద రోజుల యాక్షన్ ప్లాన్ లో బాగంగా కరీంనగర్ కమ్యూనిటీ సోషల్ వర్కర్ గాజంగి వీరస్వామి (వీరన్న) బాలల హక్కుల గురించి,బాల్యవివాహాల చట్టం 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి 21 సంవత్సరాల లోపు అబ్బాయికి పెళ్లి చేయడం నేరం అని అలా చేసిన వారికి ఈ చట్టం ప్రకారం రెండు సంవత్సరాల జైలు శిక్ష ఒక లక్ష రూపాయలు జరిమానా విధించబడుననీ తెలిపారు.ఇందులో భాగంగా పెళ్లి చేసిన వారు పెళ్లికి మద్దతు ఇచ్చిన వారు పెళ్లిలో పాల్గొన్న వాళ్లు శిక్షార్హులనీ తెలిపారు. బాలల అపహరణ బాల కార్మికుల నిరోధక చట్టం 1986 ప్రకారం 14 సంవత్సరాల పిల్లలు బడిలో ఉండాలనీ బడి బయట పని చేయరాదనీ, ఎవరైతే పిల్లల్ని పనిలో పెట్టుకుంటే మూడేళ్ల జైలు శిక్ష 50 వేల జరిమాన విధించబడుతుందనీ తెలిపారు. పిల్లలతో బాల్య వివాహాల మీద ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సతీష్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం.

. ఇల్లందకుంట, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలోని గడ్డివానిపల్లి గ్రామంలోని అంగన్వాడి టీచర్ పోస్టుకు సంబంధించి అర్హులు, అనర్హుల జాబితాను విడుదల చేసినట్లు హుజురాబాద్ ప్రాజెక్ట్ సిడిపిఓ ప్రవళిక గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గడ్డివానిపల్లిలో 8 మంది అప్లికేషన్ చేసుకోవడం జరిగిందని, ఈ జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయం నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని ప్రవళిక సూచించారు. అభ్యంతరాలు ఉన్న అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో ఈ నెల 16వ తేదీన సాయంత్రం 5:00 లోపు హుజురాబాద్ లోని ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ కార్యాలయంలో సమర్పించాలని కోరారు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరాలను స్వీకరించబోమని సిడిపిఓ ప్రవళిక స్పష్టం చేశారు. అభ్యర్థుల జాబితా ప్రజల సందర్శనార్థం మండల తాసిల్దార్, మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో అందజేసినట్లు తెలిపారు.

జూలపల్లి మండల సర్వసభ్య సమావేశం ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణారావు



జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో పద్మజ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు మాట్లాడుతూ రైతు బాగుంటేనే గ్రామాలు బాగుంటాయని నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి పంటలు వేయాలన్నారు. వ్యవసాయానికి విద్యుత్తు సమస్య లేవని,జూలపల్లి లో డబుల్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామన్నారు.అలాగే ప్రత్యామ్నాయ పంటలుగా ఆరుతడి పంటలు వేసుకోవాలని,వరి పంట ఒక ఎకరం నీటితో మూడు ఎకరాల మొక్కజొన్న పంట పండుతుందన్నారు.రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే వేసవిలో ఎల్‌నినో ప్రభావం ఉండడంతో,చెరువుల,కుంటల తూములు మూసివేయాలని, భూగర్భ జలాలు కాపాడుకోవాలని, గ్రామాలలో తాగునీటి సౌకర్యాలను కల్పించాలని, సర్పంచులకు అధికారులకు సూచించారు.అలాగే అబ్బాపూర్ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అబ్బాపూర్ గ్రామమును పెద్దపల్లి నియోజకవర్గంలో కలపాలని నిధుల విషయంలో సందిగ్ధత,సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు.కోనరావుపేట సర్పంచ్ నల్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, మిషన్ భగీరథ నీరు ఎస్సీ కాలానికి అందడం లేదని,అలాగే కోనరావుపేట కు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు.అలాగే పెద్దాపూర్ సర్పంచ్ తొగరు శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో ప్రధాన రహదారి రోడ్డుకిరువైపులా డ్రైనేజీ సమస్య ఉందని,పెద్దాపూర్ మోడల్ స్కూల్ కు వీధి దీపాల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని కోరారు.తేలుకుంట సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ కళాశాలకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. బాలరాజ్ పల్లి సర్పంచ్ కుంటూరి అంజమ్మ మాట్లాడుతూ గ్రామపంచాయతీ భవనానికి ప్రహరీ గోడ నిర్మించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జిల్లా వ్యవసాయ అధికారి బత్తిని శ్రీనివాస్,ఎంపీడీవో పద్మజ,ఎంపీఓ శేషయ్య సూరి,తహసిల్దార్ దత్తు ప్రసాద్ రావు,మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి,విద్యుత్ శాఖ ఏఈ హరీష్,మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష,నీటిపారుదల శాఖ డి ఈ,ఏఈ అమర్,రోడ్డు భవనాల శాఖ ఏఈ అన్వేష్,అటవీ శాఖ అధికారి పవన్ కుమార్,ఎంఈఓ లక్ష్మణ్,ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి,ఏపీవో సదానందం,పిఎసిఎస్ చైర్మన్ లోక జలపతి రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రిజర్వాయర్ అసంపూర్తి పనులు పూర్తి చేయాలి

మాజీ ఐ డి సి చైర్మన్ బిఆర్ఎస్ నాయకులు ఈద శంకర్ రెడ్డి



కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవార్త. మండలంలోని లక్ష్మీపురం గ్రామపంచాయతీ పరిధి రాయపేట రిజర్వాయర్ అసంపూర్తిగా ఉన్న పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిచేయాలని మాజీ ఐడీసీ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఈద శంకర్ రెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామ పరిధిలో గల రాయపేట రిజర్వాయర్లు బిఆర్ఎస్ నాయకులతో కలిసి గురువారం ఈద శంకర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం చివరి ఆయకట్టు ప్రాంతం కావడంతో ఈ ప్రాంత ప్రజలకు ఎస్సారెస్పీ సాగునీరు అందక ఇబ్బంది పడుతున్న సందర్భంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఐడి సి చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించాలని సంకల్పంతో అప్పటి ప్రభుత్వంలో కెసిఆర్, హరీష్ రావు సహాయ సహకారాలతో రాయపేట రిజర్వాయర్ కోసం 22 కోట్లు మంజూరు చేయించాను అన్నారు. గంగారంలో హుస్సేన్ మియా వాగు నుండి రాయపేట రిజర్వాయర్ కు పైప్ లైన్ ద్వారా నీరు నింపి అట్టి నీటిని 21 చెరువుల కుంటలకు అందించామన్నారు లక్ష్మీపురం, గంగారం, పెద్దంపేట, కాల్వ శ్రీరాంపూర్ గ్రామాలలోని చెరువుల కుంటలకు ఇప్పటికీ ఎల్ నీ ఓ ఉన్నా కూడా చెరువులు కుంటలు కళకళలాడుతున్నాయి అంటే రాయపేట రిజర్వాయర్ కారణమే అన్నారు. 11 కోట్ల వరకే పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగతా ఏడు కోట్ల రూపాయలు మిగిలి ఉన్నవని, ప్రస్తుత ప్రభుత్వం 7 కోట్ల మిగులు నిధులతో పనులు చేపట్టాలి అన్నారు. ప్రస్తుతం ఆ పనులు కూడా నిలిచిపో యాయని ప్రభుత్వం ఈ పనులు చేపట్టి రిజర్వాయర్ ను మరింత అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. 20 గ్రామాలకు సాగునీరు అందించే ఈ రిజర్వాయర్ తో రైతుల పంటలకు, మత్స్యకారులకు, పశువుల కు ఎంతో ఉపయోగ కరంగా ఉందని భూగర్భ జలాలు పెరిగి బావుళ్లల్లో నీటి నిలువలు కూడా ఉన్నాయని ప్రభుత్వం ఈ ప్రాజెక్టు మరింత అభివృద్ధి చేసేందుకు దృష్టి సారించాలని ఈదశంకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచలు ఆడెపు శ్రీదేవి రాజు, బైరం రమేష్, నక్కల కొమురయ్య ,నల్ల రాజిరెడ్డి , సురేష్ రైతులు పాల్గొన్నారు.



అబ్బాపూర్‌లో కొనుగోలు కేంద్రం షురూ

సింగల్ విండో చైర్మన్ నోముల వెంకటరెడ్డి

జూలపల్లి,ప్రభాతవార్త: రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు,వారి కష్టానికి తగిన ప్రతిఫలం అందించడమే లక్ష్యంగా అబ్బాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభమైంది.జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) పత్తిపాక పరిధిలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని గురువారం సింగిల్ విండో చైర్మన్ నోముల వెంకటరెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500/ బోనస్ అందించడం రైతులకు అదనపు ఆర్థిక ఊరటనిస్తుందని అన్నారు.కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా సిబ్బంది బాధ్యతతో వ్యవహరించాలని,ధాన్యం తూకం,నమోదు,కొనుగోలు తదితర అంశాల్లో పారదర్శకత పాటించాలని సూచించారు.రైతులు కేంద్రానికి తీసుకొచ్చే ధాన్యాన్ని ఎలాంటి జాప్యం లేకుండా కొనుగోలు చేసేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ప్రధాన ఉద్దేశమని,ఆ లక్ష్యం నెరవేరేలా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు,వార్డు సభ్యులు పబ్బాల శంకరయ్య,పసునూటి శ్రీనివాస్,సింగిల్ విండో డైరెక్టర్ జంగం సతీష్,నాయకులు కొమ్మ రాజేశం,అడిచెర్ల రాజేశం,మారం నాగరాజు,గన్ను రాజు,సీఈవో బుచ్చయ్య,హమాలీ కార్మికులు,రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రీసర్వే పనులను పరిశీలించిన ఆర్డీఓ, తహసీల్దార్

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలంలోని గూడెం, కొమిరే, ఇందుర్తి గ్రామాల్లో కొనసాగుతున్న భూముల రీసర్వే పనులను పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి గంగారం, ఓదెల తహసీల్దార్ షఫీ లు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా రీసర్వే పనుల పురోగతిని సమీక్షించి, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేసేందుకు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రి సర్వేలో సర్వేర్లు ఆయా గ్రామాల జిపిఓ లు సిబ్బంది ఉన్నారు



పెద్దపల్లి వార్త



ప్రజా పోరాటాలకు ప్రతిధ్వనిగా ప్రజాపంథా

సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి బి. భాస్కర్

పెద్దపల్లి, ప్రభాతవార్త: పీడిత ప్రజల సమస్యలు, హక్కులు, పోరాటాలకు ప్రతిధ్వనిగా ప్రజాపంథా పత్రిక నిలుస్తుందని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ (పెద్దచంద్రన్న) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బి. భాస్కర్ పేర్కొన్నారు. పార్టీ అధికార పత్రికగా ప్రజా ఉద్యమాలకు బాసటగా కొనసాగుతుందని తెలిపారు. గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాపంథా (వాయిస్ ఆఫ్ పీపుల్స్ రెసిస్టెన్స్ స్ట్రగుల్స్) తొలి సంచికను అమరవీరుల స్మారక సంచికగా ముద్రించిన ప్రతులను బి. భాస్కర్ తదితర నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మిక, కర్షక పోరాటాలతో పాటు ప్రజా ఉద్యమాలు, పీడిత వర్గాల సమస్యలను సమాజం దృష్టికి తీసుకెళ్లడంలో పత్రిక కీలకంగా వ్యవహరిస్తుందని చెప్పారు. ప్రజల హక్కుల సాధన కోసం జరుగుతున్న పోరాటాలకు సంబంధించిన వార్తలు, అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతుందని వెల్లడించారు. ప్రజాపంథా పత్రికను ఆదరించి పెద్ద సంఖ్యలో చందాదారులుగా చేరాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కె. విశ్వనాథ్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్. భీమయ్య, ఐ ఎఫ్ టీయూ జిల్లా అధ్యక్షుడు దామక లచ్చన్న, రైతు సంఘం నాయకుడు మల్లన్న, అరసం నాయకుడు ఏలేశ్వరం వెంకన్న, టీపీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమరయ్య, రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

బీసీ సేవలకు గుర్తింపుగా
శ్రీధర్ పటేల్‌కు కొత్త బాధ్యతలు

పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షునిగా నియామకం

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లాలో బీసీ వర్గాల అభ్యున్నతి కోసం 20 ఏళ్లుగా పనిచేస్తున్న నూమూరి శ్రీధర్ పటేల్‌కు మున్నూరు కాపు సంఘం జిల్లా ఉపాధ్యక్ష పదవి దక్కింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య ఆయన నియామకాన్ని ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం శ్రీధర్ పటేల్ నియామక పత్రాన్ని స్వీకరించారు. గతంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడిగా, బీసీ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేసిన ఆయన సామాజిక కార్యక్రమాలు, సమావేశాలు, చైతన్య కార్యక్రమాల ద్వారా బీసీలను సంఘటితం చేసేందుకు కృషి చేశారు. ఆయా వర్గాల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు హక్కుల సాధన, అభివృద్ధి, సంక్షేమం కోసం తనవంతు ప్రయత్నం చేస్తున్నారు. ఈ సేవలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కొండ దేవయ్య ఆయనకు జిల్లా స్థాయిలో బాధ్యతలు అప్పగించారు. నియామక పత్రం అందుకున్న అనంతరం శ్రీధర్ పటేల్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన దృష్టిలో పదవుల కంటే సామాజిక సేవకే ప్రాధాన్యత ఉంటుందని, 20 సంవత్సరాలుగా బీసీల కోసం చేస్తున్న కృషిని కొనసాగిస్తానని పేర్కొన్నారు. కొత్తగా అప్పగించిన బాధ్యతలను కూడా చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. శ్రీధర్ పటేల్ నియామకాన్ని బీసీ సంఘాల నాయకులు, మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు, అభిమానులు స్వాగతిస్తూ అభినందనలు తెలిపారు. కొత్త బాధ్యతల్లో సంఘం అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.



శాస్త్రీయ పంటల యాజమాన్య పద్ధతిలో పై శాస్త్రవేత్తల అవగాహణ

రాగంపేట గ్రామంలో ఖేతీ బచావో అభియాన్ కార్యక్రమం నిర్వహణ

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మండలంలోని రాగంపేట గ్రామంలో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఖేతీ బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త (కీటక శాస్త్రం) శ్రీ శ్రీనివాస్ రెడ్డి రైతులకు పంటల్లో చీడపీడల యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ పద్ధతులు, పురుగుమందుల సురక్షిత వినియోగం, శాస్త్రీయ పంటల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ నేల ఆరోగ్య పరిరక్షణ, భూసార పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువుల వినియోగం, సాగునీటి పొదుపు, సాగు ఖర్చుల తగ్గింపు, సుస్థిర వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతుల ఆదాయాన్ని పెంపొందించుకునే మార్గాలను వివరించారు. అదేవిధంగా రైతులు ప్రకృతి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, రసాయన ఎరువులు, పురుగుమందులపై అనవసర వ్యయాన్ని తగ్గించి, పర్యావరణ హితమైన వ్యవసాయ పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల్య ఎరువుల వినియోగం, సమగ్ర సస్యరక్షణ, నీటి వనరుల సంరక్షణ మరియు స్థిరమైన వ్యవసాయ పద్ధతులే లాభదాయకమైన వ్యవసాయానికి పునాదులు అని పేర్కొన్నారు. రైతులందరూ శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ



వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాగంపేట సర్పంచ్ మామిడి రాజేశం, వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీనివాస్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి యోగేష్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



మహాపాదయాత్రను విజయవంతం చేయాలి: తాడూరి శివకృష్ణ



చొప్పదండి,ప్రభాతవార్త; కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ నెల 18న నిర్వహించనున్న మహాపాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి నాయకులు తాడూరి శివకృష్ణ యువ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మహాపాదయాత్ర ఈ నెల 18న నిర్వహించనున్న ఈ మహా పాద యాత్రకు ముఖ్య అతిథులుగా బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు హాజరుకానున్నారని తెలిపారు. ఈ మహాపాదయాత్ర భారతీయ జనతా పార్టీకి ఎంతో ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమని, పార్టీ శ్రేణులందరూ సమన్వయంతో పనిచేస్తూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గ్రామస్థాయి నుంచి ప్రతి యువకార్యకర్త ప్రజల్లోకి వెళ్లి మహాపాదయాత్ర ప్రాధాన్యతను వివరించాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేసి మహాపాదయాత్రను చారిత్రాత్మక విజయంగా నిలపాలని పిలుపునిచ్చారు.



చొప్పదండి మండల బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా తాళ్లపల్లి తిరుపతి గౌడ్



చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మండల బిసి సంక్షేమ సంఘం అధ్యక్షు లుగా తాళ్లపల్లి తిరుపతి గౌడ్‌ను జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగుల కనకయ్య నియామకం చేశారు. ఈ మేరకు గురువారం చొప్పదండి మండల కేంద్రంలో బిసి సంక్షేమ సంఘం సమావేశం లో నియమించినారు. ఈ సంద ర్భంగా తన నియామకం కు సహకరించిన బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ కి, ఆర్ టి సి జోనల్ వర్కుషాప్ గౌరవ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు మండల అధ్యక్షులు తిరుపతి గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో బిసి సంఘం నాయకులు రంగు సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు అర్నకొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు





చొప్పదండి,ప్రభాతవార్త: ఎస్.జి.ఎఫ్.అండర్ 14 అమ్మాయిల హాకీ విభాగం లో జరిగిన జిల్లా స్థాయి క్రీడల్లో ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి జె.స్పం దన, ఈ.కీర్తి 8వ తరగతి లు కరీంనగర్ జిల్లా నుండి ప్రస్తుతం జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించుచున్నారన్నారు. జిల్లా టీం కోచ్ మేనేజర్ గా ఆర్నకొండ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు యం.చంద్రశేఖర్ వ్యవహరించుతారని తెలిపారు. ఇట్టి పోటీలు కామారెడ్డి జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బిబిపేట పాఠశాలలో రాష్ట్ర స్థాయి పోటీలు ఈనెల 13 నుండి 15 వరకు జరుగును . ఆ పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ లను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు దీక్షితుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు పైడిపల్లి లక్ష్మణ్ కుమార్, కానిగంటి రాజమోళి, గంగాధర్, శ్రీకాంత్, ప్రార్థన, ఉమాదేవి, అనిత ,లక్ష్మి కిషన్, మీనాక్షి లు అభినందించారు, రాష్ట్రస్థాయిలో అత్యున్నత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎన్నిక కావాలని కోరినారు.



రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం

చొప్పదండి సహకార సంఘం చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త: మండలంలో చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వెదురుగట్ట గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని, ఆర్నకొండ సహకార సంఘం ఆధ్వర్యంలో రాగంపేట, పెద్ద కుర్మపల్లె, దేశాయిపేట గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలు, ఐకెపి ఆధ్వర్యంలో వెదురుగట్ట, రేవెల్లి, పెద్ద కుర్మపల్లె, దేశాయిపేట గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించిన చొప్పదండి సింగిల్ విండో చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతుల నుండి ప్రతి గింజ కొనుగోలు చేస్తామని, రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పాలన అందిస్తుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో వెదురుగట్ట సర్పంచ్ పెంచాల శ్రీనివాస్, రాగంపేట సర్పంచ్ మామిడి రాజేశం, రేవెల్లి సర్పంచ్ బందారపు అజయ్, పెద్ద కుర్మపల్లె సర్పంచ్ మావురం సుగుణ దామోదర్ రెడ్డి, దేశాయిపేట సర్పంచ్ వడ్లకొండ తిరుమల కొమురయ్య, సర్పంచులు చొక్కల్ల తిరుపతి, పెద్దెల్లి సురేష్, బద్దెనపెల్లి సతీష్, చొప్పదండి మున్సిపల్ వైస్ చైర్మన్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, మున్సిపల్ ఫోరం అధ్యక్షులు గుర్రం సుజీత్ రెడ్డి, కౌన్సిలర్స్ పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్, కో ఆప్షన్ సభ్యులు మహేశుని సంధ్య మల్లేశం, పాక్స్ డైరెక్టర్స్ కుర్ర రాజయ్య, మణిశంకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, కూకట్ల తిరుపతి,చొప్పదండి ప్యాక్స్ కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి, ఆర్నకొండ ప్యాక్స్ కార్యదర్శి చీకటి కుమార స్వామి, సిబ్బంది, నాయకులు ఉప సర్పంచులు మారం సమత శ్రీనివాస్, కళ్లెం రవీందర్ రెడ్డి, కూకట్ల జలజ రాజేశం నాయకులు మునిగాల సుధాకర్ గౌడ్ నెరుమట్ల మల్లేశం,పంతంగి ప్రభాకర్, చిలుక సంజీవ్ పెరుమాండ్ల రవీందర్,ఈర్ల స్వామి,సింగసని మల్లేశం, వెలమ మల్లారెడ్డి,కృష్ణ రెడ్డి,నల్లాల అఖిల్ పల్లపు కుమార్,బండారి రాజేష్ దీకొండ కుమార్ తో పాటు నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు తాటిపల్లి గురుకుల విద్యార్థులు



మల్యాల ,ప్రభాతవార్త: ఈ నెల 10న పెద్దపల్లి లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి పాఠశాలల అండర్ 17 విభాగం ఖోఖో పోటీల ఎ మల్యాల మండలంలోని తాటిపల్లి గురుకుల ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థి రేవతి, 10 వ తరగతి విద్యార్థి సంజన లు అత్యంత ప్రతిభ కనబరిచి ఈ నెల 13 వ తేదీ నుండి 15 వరకు మేడ్చల్ మల్కాజిగిరిలో జరిగే రాష్ట్ర స్థాయి పాఠశాలల ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మానస తెలిపారు.

ముత్యంపేటలో పండ్ల మొక్కల పంపిణీ

మల్యాల ,ప్రభాతవార్త: మల్యాల మండలం ముత్యంపేట గ్రామపంచాయతీ వద్ద గురువారంఫాతిమానగర్ అడోరేషన్ సొసైటీ ఆధ్వర్యంలో తైవాన్ జామ, దానిమ్మ ,సపోటా, కొబ్బరి మొక్కలను గ్రామ సర్పంచ్ ఆదిరెడ్డి పంపిణీ చేశారు ,ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,పండ్ల మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణతో పాటులో విటమిన్లు, ఖనిజాలు మరియు ఫైబర్ కలిగిన పండ్లను పొందుతామని, ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయన్నారు, కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి మల్లేశం,ఉప సర్పంచ్ ముత్యంరెడ్డి, సెక్రెటరీ శేఖర్, కరోబార్ రాజు,రాజేష్, కాంగ్రెస్ నాయకులు వెంకన్న,అంజిరెడ్డి, హరినాథ్,వీ వో లు పాల్గొన్నారు,

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ మరిచారా?



మల్యాల, ప్రభాతవార్త: అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డు అందించడంతోపాటు, గతంలో ఇచ్చిన ఆహార భద్రత కాగితపు కార్డులను తొలగించి కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, నేటికీ మల్యాల మండలంలో పంపిణీకి నోచుకోకపో వడం విడ్డూరంగా ఉందని మల్యాల మండల తాజా మాజీ ఎంపిటిసి రాచర్ల రమేష్ విమర్శించారు, గత ఆగస్టు నెలలోనే అనేక మండలాలలో ప్రభుత్వం ముద్రించి పంపిన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ జరగగా, మల్యాల మండల ప్రజలు మాత్రం స్పాట్ కార్డు ఇప్పటికీ నోచుకోలేదని అన్నారు, అయితే స్మార్ట్ కార్డులు మండలానికి వచ్చి నెలలు గడిచి మూలుగుతున్న వాటిని మాత్రం పంపిణీ చేయకుండా నిర్లక్ష్యం వహించడం వెనక కారణమేమిటనీ ఆయన ప్రశ్నించారు, దీంతో ప్రజలు ఇప్పటికీ కాగితపు ఫుడ్ సెక్యూరిటీ కార్డులను వినియోగించడం జరుగుతుందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు అందజేయాలని ఆయన కోరారు,

విద్యుత్ బకాయిల వసూలే లక్ష్యంగా వేములవాడలో పోల్ టు పోల్ ప్రత్యేక డ్రైవ్

ఎన్పీడీసీఎల్ డీఈ వెంకటరమణ

బకాయిలు సకాలంలో చెల్లించి విద్యుత్ సంస్థ అభివృద్ధికి సహకరించాలి

వేములవాడ టౌన్ ప్రభాతవార్త

వేములవాడల డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో విద్యుత్ బకాయిలు భారీగా పేరుకుపోవడంతో వాటి వసూలు కోసం అధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. ఈ మేరకు ఎన్పీడీసీఎల్ డీఈ వెంకటరమణ మాట్లాడుతూ... డివిషన్‌లో కమర్షియల్ కేటగిరీతో పాటు వివిధ వర్గాల నుంచి రావాల్సిన డిమాండ్‌కు తగినట్లుగా వసూళ్లు లేకపోవడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలుగుతోందని తెలిపారు. నెలవారీ డిమాండ్ సుమారు రూ. 5 కోట్లు ఉంటే కేవలం రూ. 2.5 కోట్లు మాత్రమే వస్తోందని వెల్లడించారు. అయినప్పటికీ మేనేజ్‌మెంట్ సహకారంతో కొత్త



ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడం, సబ్‌స్టేషన్లు, విద్యుత్ లైన్ల పనులను ముమ్మరంగా చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో బకాయిల వసూళ్ల కోసం వేములవాడ టౌన్ పరిధిలో సుమారు 50 మంది సిబ్బందితో ఖిపోల్ టు పోల్‌ఖి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఇంటింటికీ తిరిగి భారీగా బకాయిలున్న వినియోగదారుల విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందని, బకాయిలు చెల్లించిన వెంటనే అదే రోజు కనెక్షన్ పునరుద్ధరిస్తామని తెలిపారు. విద్యుత్ బకాయిలు సకాలంలో చెల్లించి సంస్థ అభివృద్ధికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

352 మందికి పెన్షన్లు మంజూరు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

వేములవాడ రూరల్ మండల పరిధిలో 352 మందికి వివిధ రకాల పెన్షన్లు మంజూరు కావడంపై మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోయినేని కరుణాకర్ హర్షం వ్యక్తం చేశారు. చేనేత, గీత కార్మికులు, దివ్యాంగులు, వితంతువులు, డయాలసిస్ బాధితులకు పెన్షన్లు మంజూరు చేయడం పట్ల లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సోయినేని కరుణాకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని అన్నారు. పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. వేములవాడ రూరల్ మండలానికి చెందిన 352 మందికి వివిధ కేటగిరీల్లో



పెన్షన్లు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పెన్షన్ల మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

జిల్లాలో 8,209 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు.

.ఈ నెల 19 నుంచి లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ..

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తాం:

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

.వేములవాడ ప్రభాత వార్త:

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని ఫంక్షన్ హాల్‌లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో కలిసి నూతన చేయూత పెన్షన్ మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో కొత్తగా 8,209 మందికి పెన్షన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుంచి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో పెన్షన్ నగదు జమ అవుతుందని వెల్లడించారు.జిల్లాలో ఇప్పటికే 1,13,264 మందికి పెన్షన్లు అందుతున్నాయని, కొత్త పెన్షన్లతో కలిపి మొత్తం 1,21,473 మందికి ప్రతి నెలా పెన్షన్లు అందనున్నాయని తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం నెలకు




సుమారు రూ. 25.97 కోట్లు ఖర్చు చేయనుందని వివరించారు.కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 15 వరకు కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తులు స్వీకరించి, అధికారుల ద్వారా విచారణ జరిపి అర్హులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నెల 18వ తేదీలోగా మంజూరు పత్రాల పంపిణీ పూర్తి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్

ప్రభాత వార్త కోనరావుపేట

రైతులు పండించిన పత్తికి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర అందించడంతో పాటు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోళ్లు చేపట్టేందుకు ఏర్పాట్లు చేశామని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తెలిపారు. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని కావేరి జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పత్తి కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లతో పాటు కొనుగోలు కేంద్రంలో కల్పించిన సదుపాయాలను పరిశీలించారు. రైతులు తమ పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, పత్తిలో తేమ శాతం ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. రైతులకు కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లయ్య, , ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు,



చేపూరి గంగాధర్ భాస్కరరావు ఆత్మ కమిటీ చైర్మన్, ముకుంద రెడ్డి కావేరి కాటన్ నిర్వాహకులు చంద్రయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.భూముల రీ సర్వే ప్రక్రియ పరిశీలకోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. సర్వే ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని, ఖచ్చితత్వంతో వివరాలు సేకరిస్తూ నమోదు చేయాలని ఆదేశించారు. రైతులకు సమాచారం అందించి, వారి సమక్షంలో భూముల రీ సర్వే ప్రక్రియ చేపట్టాలని, రోజూ వారీగా లక్ష్యం నిర్దేశించుకుని దానికి అనుగుణంగా రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులన్నారు. పరిశీలనలో తహసీల్దార్ వరలక్ష్మి, నాయబ్ తహసీల్దార్ ప్రవీణ్, డీఐ రాజేంద్ర ప్రసాద్, సర్వేయర్, తదితరులు ఉన్నారు.

ప్రథమ స్థానం సాధించిన విద్యార్థినికి నగదు సహాయం అందజేత

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లోని కొదురుపాక జడ్పీ హెచ్ ఎస్ గ్రామంలో చదువుతున్న మహేశ్వరి అనే విద్యార్థి చదువుకో తెలంగాణ అనే కార్యక్రమం లో మండల టాపర్ గా నిలవటం తో వారికి 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగాధర మేనేజర్ అజయ్,నికిల్,రాకేష్,నరసింహ చారి,ప్రధానోపాధ్యాయులు , ఉప సర్పంచ్, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

రైతుల అభ్యున్నతికి ప్రత్యేక కృషి

సింగిల్ విండో చైర్మన్ ఎగోలపు శ్రీనివాస్



చందుర్తి : ప్రభాతవార్త

రైతుల అభ్యున్నతికి ప్రత్యేక కృషి చేస్తామని సనుగుల సింగిల్ విండో చైర్మన్ ఎగోలపు శ్రీనివాస్ గౌడ్ అన్నారు.చందుర్తి మండలం సనుగుల గ్రామంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి. మార్కెట్ కమిటీ చైర్మన్ చేలు కల తిరుపతి.చందుర్తి సింగిల్ విండో చైర్మన్ ప్రభాకర్.గ్రామ సర్పంచి బొడిగే లావణ్య. అనిల్ గౌడ్ సీఈఓ శ్రీ వర్ధన్. ప్రజా ప్రతినిధులు.రైతులు పాల్గొన్నారు.

సనుగుల లో క్షుద్రపూజల కలకలం ప్రజల్లో భయాందోళ

చందుర్తి : ప్రభాత వార్త



చందుర్తి మండలం సనుగుల గ్రామ శివారులో గోవిందరాజుల స్వామి ఆలయ మూలమలుపు వద్ద క్షుద్రపూజలు చేయడం కలకలం రేపింది. దేవునితండా, జలపతి తండా, వట్టిమల్ల వెళ్లే ప్రధాన రహదారి లో కుండ, కొబ్బరికాయ, గుమ్మడికాయ, పాత బట్టలు, పసుపుకుంకుమలతో పూజలు చేసిన ఆనవాళ్లు కనిపించడంతో గ్రామ ప్రజలు భయాందోళనకు గురయ్యారు. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో ప్రయాణించే స్థానికులు, తండావాసులు వీటిని చూసి భయాందోళనకు గురవుతున్నారు. క్షుద్ర పూజలు చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

భీమన్నను దర్శించుకున్న అమరావతి రూరల్ అదనపు ఎస్పీ

.వేములవాడ ప్రభాత వార్త:



మహారాష్ట్రలోని అమరావతి రూరల్ అదనపు ఎస్పీ దత్తా లక్ష్మ ణ్ టోటేవాడ్ గురువారం వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు, వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించి, స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు అర్చకులు ఉన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు

రామగిరి ప్రభాతవార్త

నిర్దేశించిన బొగ్గు, ఓబి ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం సింగరేణి రామగుండం3 ఏరియా లోని ఓసిపి1 ఉపరితల గనిని వారు సందర్శించి వ్యూ పాయింట్ నుండి నడుస్తున్న పనులను పరిశీలించారు.వారికి రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ , అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులు స్వాగతం పలికారు. అనంతరం రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, రామగుండం 2 ఏరియా జనరల్ మేనేజర్ టి.లక్ష్మీ నారాయణ గౌడ్ లతో పాటు ఇతర అధికారులతో జియం కార్యాలయం నందు సమీక్ష నిర్వహించి బొగ్గు, ఓబి ఉత్పత్తి, ఉత్పాదక, రవాణా, జిడికె10 గని పనుల పురోగతి, మొదలగు అంశాలపై చర్చించి, ఓసిపి1, ఓసిపి2, ఓసిపి3, ఉపరితల గనులలో, వకీల్ పల్లి భూగర్భ గనిలో నడుస్తున్న విస్తరణ పనులను, యంత్రాల పనితీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్ గారు



మాట్లాడుతూ నిర్దేశించిన ఓ.బి, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో సాధించాలని, అందుకు కావలసిన చర్యలను, ప్రణాళికను రూపొందించుకోవాలని, బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సమిష్టి కృషితో సాధించాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎస్వోటు జియం యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు ప్రవీణ్ వి ఫ్యాటింగ్, జె.రాజశేఖర్, వకీల్ పల్లి గని ఏజెంట్ నెహ్రూ, ప్రాజెక్ట్ ఇంజినీర్లు జ్ఞాన సంబంధం, ప్రకాష్, ఐ ఇ డిజియం బి.టి.మురళీ కృష్ణ, ఏరియా సర్వే అధికారి అఫ్సర్ పాషా, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, మేనేజర్ రావుల పాపయ్య, ఏరియా సెక్యూరిటీ అధికారి కోల శ్రీనివాస్, సర్వే అధికారులు,

నాణ్యమైన బొగ్గు సరఫరా మన కర్తవ్యం

ఎస్వోటు జి.ఎం రామ్మోహన్

రామగిరి ప్రభాతవార్త

వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయటం మన కర్తవ్యంగా భావించాలని రామగుండం3 ఏరియా ఎస్వోటు జియం యం.రామ్మోహన్ అన్నారు.సింగరేణి వ్యాప్తంగా నవంబర్ 12 నుండి 18వ తేది వరకు నిర్వహిస్తున్నా బొగ్గు నాణ్యత వారోత్సవాలను గురువారం రామగుండం3 ఏరియా ఎస్వోటు జియం యం.రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జిఎం కార్యాలయ ఆవరణలో సింగరేణి నాణ్యత పథకాన్ని ఆవిష్కరించారు. తదుపరి సింగరేణి సంస్థ ఉద్యోగులందరికీ అవగాహణ కల్పించడం కోసం ముద్రించిన గోడ పత్రికలు, కరపత్రాలు ఆవిష్కరించారు.తదుపరి ఉద్యోగులందరం కలిసికట్టుగా బొగ్గు నాణ్యత పెంపుదలకు కృషి చేస్తామని, తద్వారా సంస్థ, తెలంగాణ రాష్ట్ర, దేశపురోభివృద్ధికి ఇతోధికంగా పాటుపతామని అందుకు కంకణ బద్ధులమవుతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ మార్కెట్లో ఇతర బొగ్గు సంస్థలకు దీటుగా సింగరేణి సంస్థ కూడా తన బొగ్గు నాణ్యత ప్రమాణాలను మరింతగా పెంచుకోవలసిన అవసరం ఇంతో ఉందని, నాణ్యమైన బొగ్గు



ఉత్పత్తికి ప్రతి సింగరేణియుడు తన వంతు కృషి చేయవలసిన అవసరం ఉందని వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయటం మన కర్తవ్యంగా భావించాలని అన్నారు. అప్పుడే వినియోగదారులకు సంపూర్ణ విశ్వాసాన్ని కలిగించటం సాధ్యమవుతుందని తెలియజేశారు.నాణ్యత వారోత్సవాలను పురస్కరించుకొని ఏరియాలోని వివిధ గనులు,విభాగాలలో సంబంధిత విభాగపతులు నాణ్యత వారోత్సవాలను ప్రారంభించి ఉద్యోగులందరికీ అవగాహకల్పించారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు,ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధిబి.టి.మురళీకృష్ణ,ఏరియా సేఫ్టీ ఆఫీసర్,జి.లక్ష్మీనారాయణ, నాణ్యత విభాగపతి యండి.ఆసీఫ్ యాసిన్, విభాగధిపతులు సి.జె.సురేఖ, అఫ్సర్ పాషా, ఐలయ్య, రాజా రవిచరణ్, ప్రశాంత్ జీవన్,యండి.ఆసీఫ్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

మండల విద్యాధికారి దాసరి లక్ష్మీ

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని మండలంలోని జెడ్పీహెచ్ఎస్ ఆరెంద పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబరాలనుగురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంథని మండల విద్యాధికారి దాసరి లక్ష్మీ హాజరై చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్ష ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ విజ్ఞానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. సైన్స్ అనేది కేవలం పాఠ్యపుస్తకాలకు, తరగతి గదులకే పరిమితం కాదని, మన నిత్యజీవితంలో ఎదురయ్యే అనేక సమస్యలకు పరిష్కారాలను మాపే గొప్ప సాధనమని తెలిపారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని, పరిశీలనా శక్తిని, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించడమే సైన్స్ విద్య ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతి విషయాన్ని గుడ్డిగా నమ్మకుండా దాని వెనుక ఉన్న కారణాలను తెలుసుకోవాలని, మూఢనమ్మకాలను పారద్రోలి హేతుబద్ధంగా ఆలోచించే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి, అభిరుచిని పెంచుకోవడంతో పాటు నిత్యజీవితంలో జరిగే సంఘటనలను శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించాలని తెలిపారు.



ప్రశ్నించడం, ప్రయోగాలు చేయడం, వాటి ఫలితాలను విశ్లేషించడం, ఆధారాలతో నిరూపించడం ద్వారానే నిజమైన శాస్త్రీయ విజ్ఞానం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఇలాంటి సైన్స్ సంబరాలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు సృజనాత్మకత, పరిశోధనా నైపుణ్యాలను పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్షల ద్వారా విద్యార్థులకు శాస్త్రీయ అంశాలపై అవగాహన పెరుగుతుందని, పోటీతత్వం అలవడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈ. నరసింహారావు, సీఆర్పీ మల్లన్న, ఉపాధ్యాయులు సువార్త, పద్మజ, శ్రీవాణి, శ్రీలత, సహిందర్, రాజుతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ధాన్యం పోసినా కొనుగోళ్లు ప్రారంభించని ప్రభుత్వం

దళారులకు అమ్ముకోమని ప్రోత్సహిస్తున్న నాయకులు

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని రూరల్ ప్రభాతవార్త:

రైతులు పండించిన పంట అమ్మించడానికి కాంటాలు పెట్టించడంలో మంత్రి శ్రీధర్ బాబు శ్రద్ధ చూపటం లేదని కేవలం సంపాదన పైనే శ్రద్ధ చూపుతున్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. మంథని పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును గురువారం సందర్శించి ధాన్యం తీసుకువచ్చిన రైతులతో మాట్లాడారు. అలాగే మార్కెట్ యార్డు సెక్రటరీతో ఫోన్‌లోమాట్లాడి ధాన్యం కొనుగోళ్లు ఎప్పుడు ప్రారంభిస్తారని ప్రశ్నించారు. వెంటనే కాంటాలు పెట్టించి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని సూచించారు. అనంతరం మాట్లాడుతూ మార్కెట్ యార్డుకు రైతులు ధాన్యం తీసుకువచ్చి 20రోజులుగా ప్రభుత్వం ఎప్పుడు కొనుగోలు చేస్తుందా అని ఎదురుచూస్తున్నారని అన్నారు. ధాన్యం కొనుగోళ్లను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ పట్టించుకోక పోవడంతో రైతులు ప్రైవేట్ వాళ్లకు అమ్ముకుంటున్నారని అన్నారు. ఇక్కడ దళారులకు అమ్ముకోమని రైతులను ప్రోత్సహిస్తున్నట్లుగా కనిపిస్తోందన్నారు. ప్రజలను చులకనగా చూస్తూ రాజ్యాంగాన్ని అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. 80ఏండ్ల తర్వాత అనేక అవమానాలు, అనేక ఓటమిలు జరిగినా కాంగ్రెస్ పార్టీలోమార్పు రాలేదన్నారు. కాంటాలు పెట్టకపోతే రైతులు ఎవరికో ఎంతో కొంతకు అమ్ముకుంటారని, ఈ పంటను ఎవరు కొనాలే ఎందుకు బోనస్ ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నారని ఆయన అన్నారు. పంటలు సరిగ్గా పండకుండా చేస్తున్నారని, పండిన పంటలను అడ్డికి పావుసేరు అమ్ముకునేలా ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన వాపోయారు. రైతులు మార్కెట్ యార్డులో వడ్లు పోసి 20రోజులుగా ఎదురుచూస్తుంటే ఈ రోజు ఏ ఒక్కరు ఇక్కడికి రాలేదని, మార్కెట్ యార్డు సెక్రటరీ, పాలకవర్గం కూడా రాకపోవడం రైతులపై వారికి ఎంత ప్రేమ ఉందోఅర్థం అవుతుందని అన్నారు. మళ్లీ ఏదైనా తుఫాన్ ప్రభావం ఉంటే రైతుల పరిస్థితి ఏంటనే ఆలోచన లేదని, ప్రజల కష్టాలను పట్టించుకోకుండా డబ్బు సంపాదనపైనే దృష్టి పెట్టారని అన్నారు. మార్కెట్ సెక్రటరీ మరో రెండు రోజుల్లో కాంటాలు పెడుతామని చెప్తున్నాడని, కానీ తక్షణమే కాంటాలు పెట్టి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ నాయకులు ఉన్నారు

మంథని వార్త

తాగునీటి సమస్యపై తక్షణ స్పందన

లీకేజీని గుర్తించి మరమ్మతులు చేయించిన సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం మచ్చుపేటలో పైపులైన్ లీకేజీతో తాగునీరు వృథా అవుతున్న విషయాన్ని గుర్తించిన గ్రామ సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్ మరమ్మతు పనులకు గురువారం చర్యలు చేపట్టారు. సమస్యను ఆలస్యం చేయకుండా సిబ్బందిని ఏర్పాటు చేసి పైపులైన్ మరమ్మతులు చేయించారు. లీకేజీ కారణంగా నీరు వృథా కావడంతో పాటు గ్రామంలో తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలపై వెంటనే స్పందించి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ వెల్లడించారు. ఈ పనుల్లో గ్రామ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణపై టిపిసిసి అధ్యక్షుడికి ఫిర్యాదు

జిల్లా కాంగ్రెస్ అధికారం ప్రతినిధి సెగ్గం రాజేష్

మంథని ప్రభాతవార్త



:పెద్దవల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా అధికార ప్రతినిధి సెగ్గం రాజేష్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు గురువారం పిర్యాదుచేశారు. హైదరాబాద్ గాంధీ భవన్ లో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి రాష్ట్ర ఐటి మంత్రి శ్రీధర్ బాబు నియోజకవర్గంలో ఎంపి గడ్డం వంశీ కృష్ణ ఎలాంటి సమాచారం లేకుండా కనీస ప్రోటోకాల్ పాటించకుండా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కేవలం వ్యక్తిగత వ్యాపార రాజకీయ ఉద్దేశంతో ట్రస్టు, కులం ముసుగులో తిరుగుతూ, కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం కలిగించే విధంగా పరామర్శల పేరుతో ప్రతిపక్ష పార్టీ నాయకులతో సన్నిహితంగా వుంటూ కేవలం వారి కుటుంబ సభ్యులను సందర్శించిన సందర్భాలు పదుల సంఖ్యలో ఉన్నాయని పేర్కొన్నారు .దీని ద్వారా మంథని నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తీవ్ర అసహనానికి గురికావడం జరుగుతుందన్నారు . కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచి బి ఆర్ ఎస్ పార్టీలకు చెందిన నాయకులతో సన్నిహితంగా వుండడం వలన నియోజకవర్గ ప్రజలు సదరు ఎంపి కాంగ్రెస్ పార్టీనా లేక ప్రతిపక్ష పార్టీ నాయకుడా అని చర్చించుకోవడం జరుగుతుందన్నారు. మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో వున్న సమయంలో పార్టీ పై తనకున్న ప్రేమతో తన రాజకీయ చతురత, అనుభవంతో ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలో పార్టీని అత్యధిక స్థానాల్లో గెలిపించడం జరిగింది అలాంటి వారిపై, ఎంపి వంశీ కృష్ణ అనుభవలేమి, అసందర్భంగా బహిరంగ లేఖలు విడుదల చేస్తూ పైగా వ్యంగ్యంగా విమర్శలకు దిగడం దురదృష్టకరమన్నారు. కేవలం కులాన్ని, ట్రస్టు ను అడ్డంపెట్టుకొని ధన బలం వ్యాపార ధోరణితో, ఆధిపత్యం కోసం మంత్రి శ్రీధర్ బాబు ప్రతిష్టను దెబ్బతీయాలని చూడడం సహించలేని బాధాకరమన్నారు . ఎంపీ నిదులు విషయంలో కూడా మంత్రితో పరస్పర సహకారం లేకుండానే మంథని నియోజకవర్గంలో నిధులను ఇష్టం వచ్చినట్లు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు కేటాయించడం జరుగుతుందన్నారు . ఎంపి గడ్డం వంశీ కృష్ణ వల్ల మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉన్నందున తక్షణం వారి పై తగు విచారణ జరిపి పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడుదుల రవి, ఇందారపు అనిల్ మంథని కుమార్, జక్కుల కుమార్ తదితరులు ఉన్నారు.

భోజేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం

25 మంది యువకుల రక్తదానం.. పాఠశాల విద్యార్థులకు పండ్ల పంపిణీ

గొల్లపల్లి, నవంబర్ 12 (ప్రభాతవార్త)

:సామాజిక సేవకుడు, మండలంలోని శంకర్రావుపేట గ్రామానికి చెందిన ఎడమల భోజేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 25 మంది యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఎడమల భోజేందర్ రెడ్డి మాట్లాడుతూ..ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయాలనే సదుద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రక్తదానం మహాదానమని, మనం ఇచ్చే రక్తం మరొకరి ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. పుట్టినరోజు వేడుకలను హంగూ ఆర్భాటాలకు దూరంగా ఉంచి



సమాజానికి ఉపయోగపడేలా రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా పుట్టినరోజు సందర్భంగా మల్లన్నపేట, శంకర్రావుపేట, వెంగలపూర్, శ్రీరాములపల్లి గ్రామాల్లోని పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శంకర్రావుపేట, మల్లన్నపేట, వెంగలపూర్, శ్రీరాములపల్లి గ్రామాల సర్పంచులు గోలి గంగారెడ్డి, సిద్ధెంకి మల్లారెడ్డి, మేడిపల్లి రాంరెడ్డి, సల్లూరి శోభన్, ఉపసర్పంచులు రంజిత్ రెడ్డి, తిరుపతి, యువ నాయకులు అవారి చందు, గుర్రం మల్లారెడ్డి, కిషోర్ రెడ్డి, గోలి శశి, సరసని హన్మారెడ్డి, గాజుల మల్లారెడ్డి, ఉల్లెంగుల మొగిలి, లవన్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

రాజారాంపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

120 మందికి కంటి పరీక్షలు.. 31 మందికి శస్త్రచికిత్స అవసరమని గుర్తింపు

పెగడపల్లి, ప్రభాతవార్త:

లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల ఆధ్వర్యంలో పెగడపల్లి మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ మాడేకర్, పీడీజీ లయన్ చిదురు సురేష్ సహకారంతో రేకుర్తి కంటి వైద్యశాల వైద్య బృందం ఈ శిబిరంలో పాల్గొని గ్రామస్థులకు కంటి పరీక్షలు నిర్వహించింది.ఈ శిబిరంలో మొత్తం 120 మందికి కంటి చూపు పరీక్షలు నిర్వహించగా, వారిలో 31 మందికి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు గుర్తించారు. వారిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత బస్సు సౌకర్యం ద్వారా కరీంనగర్‌లోని రేకుర్తి కంటి వైద్యశాలకు తరలించారు.ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం చైర్‌పర్సన్ డాక్టర్ బత్తుల ప్రదీప్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండెటి గంగాధర్, కార్యదర్శి అడువల జ్యోతి, కోశాధికారి పోతు గణేష్, జెడ్సీ తాటిపాముల వినోద్



కుమార్, వడ్లగట్ట శంకర్, శ్రీరాముల సుదర్శన్, సర్పంచులు ఇస్లావత్ రమేష్ నాయక్, రాచకొండ ఆనంద్, పులి రాజేశం, ఎగుర్ల మహేందర్, ఈరి కనకయ్య, ఇస్లావత్ శేఖర్ నాయక్, నాగవత్ భాస్కర్ నాయక్, ఇరుగురాల అజయ్, లయన్స్ క్లబ్ సభ్యులు కొమ్మినేని మల్లేశం, మనపురి శ్రీనివాస్, కాసారపు లక్ష్మీనారాయణ గౌడ్, ఎడమల లక్ష్మారెడ్డి, అనుమల్ల జలంధర్, సామల శ్రీహరి, ధోపాటి దేవదాస్, శ్యాంసుందర్, టెక్నీషియన్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల ఆరోగ్య పరిరక్షణకు రెడ్‌క్రాస్ ప్రత్యేక చర్యలు

ధర్మపురి, ప్రభాతవార్త:



బాలికల ఆరోగ్య పరిరక్షణకు రెడ్‌క్రాస్ సొసైటీ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందని జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నేరెళ్ల జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన రక్తహీనత నిర్ధారణ శిబిరంలో 45 మంది బాలికలకు పరీక్షలు చేయగా, 29 మందిలో రక్తహీనత ఉన్నట్లు గుర్తించారు. బాధితులకు మందులు పంపిణీ చేసి, పౌష్టికాహారం, ఆకుకూరలు, ఐరన్ సమృద్ధిగా ఉండే ఆహార పదార్థాల వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాసారపు బాలగౌడ్, రెడ్‌క్రాస్ జిల్లా ఉపాధ్యక్షురాలు భీమనాతి ఉమాదేవి, డాక్టర్ కె. దీపక్‌రెడ్డి, ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు సిరిపురం శ్రీనివాస్, కొమరవెల్లి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

గుండ్లపల్లి ఎక్స్ రోడ్‌లో నూతన రేషన్ కేంద్రం ప్రారంభం

.గన్నేరువరం, ప్రభాత వార్త,



నవంబర్ 12 గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామంలోని రేషన్ షాపుకు అనుబంధంగా గుండ్లపల్లి ఎక్స్ రోడ్‌లో ఏర్పాటు చేసిన నూతన రేషన్ షాప్ బ్రాంచ్‌ను గురువారం ప్రారంభించారు. సర్పంచ్ చింతల ఉమారాణి-అనిల్ కుమార్, ఎంపీడీవో ఏ. శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై బ్రాంచ్‌ను ప్రారంభించారు.ఈ బ్రాంచ్ ఏర్పాటుతో గుండ్లపల్లి ఎక్స్ రోడ్ పరిసర ప్రాంతాల్లోని రేషన్ లబ్ధిదారులకు తమ ప్రాంతంలోనే రేషన్ సరుకులు పొందే సౌకర్యం కలిగింది. గతంలో రేషన్ సరుకుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చిన వారికి ఈ ఏర్పాటు ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వంగల జ్యోతి-సత్యనారాయణరెడ్డి, వార్డు సభ్యులు పంబాల రాజు, పంబాల సారవ్వ-ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శి రాకేష్, రేషన్ షాప్ డీలర్ చాడ బాపిరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

మొక్కజొన్న, అంతర పంటల సాగుకు రైతుల ప్రాధాన్యత

.ఎరువుల దుకాణాల్లో జిల్లా వ్యవసాయ అధికారి తనిఖీలు

గన్నేరువరం, ప్రభాత వార్త,



నవంబర్ 12: గన్నేరువరం మండలంలోని గ్రోమోర్, డీసీఎంఎస్ ఎరువుల దుకాణాలను కరీంనగర్ జిల్లా వ్యవసాయ అధికారి శత్రు నాయక్, మానకొండూరు వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీధర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లో అందుబాటులో ఉన్న విత్తనాలు, ఎరువుల నిల్వలను పరిశీలించారు.రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సకాలంలో అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రస్తుతం మండలంలో రైతులు మొక్కజొన్న సాగుతో పాటు అంతర పంటల సాగుకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ పంటలు సాగు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారులు వంశీకృష్ణరెడ్డి, సాయికుమార్ పాల్గొన్నారు.

కేజీబీవీలో వెట్ స్వీపర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ఈ నెల 17లోగా దరఖాస్తులు సమర్పించాలి

ఎంఈఓ రామయ్య



గన్నేరువరం, ప్రభాత వార్త, నవంబర్ 12: తిమ్మాపూర్‌లో నిర్వహిస్తున్న గన్నేరువరం మండల కేజీబీవీలో వెట్ స్వీపర్ పోస్టు భర్తీకి మండలంలోని ఆసక్తి గల మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదో తరగతి ఉత్తీర్ణులైన మహిళలు మాత్రమే ఈ పోస్టుకు అర్హులని పేర్కొన్నారు. అర్హులు ఈ నెల 17వ తేదీలోగా మండల కేంద్రంలోని ఎంఆర్సీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. త్రీమెన్ కమిటీ ఆధ్వర్యంలో దరఖాస్తులను పరిశీలించి పూర్తి పారదర్శకంగా నియామక ప్రక్రియ చేపడతామని తెలిపారు.

ధర్మపురి వార్త

సామూహిక సెలవు విజయవంతం చేయాలి



ధర్మపురి, ప్రభాతవార్త:

సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 17న చేపట్టనున్న రాష్ట్రవ్యాప్త సామూహిక సెలవు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎస్ ఉద్యోగ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. గురువారం ధర్మపురి మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించి ఉద్యోగులు, ఉపాధ్యాయులకు కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించి మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బండారి రాజు, ప్రధాన కార్యదర్శి సందరికారి రాజేష్, జిల్లా నాయకులు బండారి సతీష్, మ్యాన పవన్ ,కుమార్, మామిడిపెల్లి మహేష్,సందుపట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పట్టణ మోర్చా అధ్యక్షుల నియామకం

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణ బీజేపీ అనుబంధ మోర్చాల నూతన అధ్యక్షులను నియమించారు. పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర నాయకుల అభిప్రాయాల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ నాయకులు తెలిపారు.కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా అప్పం శ్రీనివాస్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా కొత్తకొండ రాజు, మహిళా మోర్చా అధ్యక్షురాలిగా కొంపల పద్మ, ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా బోగిని సిద్ధూను నియమించారు. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, రాబోయే రోజుల్లో అధికారమే లక్ష్యంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజెపి నాయకులు పిల్ల శ్రీనివాస్, తిరుమందాస్ సత్యనారాయణ, సోమిశెట్టి శివసాయి, మండలోజి సూరజ్, కాసరపు వెంకటేష్, సుంకు మధుసూదన్, అప్పం మల్లేష్, కాశెట్టి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

జలసిరి పనులు త్వరగా పూర్తి చేయాలి

సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు డీపీవో మదన్ మోహన్ సూచన



పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని అన్ని గ్రామాల్లో జలసిరి పనులను వేగవంతం చేసి పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని డీపీవో మదన్ మోహన్ సూచించారు. గురువారం పెగడపల్లి ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో ఆయన అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో జరుగుతున్న జలసిరి పనుల పురోగతిని సమీక్షించి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో తాగునీటి సమస్యలను గుర్తించేందుకు సర్వే నిర్వహించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే వీవో భవనాల నిర్మాణ పనుల పురోగతి, పెండింగ్ పనులతో పాటు గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణపై సమీక్షించారు.ఈ సమావేశంలో ఎంపీడీవో ప్రేమ్ సాగర్, ఎంపీవో శశికుమార్ రెడ్డి, ఏపీవో బి. అనిల్ కుమార్, ఏఈలు సంతోష్, జ్యోతి, మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

భూముల రీ సర్వేకు రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలి

జూలపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
సర్వే సమయంలో రైతులు అందుబాటులో ఉండి భూముల హద్దులను సరిచూసుకోవాలి

జూలపల్లి,ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే కార్యక్రమానికి రైతులందరూ పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కోరారు.సర్వే సమయంలో రైతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండి తమ భూముల హద్దులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు.ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను,జూలపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న పనుల పురోగతిని, సర్వే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,భూముల రీ సర్వే చేపట్టే ముందు గ్రామాల్లో రైతులకు ముందస్తుగా సమాచారం అందించడం జరుగుతుందని తెలిపారు.సర్వే పూర్తయిన అనంతరం వివరాలను గ్రామంలో ప్రకటిస్తామని,అభ్యంతరాలు తెలియజేసేందుకు తగిన గడువు కూడా కల్పిస్తామని స్పష్టం చేశారు.కాబట్టి రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.సర్వే సమయంలో రైతులు అందుబాటులో లేకపోతే భవిష్యత్తులో జియో కోఆర్డినేట్ల ఆధారంగా జారీ చేసే పట్టాదారు పాస్ పుస్తకాల విషయంలో ఇబ్బందులు ఎదురయ్యే



అవకాశం ఉందని తెలిపారు.భూముల రీ సర్వే సజావుగా పూర్తయ్యేందుకు రైతులు తమ వంతు బాధ్యతగా సహకరించాలని కోరారు. అనంతరం జూలపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేసి ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ,విద్యార్థులకు అల్పాహారం సక్రమంగా అందేలా పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో జూలపల్లి తహసీల్దార్ దత్తు ప్రసాద్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నేల సారాన్ని కాపాడుకోవడం రైతుల బాధ్యత

ఓదెలలో కేతీ బచావో అభియాన్ కార్యక్రమం
వ్యవసాయ శాస్త్రవేత్తలు

ఓదెల, ప్రభాతవార్త: ఓదెల మండలంలోని గుంపుల, పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామాల్లో వ్యవసాయ శాఖ, రామగిరిఖిల్ల కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) ఆధ్వర్యంలో గురువారం 'కేతీ బచావో అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ భూములను సంరక్షించుకోవాలని, భవిష్యత్ తరాలకు సారవంతమైన భూములను అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగుమందులు, కలుపు నివారణ మందులు వినియోగించడం, పంట వ్యర్థాలను కాల్చడం వల్ల నేలలోని సారం తగ్గిపోయి భూమి నాణ్యత దెబ్బతింటుందని తెలిపారు. పంట వ్యర్థాలను కాల్చకుండా భూమిలో కలియదున్నడం ద్వారా భూసారం పెరుగుతుందని సూచించారు. అవసరానికి మించి ఎరువులు, పురుగు మందులు, కలుపు మందులు వాడకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకుని, పరీక్షల ఫలితాల ఆధారంగా సమతుల్యంగా ఎరువులు వినియోగించాలని



సూచించారు. ఈ సందర్భంగా రైతులకు భూసార పరీక్ష ఫలితాల కార్డులను అందజేశారు. ఎల్‌నినో ప్రభావం తీవ్రతరం అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రానున్న యాసంగి సీజన్‌లో వరి సాగును తగ్గించి, ఆరుతడి పంటల సాగుకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలని శాస్త్రవేత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో రామగిరిఖిల్ల కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్, వ్యవసాయ విస్తరణ అధికారులు కిరణ్, సాగర్, పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామ సర్పంచ్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు పిట్టల రవికుమార్, గుంపుల సర్పంచ్ ఊరగోండ సమ్మక్క, యాదవ సంఘం అధ్యక్షుడు వేల్పుల ఐలయ్య యాదవ్ ఊరగోండ వినయ్ ఏఎంసీ డైరెక్టర్ కొమురయ్య, సమ్మయ్య ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

రామగుండం రైల్వే స్టేషన్‌ను సందర్శించిన డి.ఆర్.ఎం.

అంతర్గాం, ప్రభాత వార్త : రామగుండం పట్టణం లోని రైల్వే స్టేషన్ ను గురువారం దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ రైల్వే మేనేజర్ డి. ఆర్. ఎం..ఆర్. గోపాల కృష్ణన్ సందర్శించారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ పరిసరాలు, ప్లాట్ ఫామ్ లను పరిశీలించారు.అనంతరం అమృత్ భారత్ స్టేషన్ లో భాగంగా రూ. 76 కోట్ల నిధులతో రైల్వే స్టేషన్ ప్రాంగణం లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. అనంతరం డి. ఆర్. ఎం. మాట్లాడుతూ రైల్వే సంస్థ ప్రయాణికుల సౌకర్యం కొరకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి రైల్వే స్టేషన్ ల ఆదునీకరణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.అదే విధంగా రైల్వే సంస్థ కార్మికుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా డి. ఆర్. ఎం. ను కలిసిన సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూ ర్ యూనియన్ నాయకులు రైల్వే కాలనీకి స్వచ్ఛమైన గోదావరి త్రాగు నీరు సరాఫరా చేయాలని, స్థానిక రైల్వే హాస్పిటల్ లో మహిళా డాక్టర్ ను నియమించాలని, రైల్వే కాలనీ లలో కోతుల బెడదా నివారించాలని కోరుతూ యూనియన్ బ్రాంచ్ చైర్మన్ ఎం. రామారావు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం డిఆర్ఎం ను శాలువా తో ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో రైల్వే అధికారులు మీనా, దీరజ్ కుమార్, రవి కుమార్, శ్రీనివాస్, మజ్దూర్ యూనియన్ నాయకులు ఓ.వై.స్వామి, వీరన్న, రాథోడ్ ఆనంద్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..



లారీ అసోసియేషన్‌కు నూతన కార్యవర్గం ఎన్నిక..

అధ్యక్షుడిగా సంపత్.. ఉపాధ్యక్షుడిగా మోయిజ్

సుల్తానాబాద్, ప్రభాతవార్త: సుల్తానాబాద్ మండల కేంద్రంలోని లారీ అసోసియేషన్‌కు గురువారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉత్కంఠభరితంగా సాగిన ఎన్నికల్లో నీరుకుల్ల గ్రామానికి చెందిన పల్లెర్ల సంపత్ అధ్యక్షుడిగా రెండు ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షుడిగా ఎండీ మోయిజ్, ప్రధాన కార్యదర్శిగా బోయిరి రాకేష్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా తోట సంపత్, కోశాధికారిగా ఓరె అజయ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పల్లెర్ల సంపత్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తూ రెండేళ్ల పదవీకాలంలో లారీ యజమానుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. నూతన కార్యవర్గ సభ్యుల సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానన్నారు. ఎన్నికల్లో గెలిచిన, ఓడిన వారనే తేడా లేకుండా అందరూ ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను జాపతి రాజిరెడ్డి, కందునూరి కుమార్, సాజిద్, ఆంజనేయులు తదితరులు అభినందించి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు.





రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు గట్టేపల్లి విద్యార్థిని..

ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన రమాదేవి

సుల్తానాబాద్, ప్రభాతవార్త: రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు మండలంలోని గట్టేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని జి. రమాదేవి ఎంపికయ్యారు. అక్టోబర్ 25 న కేశవపట్నంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి అండర్14 వాలీబాల్ పోటీల్లో ఆమె ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ నెల 13, 14, 15 తేదీల్లో సంగారెడ్డిలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననుంది. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన రమాదేవిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. అన్నపూర్ణ, పీడీ ప్రణయ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు.



సమాజ సేవకు మాతృసవనం పురస్కారం..

చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా విజయకు సన్మానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త: సమాజ సేవలో విశేష కృషి చేసినందుకు శ్రీవాణి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లయన్ రేకులపల్లి విజయ మాతృసవనం పురస్కారానికి ఎంపికయ్యారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి 70వ తిరునక్షత్ర మహోత్సవాలు (యతీంద్ర సప్తతి) సందర్భంగా ఈ పురస్కారాన్ని అందజేశారు. బుధవారం హైదరాబాద్‌లోని ముచ్చింతల్ స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీలో నిర్వహించిన కార్యక్రమంలో చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా డాక్టర్ రేకులపల్లి విజయ పురస్కారాన్ని అందుకున్నారు. సమాజ సేవలో విశేష సేవలందిస్తున్న వివిధ రంగాలకు చెందిన మహిళా ప్రముఖులను గుర్తించి ఈ గౌరవాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా శ్రీవాణి విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ రేకులపల్లి శాంక, డైరెక్టర్ రేకులపల్లి సుష్మ, ప్రిన్సిపాళ్లు బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, అధ్యాపక బృందం విజయను అభినందించారు. ఆమెకు ఈ పురస్కారం లభించడం మన ప్రాంతానికే కాకుండా శ్రీవాణి విద్యాసంస్థలకు గర్వకారణమని వారు పేర్కొన్నారు.

జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన కేంద్రమంత్రి బండి సంజయ్

కరీంనగర్,ప్రభాతవార్త : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కామినేని మధుసూదన్ సతీమణి సరిత మృతి పట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంతాపం తెలిపారు. గురువారం వావిలాలపల్లిలోని ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయనతో పాటు కార్పొరేటర్లు ఒంటెల సత్యనారాయణ రెడ్డి, బండారి వేణు,హమ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ధనపురి సాగర్ తదితరులు ఉన్నారు.



వాహనాలు తనిఖీ చేసినజగిత్యాల ట్రాఫిక్ పోలీసులు

150 వాహనాలు అదుపులోకి తీసుకున్న పోలీసులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:






నంబర్ ప్లేట్లు లేని వాహనాలు, నిబంధనలకు విరుద్ధంగా నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకున్న వాహనాలపై జగిత్యాల ట్రాఫిక్ పోలీసుల బుధవారం రాత్రి వరకు ప్రత్యేక తనిఖీలు చేశారు.జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, జగిత్యాల డీఎస్పీ పురుషోత్తం రెడ్డి సూచనల ప్రకారం, జగిత్యాల పట్టణ సీఐ పి. కరుణాకర్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్ఐ మరియు సిబ్బందితో కలిసి జగిత్యాల పట్టణంలో ప్రత్యేక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు.ఈ తనిఖీల్లో భాగంగా నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాలు, అలాగే మోటార్ వాహనాల చట్ట నిబంధనలకు విరుద్ధంగా నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకున్న వాహనాలను గుర్తించి మొత్తం 150 వాహనాలను అదుపులోకి తీసుకొని, నిబంధనల ప్రకారం జరిమానాలు విధించడం జరిగింది.అనంతరం వాహన యజమానులకు సరైన, ప్రామాణిక నంబర్ ప్లేట్లను ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించి కౌన్సెలింగ్ నిర్వహించారు. పోలీసుల సూచనల మేరకు వాహన యజమానులు స్వచ్ఛందంగా తమ వాహనాలకు ముందు, వెనుక వైపులా నిబంధనలకు అనుగుణంగా కొత్త నంబర్ ప్లేట్లను ఏర్పాటు చేసుకున్నారు.ఈ సందర్భంగా జగిత్యాల పట్టణ సీఐ పి. కరుణాకర్ మాట్లాడుతూ, ప్రతి వాహనానికి తప్పనిసరిగా నిబంధనల ప్రకారం నిర్దేశించిన ప్రామాణిక నంబర్ ప్లేట్లు ఉండాలని, నంబర్ ప్లేట్లు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ ప్రత్యేక తనిఖీ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ మరియు ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కరీంనగర్ లో కొన్ని లాడ్జీల నిర్వహణలో నిబంధనలకు తూట్లు!

అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాలుగా మారుతున్న కొన్ని లాడ్జీలు !!

తనిఖీలు చేపడితే వెలుగులోకి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:




కరీంనగర్ లోని కొన్ని లాడ్జీల నిర్వహణలో నిబంధనలకు తూట్లు పొడుస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాలుగా మారుతున్నట్లు పట్టణవాసులు చర్చించుకుంటున్నారు భద్రతా లోపాలపై గతంలో కథనం ప్రచురితమైనప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. నిబంధనలు గాలికి వదిలేసి, కేవలం కాసుల వేటే లక్ష్యంగా కొన్ని లాడ్జీల యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయనే విమర్శలు మరింత బలపడుతున్నాయి. సామాన్య ప్రయాణికుల భద్రతను ప్రశ్నార్థకం చేస్తున్న ఈ వ్యవహారంపై సంబంధించిన యంత్రాంగం తనిఖీలు నిర్వహించాలని. తనిఖీలు చేపట్టినట్లయితే ఎన్నో వెలుగులోకి వస్తాయని పలువురు సూచిస్తున్నారుఆగని 'గంటల' కేటాయింపు.. పెరుగుతున్న ముప్పువార్తలు వచ్చినా తమకేమీ పట్టదన్నట్లుగా కొన్ని లాడ్జీలలో గంటల ప్రాతిపదికన గదుల కేటాయింపు యథేచ్ఛగా కొనసాగుతోంది. తక్కువ సమయానికి గదులు ఇస్తూ, కనీస గుర్తింపు కార్డులు కూడా తీసుకోకుండానే లోపలికి అనుమతిస్తున్నారని ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ లేదా పోలీసులకు అనుసంధానమైన సాఫ్ట్‌వేర్లలో వివరాలు నమోదు చేయకుండా, కేవలం చిత్తు కాగితాలపై రాసుకుని చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అసాంఘిక కార్యకలాపాలకు, నేరస్తుల తలదాచుకోవడానికి ఇవి అడ్డాలుగా మారే ప్రమాదం పొంచి ఉందని పలువురు అంటున్నారు ఆకస్మిక తనిఖీలు ఏవి?సాధారణంగా ఏదైనా పెద్ద నేరం జరిగినప్పుడో లేదా వీఐపీల పర్యటనలు ఉన్నప్పుడో మాత్రమే హడావుడి చేసే పోలీసులు, సాధారణ రోజుల్లో లాడ్జీల వైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.నగరంలోని ప్రధాన కూడళ్లు, బస్టాండ్, పరిసరాల్లో ఉన్న లాడ్జీలలో ఎప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారో అధికారులకే తెలియని పరిస్థితి నెలకొంది.సీసీ కెమెరాల పనితీరు, వాటి బ్యాకప్ సామర్థ్యంపై కనీస ఆడిట్ జరగడం లేదనే విమర్శలు వస్తున్నాయి లాడ్జీలలో పనిచేసే సిబ్బంది వివరాలు కూడా రికార్డుల్లో ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని పలువురు పేర్కొంటున్నారు కరీంనగర్ వంటి అభివృద్ధి చెందుతున్న నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ అత్యంత కీలకం. నిబంధనలు ఉల్లంఘిస్తున్న లాడ్జీలపై కఠిన చర్యలు తీసుకోవడంలో జాప్యం జరిగితే, భవిష్యత్తులో ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగినప్పుడు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా నగర పోలీస్ కమిషనర్, ఉన్నతాధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిబంధనలు అతిక్రమించే లాడ్జీల లైసెన్సులను రద్దు చేసే దిశగా కఠిన చర్యలు చేపట్టాలని నగరవాసులు డిమాండ్ చేస్తున్నారు

గన్నేరువరంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల జోరు

85 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు.. !

! మూడు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం .. !! డబుల్ రోడ్డు పనుల పరిశీలన

గన్నేరువరం, ప్రభాత వార్త,



నవంబర్ 12: మండలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రాధాన్యతనిస్తూ మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చడం, రైతులకు మద్దతు ధర అందించడం, గ్రామీణ రహదారుల అభివృద్ధి లక్ష్యంగా చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో 85 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., మండలంలో మొత్తం 332 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 254 మంది మాత్రమే నిర్మాణ పనులు ప్రారంభించారని తెలిపారు. మిగిలిన లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించి ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసుకోవాలని సూచించారు. సకాలంలో నిర్మాణాలు ప్రారంభించని వారి మంజూరును రద్దు చేసి ఇతర అర్హులకు కేటాయిస్తామని స్పష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రూ.2 లక్షల వరకు రుణ సదుపాయం కల్పించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం గన్నేరువరం గ్రామంలోని డబుల్ బెడ్రూం ఇళ్లను లాటరీ పద్ధతిలో లబ్ధిదారులకు కేటాయించడంతో పాటు ఏడుగురికి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం గోపాలపూర్, హన్మాజీపల్లి, జంగపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. మహిళా స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతోనే కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలను వారికి అప్పగిస్తున్నట్లు తెలిపారు. కేంద్రాల్లో పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని, తూకాల్లో మోసాలకు తావులేకుండా రైతులకు న్యాయం చేయాలని సూచించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు.మరోవైపు మండల ప్రజలు, ప్రయాణికులు ఎదురుచూస్తున్న గుండ్లపల్లి–పొత్తూరు డబుల్ రోడ్డు నిర్మాణ పనులను గుణుకుల కొండాపూర్ సమీపంలో ఆర్అండ్బీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. నిలిచిపోయిన నిర్మాణ పనులు తిరిగి ప్రారంభం కావడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ పనులు పునఃప్రారంభించారని, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా పనులను మరింత వేగవంతం చేసి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మాతంగి శిరీష, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ ఇప్ప నరేందర్, మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునీల్, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మాతంగి శిరీషఅనిల్, మాజీ చైర్మన్ పులి కృష్ణ, బెజ్జంకి ప్యాక్స్ చైర్మన్ ఒగ్గు దామోదర్, నుస్తులాపూర్ ప్యాక్స్ చైర్మన్ మోరపల్లి రమణారెడ్డి, మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, డైరెక్టర్లు జెల్లా రాజేశ్వరి, దేశరాజు అనిల్, నందికొండ తిరుపతిరెడ్డి, మైసంపల్లి తిరుపతి, ఇస్కిల్ల ఐలయ్య, జీల లింగం, రెడ్డి రామకృష్ణారెడ్డి, కుంట హరికృష్ణ, ఎలకంటి శ్రీనివాస్, అనంతరెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, అయిలయ్య, కొమ్మెర రవీందర్ రెడ్డి, కట్కం తిరుపతి, బుర్ర తిరుపతి గౌడ్, బుర్ర శ్రీకాంత్ గౌడ్, జెల్ల ప్రభాకర్, చింతల శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోతిరాంపూర్‌లో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు.. 530 గ్రాముల గంజాయి స్వాధీనం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :



కరీంనగర్ నగరంలోని కోతిరాంపూర్‌లో అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న భార్యాభర్తలను కరీంనగర్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం గురువారం అరెస్టు చేసింది.వివరాల్లోకి వెళితే.. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కోతిరాంపూర్ (కాకతీయ ఫంక్షన్ హాల్ సమీపంలో) గల ఒక ఇంట్లో గంజాయి నిల్వ ఉంచి విక్రయిస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులకు విశ్వసనీయ సమాచారం అందింది. ఈ మేరకు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లోహానంద్ ఆధ్వర్యంలో సిబ్బంది సదరు ఇంటిపై దాడులు నిర్వహించారు.ఈ తనిఖీల్లో 530 గ్రాముల ఎండు గంజాయితో పాటు ఒక మొబైల్ ఫోన్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన రామచంద్ర నియాల్ కుమారుడు ఘాసి రామ్ నియాల్, అతని భార్య లక్షి ్మ నియాల్ కోతిరాంపూర్‌లో స్థిరపడి ఈ అక్రమ దందాకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. నిందితులిద్దరినీ అరెస్టు చేసి, కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో ఇన్‌స్పెక్టర్ లోహానంద్‌తో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన.

!! అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలి: ఎస్సై సురేందర్

గన్నేరువరం, ప్రభాత వార్త, నవంబర్ 12:



గన్నేరువరం జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన బాల పంచాయతీ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సైబర్ నేరాలు, బాలల భద్రత, మానవ అక్రమ రవాణా, సెల్‌ఫోన్ వినియోగంపై కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ ఎస్సై మామిడాల సురేందర్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., ప్రేమ పేరుతో జరిగే మోసాలకు గురికావద్దని, అపరిచితులతో పరిచయాలు పెంచుకోవద్దని విద్యార్థినిలకు సూచించారు. వ్యక్తిగత ఫొటోలు, వివరాలను ఇతరులకు పంపించకూడదని, ఆన్‌లైన్‌లో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సెల్‌ఫోన్లకు బానిసలు కాకుండా చదువుపైనే దృష్టి పెట్టాలని, ఎవరైనా వేధింపులకు గురిచేస్తే వెంటనే 112కు ఫోన్ చేయాలని సూచించారు. బాలికల రక్షణకు షీ టీమ్స్ అందుబాటులో ఉన్నాయని వివరించారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ కానిస్టేబుల్ స్వప్న, ఎంఈఓ రామయ్య, సర్పంచ్ రంగనవేణి లచ్చిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్, నాయకులు చిట్యూరి అనంతరెడ్డి, బుర్ర మల్లేశం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసుల నిజాయితీకి హ్యాట్సాఫ్..

. దొరికిన పర్సు యజమానికి అప్పగింత

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణ ట్రాఫిక్ పోలీసులు తమ నిజాయితీని చాటుకుని ప్రజల ప్రశంసలు అందుకున్నారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఓ వ్యక్తి పోగొట్టుకున్న పర్సును గుర్తించి, అందులోని నగదు, ముఖ్యమైన పత్రాలను బాధితుడికి సురక్షి తంగా అందజేసి పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచారు. పట్టణానికి చెందిన ఎండి. అంకుశావలి వ్యక్తిగత పనుల నిమిత్తం అంబేద్కర్ చౌరస్తాకు వచ్చినప్పుడు తన పర్సును జారవిడుచుకున్నారు. అందులో నగదుతో పాటు విలువైన గుర్తింపు కార్డులు ఉన్నాయి. ఆ సమయంలో అక్కడే విధుల్లో ఉన్న ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, హోంగార్డులు శ్రీనివాస్, సంపత్‌లు రోడ్డుపై పడి ఉన్న పర్సును గమనించారు. వెంటనే దానిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి అధికారులకు సమాచారం అందించారు.పర్సులోని కార్డుల ఆధారంగా బాధితుడు అంకుశావలి ఆచూకీ తెలుసుకుని స్టేషన్‌కు పిలిపించారు. అనంతరం ఎస్ఐ రవి చేతుల మీదుగా నగదు, కార్డులతో కూడిన పర్సును యజమానికి అప్పగించారు. పోగొట్టుకున్న తన పర్సు సురక్షి తంగా తిరిగి దక్కడంతో అంకుశావలి సంతోషం వ్యక్తం చేస్తూ పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. విధి నిర్వహణలో నిబద్ధత కనబరిచిన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, హోంగార్డులు శ్రీనివాస్, సంపత్‌లను ఉన్నతాధికారులతో పాటు స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు.

డెంగీతో వ్యక్తి మృతి.. గ్రామంలో విషాదం

పది రోజుల వ్యవధిలో ఇద్దరి మృతి.. ఆందోళనలో మండల ప్రజలు

గొల్లపల్లి, నవంబర్ 12 (ప్రభాతవార్త):

ఆరోగ్యంగా ఉంటూ వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఓ వ్యక్తి జ్వరంతో బాధపడుతూ మూడు రోజుల వ్యవధిలోనే అనారోగ్యంతోనే మృత్యువాత పడటం గ్రామంలో విషాదాన్ని నింపింది. మండల కేంద్రానికి చెందిన సిరికొండ బుచ్చయ్య(49) గత రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో మంగళవారం జగిత్యాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లగా, వైద్యులు కరీంనగర్‌కు వెళ్లాలని సూచించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.దీంతో కరీంనగర్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించగా, అక్కడ నిర్వహించిన వైద్య పరీక్షల్లో డెంగీ జ్వరంగా నిర్ధారించారు. ఊపిరితిత్తులకు ఇన్ఫెక్షన్ సోకడంతో ఆరోగ్య పరిస్థితి మరింత విషమించింది. వైద్యులు చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోవడంతో గురువారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుచ్చయ్య మృతి చెందాడు.మృతుడికి



భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. అందరితో కలివిడిగా ఉంటూ ఆప్యాయంగా మెలిగే బుచ్చయ్య ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఆయన మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.వది రోజుల వ్యవధిలో ఇద్దరి మృతి..ఇప్పటికే వారం రోజుల క్రితం చందోలి గ్రామానికి చెందిన ఓ యువకుడు డెంగీ జ్వరంతో మృతి చెందగా, తాజాగా బుచ్చయ్య మృతి చెందడం మండల ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. వరుసగా డెంగీ మరణాలు సంభవిస్తుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టి దోమల నివారణకు చర్యలు తీసుకోవడంతో పాటు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి, డెంగీ నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రావు

రామగిరి ప్రభాతవార్త

ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు అన్నారు. గురువారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని గొల్లపల్లె, పన్నూర్, చందనాపూర్ , గ్రామాలలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గ్రామ సర్పంచులు రేండ్ల శారద కుమారస్వామి, చిందం మహేష్, కొండ మంజుల శ్రీనివాస్ లతో కలిసి ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. దళారులకు విక్రయించి రైతులు మోసపోవద్దని ప్రభుత్వం ఏడు రకాల సన్నధాన్యానికి మద్దతు ధరతో పాటు



క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తోందని తెలిపారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తులసిరామ్ గౌడ్, వైస్ చైర్మన్ చిందం తిరుపతి, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎలువాక ఓదేలు,ఏఓ శ్రీకాంత్, ఏఈఓ అరవింద్, సింగిల్ విండో డైరెక్టర్లు ,వార్డు మెంబర్లు, నాయకులు,రైతులు,హమాలీలు,సహకార సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం ఉంటుంది

మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకన్న

మంథని రూరల్ ప్రభాతవార్త:

రైతులకు అన్ని విధాలుగా న్యాయం చేయడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని బిఆర్ఎస్ నాయకులు రాజకీయం చేయాలని చూస్తే రైతులు పట్టించుకోరని మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న అన్నారు. గురువారం మార్కెట్ యార్డులో ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం ప్రభుత్వ మద్దతు ధర కన్నా ఎక్కువగా వ్యాపారులు కొంటుంటే అది రైతులకు లాభమే కదా అని అన్నారు. రైతులకు మద్దతు ధరతో పాటు బోనసులు అందించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ప్రైవేటు వ్యాపారులు ఎక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేస్తుంటే అమ్ముకోవడం తప్పెట్ల అవుతుందని ప్రశ్నించారు.



రైతులు మంథని మార్కెట్ యార్డులో ధాన్యం పోసుకొని మద్దతూ ధరకు విక్రయించుకోవాలని ఆయన కోరారు. రైతులతో రాజకీయం చేయాలని చూస్తే బిఆర్ఎస్ పార్టీ నాయకుల నష్టపోతారని అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అంకుల్స్ కాంగ్రెస్ నాయకులు మోహన్ యాదవ్, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలి

దళిత సంఘాల డిమాండ్

మంథని రూరల్ ప్రభాతవార్త:

పుట్టపాక సర్పంచ్ కన్నూరి రాజబాబును అసభ్య పదజాలంతో దూషించిన తిరుపతి రెడ్డిని పోలీసులు వెంటనే అరెస్ట్ చేయాలని, లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని దళిత సంఘాల నాయకులు హెచ్చరించారు. గురువారం మంథని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు మంథని లక్ష్మణ్, బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తగరం శంకర్ లాల్, దళిత సేన రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు గద్దల శంకర్, మంథని మండల మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల గట్టయ్య, దళిత సేన డివిజన్ అధ్యక్షుడు ఊట్ల శ్రీనివాస్ మాట్లాడారు. నగరంపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకుడు పోరెడ్డి తిరుపతి రెడ్డి, సర్పంచ్ రాజబాబును అవమానకరంగా మాట్లాడారని వారు ఆరోపించారు. ఇది హేయమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్ రాజబాబును అవమానించిన తిరుపతి రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడమే కాకుండా, అరెస్ట్ చేసి చట్ట ప్రకారం ఎస్సి ఎస్టి యాక్ట్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షి ంచాలని వారు డిమాండ్



చేశారు. తిరుపతి రెడ్డి అరెస్ట్ కాకపోవడం వెనుక ఏదైనా కుట్ర ఉందేమోనని అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు ఇప్పటికైనా జాప్యం చేయకుండా తిరుపతి రెడ్డిని అరెస్ట్ చేసి ప్రజలకు నమ్మకం కలిగించాలని కోరారు. 24 గంటలలో అరెస్ట్ చేయకుంటే మంథని నియోజకవర్గ బంద్ ప్రకటిస్తామని, పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మంథని, రామగిరి, ముత్తారం, కమాన్‌పూర్ మండలాలకు చెందిన దళిత సంఘాల నాయకులు ఆసం తిరుపతి, కన్నూరి ఓదెలు, కడారి సంపత్, దేవన్న, విజయ్ కుమార్, కాసిపేట సాగర్, పుల్లూరి బాబు, జనగామ సంతోష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఓడేడు ప్లాంటేషన్‌కు నిప్పు.. మొక్కల సంరక్షణపై సర్పంచ్ ఆందోళన

మొక్కలకు నిప్పంటించిన వారిని గుర్తించి, చర్యలు తీసుకోవాలని డిమాండ్

ముత్తారం, ప్రభాతవార్త:

ప్రభుత్వ నిధులతో చేపట్టిన హరిత కార్యక్రమానికి కొందరి చర్యలతో విఘాతం కలుగుతోందని ఓడేడు సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ముత్తారం మండలంలోని ఓడేడు నుంచి ముత్తారానికి వెళ్లే ప్రధాన రహదారి వెంట నాటిన మొక్కలను గుర్తుతెలియని వ్యక్తులు కావాలనే తగలబెడుతున్నారని ఆమె ఆరోపించారు. నర్సరీల్లో లక్షల



రూపాయలు వెచ్చించి పెంచిన మొక్కలను రహదారికి ఇరువైపులా నాటినప్పటికీ, వాటిని కాల్చివేసి తొలగిస్తున్నారని తెలిపారు. ఈ చర్యలను అడ్డుకోవాలని పలుమార్లు అధికారులను కోరినా ఫలితం లేకుండా పోయిందని పేర్కొన్నారు. గ్రామ స్మశానవాటికలో 3 నెలల క్రితం నాటిన మామిడి మొక్కలకూ ఇదే విధంగా నిప్పు పెట్టారని, ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని తెలిపారు. ప్రజాధనంతో పెంచిన మొక్కలు నాశనం కాకుండా చూడాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, ఈ ఘటనలకు పాల్పడుతున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ అధికారులను కోరారు.

ఆరుతడి పంటలనే సాగు చేయాలి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



ఎల్‌నినో ప్రభావంతో సాగునీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలని వ్యవసాయ అధికారులు సూచించారు. గురువారం చెల్పూర్ గ్రామంలో సర్పంచ్ వంతడుపుల కస్తూరి అధ్యక్షతన వ్యవసాయ శాఖ, జమ్మికుంట కేవీకే ఆధ్వర్యంలో ఖిఖేత్ బచావో అభియాన్‌ఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీకే శాస్త్రవేత్త మహేష్, హుజూరాబాద్ ఏడీఏ జి. సునీత, ఏఓ భూమిరెడ్డి లు మాట్లాడుతూ... వరికి బదులుగా పప్పు దినుసులు, నూనె గింజలు, సరుగుడు, సుబాబుల్, జామాయిల్ పంటలను సాగు చేయాలని, రసాయన ఎరువులు తగ్గించి నానో, సేంద్రియ ఎరువులు వాడాలని కోరారు. ఆయిల్ ఫామ్, కూరగాయల సాగు రాయితీలు, డ్రిప్ పరికరాల దరఖాస్తులపై ఉద్యానవన అధికారి మధులిక అవగాహన కల్పించారు. రైతులు నీటిని పొదుపుగా వాడుతూ ఫామ్‌పాండ్లు, ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సర్పంచ్ వంతడుపుల కస్తూరి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నేరెళ్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు, ఏఈఓలు రాంప్రసాద్, సతీశ్, అనూష, పీఏసీఎస్ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మంత్రి బండి సంజయ్ పరామర్శ

చిగురుమామిడి, ప్రభాత వార్త



:చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన తండ్రీ, కూతురు పైడిపల్లి శ్రీకాంత్, పైడిపల్లి మహాన్విత లు గత నాలుగు రోజుల కిందట సిద్దిపేట జిల్లా పందిళ్ల రోడ్డు ప్రమాదం లో మరణించిన విషయం తెలిసిందే. ఇట్టి విషయం తెలుసుకున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గురువారం బాధిత స్వగ్రామం కొండాపూర్ గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, పరామర్శించి, సానుభూతి, సంతాపాన్ని తెలిపారు.ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ప్రమాదం లో తీవ్రంగా గాయపడిన ఇతర కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితి గురించి కూడా అడిగి తెలుసుకున్నారు.అనంతరం చిగురుమామిడి గ్రామ బీజేపీ పార్టీ నాయకులు దొంత కర్ణాకర్ తండ్రి మరణించిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్ళి ఓదార్చి, సానుభూతి, సంతాపాన్ని తెలిపారు.కర్ణాకర్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఖైరి శంకర్, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటి రెడ్డి రాంగోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు గుజ్జా శ్రీనివాస్, కమ్మం వెంకటేశం, జిల్లా ఉపాధ్యక్షులు దుర్శెట్టి సంపత్, మాచెర్ల కుమార్, జిల్లా కార్యదర్శి పైడిపల్లి పృధ్వీరాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు అచ్చ రవీందర్, మండల ప్రధాన కార్యదర్శిలు గునుకుల మధుసూదన్ రెడ్డి, బుద్దరి మహేందర్, ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కంది శంకర్ ఉపాధ్యక్షులు, మాజీ మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్, పెసరి హరీష్, కిరణ్, సంపత్, పెండ్యాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ సర్కార్‌కు ఎదురుదెబ్బ

బీఆర్ఎస్ సోషల్ మీడియా యాక్టివిస్ట్‌కు బెయిల్ ఇచ్చిన నాంపల్లి కోర్టు

తిమ్మాపూర్, ప్రభాత వార్త



:తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సోషల్ మీడియా యాక్టివిస్ట్ సిరికొండ శ్యాం సుందర్‌రావును అరెస్టు చేయించిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బుధవారం సాయంత్రం శ్యాంసుందర్‌రావును సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. గురువారం నాంపల్లి కోర్టులో ప్రవేశపెట్టారు. విచారణ జరిపిన జడ్జి శ!!్య సుందర్‌రావు రిమాండ్‌ను తిరస్కరించారు. ఆయనను విడుదల చేయాలని ఆదేశించారు. దీంతో బీఆర్ఎస్ లీగల్ సెల్ చేసిన న్యాయపోరాటం ఫలించింది. అక్రమ కేసు మీద గెలుపు సాధించిన బీఆర్ఎస్ లీగల్ సెల్‌కు అభినందనలు వ్యక్తమవుతున్నాయి. తనను అరెస్టు చేసి వెంటనే !!స్పందించి, తనకు బెయిల్ వచ్చేలా కృషి చేసిన మాజీ ఎంపీ వినోద్, మాజీ రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ.రామకృష్ణారావు, హైకోర్టు లాయర్, బీఆర్ఎస్ లీగల్ సెల్ అడ్వకేట్ లలిత, మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత అనిల్‌డ్‌కు శా!!్య సుందర్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీకి వ్యతిరేకంగా పోస్టు పెట్టారని.. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన సిరికొండ శ్యాం సుందర్రావును హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు బుధవారం సాయంత్రం అరెస్టు చేశారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కేటీఆర్‌పై చేసిన ఆరోపణలను ఖండిస్తూ ఆయన ఫేస్‌బుక్‌లో పోస్టులు పెట్టారు. బల్మూరి వెంకట్ భార్యపై కూడా పోస్టులు పెట్టిన నేపథ్యంలో ఆమె హైదరాబాద్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు అట్రాసిటీ కేసు నమోదు చేసి శ్యాం సుందర్‌రావును అరెస్టు చేశారు.

బోయినపల్లి రెడ్డి సంక్షేమ సంఘం కార్యాలయ ప్రారంభం

ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి

బోయిన్ పల్లి ప్రభాత వార్త

రెడ్డి ల హక్కుల సాధనే ధ్యేయంగా ముందుకు వెళ్ళాలీ రెడ్డిలందరం ఐక్య మైత్యంగా ఉంటూ హక్కులను సాధించుకుందాంఅని రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణారెడ్డి అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటైన రెడ్డి సంక్షేమ సంఘం ను అభినందించారు రెండు నెలల్లోనే మండల సంఘం ఏర్పడి 500 కు పైగా సభ్యత్వాలు ఏర్పడడం అభినందనీయమని అన్నారు. బోయినపల్లి మండల కేంద్రంలో మండల రెడ్డి సంక్షేమ సంఘం కార్యాలయం ప్రారంభించుకొని మండల రెడ్డి సంఘంలో సాధారణ సమావేశం నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కృష్ణారెడ్డి తో పాటు పలువురు హాజరయ్యారు ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడ్డ కమిటీ జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి తోపాటు జిల్లా కమిటీ సభ్యులు రాఘవ రెడ్డి, డబ్బు తిరుపతి రెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యులు తిరుపతి రెడ్డి లను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మండల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు చల్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈనెల 15 ఆదివారం రోజు



ప్రమాణ స్వీకారం మహోత్సవం ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమం ను రెడ్డి కుల బాంధవులు జిల్లా కమిటీ సభ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒక్క పిలుపుతోనే రెండు నెలల్లో మండల రెడ్డి సంక్షేమ సంఘం ఏర్పాటు చేయడం తో పాటు మండల సంఘాన్ని బలోపేతం చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రెడ్డిలలో కూడా నిరుపేదలు ఉన్నారని వ్యవసాయ రంగంలో గానీ, విద్యలో గాని వారిని ఆదుకునేందుకు కృషి చేద్దామని అన్నారు ఈ కార్యక్రమంలో మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి, డబ్బు వెంకట్ రెడ్డి, నారాయణరెడ్డి, గుడి శ్రీనివాస్ రెడ్డి, తీపి రెడ్డి కిషన్ రెడ్డిలతో పాటు రెడ్డి సంక్షేమ సంఘ ప్రతినిధులు పలువురు ఉన్నారు

బీజేపీ మహా పాదయాత్రకు సన్నాహక సమావేశం

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండల కేంద్రంలో బిజెపి మహా పాదయాత్ర సన్నాహక మండల శాఖ అధ్యక్షులు ఎడపల్లి పరశురాములు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగబద్ధ సంస్థలను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, ప్రజాస్వామ్య విలువలు, దేశ సార్వభౌమత్వం, జాతీయ సమగ్రత పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు...కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో నిర్వహించనున్న ఈ మహా పాదయాత్రకు బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నవీన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువతతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహా చారి ,మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి స్తంభంపెల్లి గ్రామ సర్పంచ్ బొంగాని



అశోక్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు మెరుపుల గంగాధర్ గౌడ్, రాజేంద్రప్రసాద్, మండల ఉపాధ్యక్షులు కందారపు వెంకటేష్ ,మోహన్ బాబు, కిసాన్ మూర్చ మండల అధ్యక్షులు జువ్వెంతుల శ్రీనివాసరెడ్డి ఎస్సీ మూర్చ మండల అధ్యక్షులు సుంకపాక ప్రభు యువ మోర్చా మండల అధ్యక్షుడు మిరియాల చంద్రారెడ్డి ఓబీసీ మోక్ష మండల అధ్యక్షులు తిప్పర వేణి శ్రీనివాస్, మండల కార్యదర్శి పెంచాల మహేష్, సీనియర్ నాయకులు సారంపల్లి రాజు, స్వామి కుమార్ ,గంగాధర్ చారి, కొనుకటి హరీష్, హనుమంత రెడ్డి, రమేష్ ,విజయేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రసాద్ ,నరేష్, చంద్రయ్య, కిరణ్, నిఖిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

పార్టీ బలోపేతంపై బీజేపీ కార్యశాల

నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలి - దేవసాని కృష్ణ

ములవాడ రూరల్ ప్రభాత వార్త

వేములవాడ రూరల్ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ నేతృత్వంలో మండల కార్యశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ హాజరయ్యారు.ఈ సందర్భంగా దేవసాని కృష్ణ మాట్లాడుతూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు అనుగుణంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేస్తూ క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు.ఈ మండల కార్యశాలలో ప్రధాన కార్యదర్శులు తోట శేఖర్, వనపర్తి పరశురాములు, ఉపాధ్యక్షులు లింగంపల్లి



కుంటయ్య, సర్పంచులు జంకె మధు, కదిరి తిరుపతి, ఉపసర్పంచ్ గుంటి వంశీకృష్ణ, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మల్లారం తిరుపతి, కార్యవర్గ సభ్యులు నారెడ్ల వెంకట్ రెడ్డి, బూత్ అధ్యక్షులు సారా నర్సయ్య, నేరెళ్ల రాజయ్య, ఉప్పుల గౌతమ్, రాచర్ల మల్లేశం, లింగంపల్లి రాజు, మారాజు దిలీప్, తీగల రంజిత్, సీనియర్ నాయకులు చెట్టిపల్లి రవికిషోర్, సామోజి గౌతమ్, గోపు రమేష్, చింతకుంట గౌతమ్, సోమినేని అరవింద్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అలయ ఆవరణలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు

చందుర్తి, నవంబరు 12: ప్రభాతవార్త

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలోని శ్రీ మోహినికుంట మల్లికార్జున స్వామి దేవాలయ ఆవరణలో ఎలాంటి నిర్మాణములు చేయరాదని గ్రామ సర్పంచ్, కార్యదర్శులకు అగ్రహారం ఆలయ ఈవో ఉత్తర్వులను జారీ చేశారు. ఆలయ ఆవరణలో విద్యుత్ శాఖ వారు నిర్మాణం చేపట్ట వద్దని సూచించారు. ఆలయంలో సట్టి వారములలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి బోనాలు, మొక్కుబడులు, వివిధ రకాల మొక్కులు చెల్లించుకొనుటకు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారి కైంకర్యములు చెల్లింపులు చేయుదురని, బోనాల సమయములో ఆలయ ఆవరణ భక్తులకు సరిపోదని పేర్కొన్నారు.ఈఈ , ఏఈ, గ్రామ సర్పంచ్ గ్రామ దేవాలయ ఆవరణలో సబ్ స్టేషన్ నిర్మాణములు చేయవద్దని, ఆలయ అభివృద్ధికి పాటుపడలని కోరారు.దేవాదాయ ధర్మాదాయశాఖ 30/1987 ప్రకారము ఆలయ ఆవరణ యందు ఎలాంటి నిర్మాణములు చేయరాదన్నారు. ఒక వేళ నిర్మాణములు చేసినచో చట్ట ప్రకారముగా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయమై గ్రామ సర్పంచ్ మల్లిక్ మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ చట్టం తెలియక, ఆలయ ఆవరణలో సబ్ స్టేషన్ నిర్మాణానికి లెటర్ ఇచ్చామని, చట్టానికి లోబడి వ్యవహరిస్తామని పేర్కొన్నారు.

గంజాయి విక్రయానికి యత్నించిన ఇద్దరు అరెస్ట్.

. వైన్ షాపుల దొంగతనాలు ఛేదించిన పోలీసులు

..వేములవాడ ప్రభాతవార్త:



గంజాయి విక్రయించేందుకు యత్నించిన ఇద్దరు నిందితులను వేములవాడ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. చెక్కపల్లి రోడ్‌లోని పెద్దమ్మ గుడి సమీపంలో ఎస్సై ప్రేమానందం సిబ్బందితో కలిసి నిర్వహించిన తనిఖీల్లో బానోత్ సురేష్ (33), రాంపెల్లి మహేందర్ (28) పట్టుబడ్డారు. వారి నుంచి 160 గ్రాముల గంజాయి, స్కూటీ, రెండు మొబైల్ ఫోన్లు.400 ల నగదు స్వాధీనం చేసుకున్నారు.విచారణలో వేములవాడ, కరీంనగర్, సిద్ధిపేట, భువనగిరి, కాజీపేట ప్రాంతాల్లో పలు వైన్ షాపుల్లో దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైంది. కరీంనగర్‌లోని విఘ్నేశ్వర వైన్స్‌కు చెందిన 72 మద్యం సీసాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేదించిన ఎస్సై ప్రేమానందం, సిబ్బంది ఇమ్రాన్, నరేందర్‌లను ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్ అభినందించారు. అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రాష్ట్ర స్థాయి ఎస్.జి. ఎఫ్ హ్యాండ్ బాల్ పోటీలకు నర్సింగాపూర్ విద్యార్థుల ఎంపిక

చందుర్తి : ప్రభాతవార్త



ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన ఎస్. జి. ఎఫ్ అండర్ 17 ఇయర్స్ బాలబాలికల పోటీల్లో చందుర్తి మండలం నర్సింగాపూర్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. నిహారిక, అన్విత్ రెడ్డి రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు అశోక్ తెలిపారు , ఈ పోటీలు ఈనెల 13నుండి 15 తేదీ వరకు మహబూబ్ నగర్ పాఠశాల భగీరథ కాలనీలో పోటీలు జరుగుతున్నట్లు అశోక్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను సర్పంచ్ మరాటి మల్లిక్, ఉప సర్పంచ్ జీవన్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ లావణ్య ఉపాధ్యాయులు అభినందించారు.

చందుర్తి మండలంలో 502 మందికి ఆసరా పెన్షన్ ప్రొసీడింగ్ ల పంపిణీ

చందుర్తి: ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆసరా పెన్షన్ ప్రొసిడింగ్ ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టగా వేములవాడ నియోజకవర్గస్థాయిలో ఆసరా పెన్షన్ ప్రొసిడింగ్ పత్రాలను గురువారం ప్రభుత్వ విప్. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. చందుర్తి మండలానికి 502 ఆసరా పెన్షన్లు మంజూరు కాగా ఇందుకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పంపిణీ చేయగా మిగిలిన మరికొన్ని ప్రొసిడింగ్ పత్రాలను చందుర్తి ఎంపీడీవో రాద. మండల ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులకు అందజేశారు. మండలానికి 502 నూతన పెన్షన్ లు మంజూరు కాగా లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న వితంతువులు. వికలాంగులు. చేనేత కార్మికులు. గీత కార్మికులు నూతన పెన్షన్ల మంజూరు తో ఆనందోత్సవంలో మునిగిపోయారు. గురువారం 50 మందికి పెన్షన్ ప్రొసీడింగ్ ను అందజేశారు. మిగిలిన వాటిని గ్రామాల వారీగా ఒకటి రెండు రోజుల్లో పంపిణీ చేస్తామని ఎంపీడీవో రాధ తెలిపారు.

రైతులు జీలుగు (జనము) విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

చందుర్తి: ప్రభాతవార్త



తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులకు అందిస్తున్న జీలుగు (జనము) విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి సింగిల్ విండో చైర్మన్ గసికంటి ప్రభాకర్ అన్నారు. చందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ప్రభుత్వం విత్తనోత్పత్తి కార్యక్రమంలో భాగంగా గురువారం ఆశిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన రైతు మధుసూదన్ రెడ్డికి ఉచితంగా జనుము విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రభాకర్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ రంగంలో అధిక దిగుబడి కోసం జీలుగు. జనము సాగు చేసి అధిక దిగుబడులు పొందాలన్నారు. జనుము సాగు చేసిన రైతులు వారు పండించిన విత్తనాలను సొసైటీలో విక్రయిస్తే క్వింటాలకు 9800 చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సీఈవో చిరంజీవి సిబ్బంది అడగట్ల రాజు. హరీష్. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.